
3-9Pg1exHMNWJQE.qxd:3-9Pg1exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1

మెయిన్ గత వారం విజ్ఞాన దర్శిని
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
3-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 216 పేజీలు: 12 వెల: 6.50

కొట్టుకుపోయిన ఏడు వంతెనలు 2లో

ఒక్కడే 41 మంది పోలీసులను ఎలా గాయపరిచాడు: స్వామి 5లో


మోకాటిలోతు నీటిలో వరదబాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న సిఎం చంద్రబాబు

# అంతులేని జలవిషాదం



## ఇంకా భారీ వరదల్లోనే చిక్కుకున్న విజయవాడ

- రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెగని వర్షాలకు కకావికలైన రాష్ట్ర ప్రజలు
- బుడమేరు పొంగడంతో మరింత దిగజారిన పరిస్థితి
- పెదలంకలో కొట్టుకుపోయిన 300 పాడి గేదెలు
- ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు
- ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, ప్రత్యేక హెలికాప్టర్లతో బాధితులకు చేయూత

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పశ్చిమ, మధ్య నియోజకవర్గాల్లోని చాలా ప్రాంతాలు వరద గుప్పిట చిక్కుకున్నాయి. రెండురోజుల పాటు కురిసిన వర్షాలకు నగరం నీట మునిగింది. బుడమేరు పొంగడంతో పరిస్థితి మరింత దిగజారింది. దాదాపు 2.76 లక్షల మంది ఆహారం, తాగునీరు లేక అల్లాడుతున్నారు. వారి ఇళ్లన్నీ ఆరడుగుల మేర నీటిలో మునిగాయి. ముందస్తుగా భారీ వర్ష సమాచారం ఉన్నా అధికార యంత్రాంగం సమర్థంగా వ్యవహరించలేదు. అనుకున్న విధంగా సహాయక చర్యలు చేపట్టలేకపోయింది. ఇంత వరద వస్తుందని అంచనా వేయలేకపోవడంతో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. దీంతో సిఎం చంద్రబాబు రంగంలోకి దిగాల్సి వచ్చింది. సింగ్‌నగర్ ప్రాంతంలో ఆయన పడవలో పర్యటించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి అక్కడే మకాం వేయాల్సి వచ్చింది. బుడమేరు ముంపు సమస్య ఇప్పటిది కాదు. దీన్ని నిర్లక్ష్యం చేసిన పాపం ఇప్పుడు నగరాన్ని ముంచెత్తింది. వరద ప్రభావంతో విజయవాడ నగరం, శివారు ప్రాంతాలు, పలుకాలనీలు నీటమునిగాయి. నగరానికి రాకపోకలు పూర్తిగా స్తంభిం >>2

# అవిశ్రాంత సహాయం

## మోకాలిలోతు వరదనీటిలో నడుస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరాన్ని బుడమేరు వరద ముంచెత్తిన క్రమంలో వరద బాధితులకు పునరావాసం, సహాయక చర్యలు కల్పించే విషయంలో సిఎం చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. భద్రతా సిబ్బంది వద్దంటున్నా, ఆయన వరద నీటిలో బోటుల్లో ప్రయాణం చేస్తూ బాధితులను కలుసుకుంటున్నారు. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం రాత్రి వరకు ఆయన వరదబాధితులను కలుసుకుంటున్నారు. మధ్య, మధ్యలో ఆయన విజయవాడ జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో వరద పరిస్థితులపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ వెంటనే మళ్లీ సహాయక చర్యల పర్యవేక్షణకు >>2


వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

వరదల్లో 19 మంది మృతి, ఇద్దరు గల్లంతు 2లో

# విజయవాడ - హైదరాబాద్ రాకపోకలు పునరుద్ధరణ

**జగ్గయ్యపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను కారణంగా సంభవించిన అతిభారీ వర్షాలు వరదలకు దారితీసి వేలాది కుటుంబాలకు నరకాన్ని చూపాయి. కట్టుబట్టలతో ఉన్నఫళంగా ఇంటిని, పశువులను వదిలి ప్రాణాలు కాపాడుకోడాన్ని పరుగులు తీసిన ప్రజలు పెద్దసంఖ్యలో ఆస్తులను, గృహోపకరణ వస్తువులను కోల్పోయారు. సోమవారం సాయంత్రం ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రలను కలుపుతున్న గరికపాడు పాలేటి కొత్తబ్రిడ్జినుండి హైవే-65పై వాహనాల రాకపోకలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శ్రీరాం బ్రదర్స్ ధనుంజయ, సాయిప్రసాద్ హైవేపై నిలిచిపోయిన వాహనదారులకు ఆహారం, మంచినీరు అందజేశారు. నందిగామ మండలం ఐతవరం వద్ద మునేటి వరద ప్రవాహం తగ్గటంతో ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాత వాహనాలకు రాకపోకలకు అనుమతి ఇచ్చారు. దాదాపు గం.24ల పాటు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేయటంతో ప్రయాణీకులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయి సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకుంటున్న బాధితులను కలుసుకున్న నేతలు రాజగోపాల్, రఘురామ్ వారిని పరామర్శించి ప్రభుత్వంద్వారా తగిన పరిహారం అందే విధంగా కృషిచేస్తామని, ఎవరికి అన్యాయం జరుగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. జగ్గయ్యపేట పట్టణ ప్రాంతంలోని బాధిత కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర నిత్యావసర వస్తువుల కిట్స్‌ను వితరణగా అందజేశారు.


వరద ప్రభావానికి దెబ్బతిన్న రైలు మార్గాలను పరిశీలిస్తున్న రైల్వే జీఎం జైన్

ధ్వంసమైన రైలు మార్గాలను పరిశీలించిన రైల్వే జీఎం జైన్ 2లో

# వరద సాయానికి అడ్డంకులు లేవు

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో వరద సహాయక చర్యలకు ఎటువంటి ఆర్థిక సమస్యలు అడ్డంకిగా లేవని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ విజయవాడ అన్నారు. వరదల్లో చిక్కుబడిన వారిని పునరావాస కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వర్షాలు కురియడంతో సింగ్ నగర్ ప్రాంతంలో వరద ఉధృతి పెరిగింది. 100,200 ఏళ్ల చరిత్ర చూసినా ఇంత భారీగా వర్షం అదే విధంగా విజయవాడలో వరద ప్రభావం లేదని తెలుస్తోంది. 2009 కంటే ఇప్పుడు భారీగా వర్షాలు కురిసాయి. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ఇంత పెద్దస్థాయిలో వరద వస్తుందని ఊహించలేదు. తెలంగాన ప్రాంతంలో ఎగువన కురిసిన వర్షాలకు స్థానికంగా వర్షాలు తోడవడంతో ఈ పరిస్థితి ఎదురైంది.

ముఖ్యమంత్రి దార్శనికత ముందుచూపు వల్ల ఆపదలో ఉన్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టేందుకు వీలైంది. అర్థరాత్రి అపరాత్రి అని చూడకుండా కష్టాల్లో ఉన్న ప్రజలకు సాయం అందించడంతో అధికార యంత్రాం గాన్ని సర్వసన్నద్ధం చేశారు. రెవెన్యూ, పోలీస్ పురపాలక అన్ని శాఖల అధికారుల సమ న్వయంతో ముంపు ప్రభావిత బాధితులకు సహాయ సహకారాలుఅందించడం జరుగుతోంది. మానవ >>2

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

## మరింతగా వర్షాలు కురిసే అవకాశం

**విజయవాడ, ఆగస్టు2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశ ముందని వాతావరణశాఖ హెచ్చరించింది. సెప్టెంబర్5వ తేది నాటికి పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నాయని తెలిపింది. కోస్తాంధ్ర తీరాన్ని అనుకొని ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు పేర్కొంది.

రాజస్తాన్ జైసల్మేర్ నుంచి విదర్భ తెలంగాణా మీదుగా మచిలీపట్టణం వరకు రుతుపవన ద్రోణి ఆవరించి ఉండనున్నట్లు అంచనా వేసింది. ఇప్పటికే పలు చోట్ల కురుస్తోన్న భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగి ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. పంట పోలాలు దెబ్బతిన్నాయి., రవాణా వ్యవస్థ దెబ్బతింది. వంతెనలు ఒరిగాయి. 15మంది వరకు మరణించారు. మళ్లీ తుఫాను అంటుంటే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# వరదసాయంలో ఇంత అలసత్వమా?

## నేను స్వయంగా రంగంలోకి దిగినా మొద్దనిద్ర వదలని అధికారులు

## ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు: సిఎం చంద్రబాబు ఆగ్రహం


సహాయ చర్యలపై ఓ అధికారితో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఆపదలో ఉన్న వారికి సహాయక చర్యలు అందించడంలో నిర్లక్ష్యం ఏమిటీ? అని సిఎం నారా చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇది ఎంత మాత్రం సహించరాని విషయమన్నారు. స్వయంగా తానే రంగంలోకి వరద సహాయక చర్యల్లో పాల్గొంటుంటే కొందరు అధికారులు మొద్దునిద్ర వదలకపోవడం దారుణమన్నారు. అనుకున్న స్థాయిలో ఆహారం తెప్పించినా వరద బాధితులకు అందించడంలో ఆలస్యం దారుణమన్నారు. అధికారుల పనితీరు ప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని వచ్చేదిగా ఉండాలన్నారు. సహాయక చర్యలో ఇప్పటి అధికారులు మొద్దు నిద్ర వదలలేదన్నారు. ఇదే రకంగా వ్యవహరిస్తే గత ప్రభుత్వం మాదిరిగా తాను సహించనన్నారు. బుడమేరు ముంపు ప్రాంతాల్లో డ్యూటీలో ఉన్న కొందరు ఉన్నతాధికారుల కారణగా ఆహరం పంపిణీలో జాప్యం జరిగిందని ఓ మంత్రి సిఎం దృష్టికి తీసుకుని వచ్చారు. గత ప్రభుత్వంలో అప్పటి ప్రభుత్వ విధేయులుగా ముద్రపడి, నాటి అధికారపార్టీలో అంటకాగిన కొందరు అధికారులు విధుల్లో ఉన్న చోట ఈ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. పంపిణీ సక్రమంగా వేగంగా జరుగకుండా ఉద్దేశపూర్వకంగానే అధికారులు వ్యవహరిస్తున్న తీరును గుర్తించినట్లు తెలిపారు. వీఆర్‌లో ఉండి వరద బాధిత ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు డిఎస్పీ నుంచి డిఐజీ స్థాయి అధికారులు కొందరు వచ్చారని, వారిలో కొందరు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకుని వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని మంత్రులు చేసిన వాదనతో సిఎం చంద్రబాబు ఏకీభవించారు. ఆయా అధికారుల పనితీరుపై వెంటనే నివేదిక ఇవ్వాలని సిఎం చంద్రబాబు కోరారు.

ఆహారం పంపిణీ ఎందుకు ఆలస్యమైందో వివరణ కావాలన్నారు. బుడమేరుతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై మంత్రులు ఉన్నతాధికారులతో సిఎం సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న హెలికాప్టర్ ద్వారా అందుతున్న సాయంపై వివరాలు అడిగి సిఎం తెలుసుకున్నారు. మిగిలిన హెలికాప్టర్లను కూడా వీలైనంత త్వరగా రప్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆహార పంపిణీ ఎంతమేరకు పంపిణీ చేశారో డివిజన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇతర జిల్లాల్లో తయారు చేసి తరలిస్తున్న ఆహారంపైతో పాటుగా పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి దుస్తులు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు. బాధితులు సెల్‌ఫోన్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కమ్యూనికేషన్‌లో అంతరాయం ఏర్పడ >>2

# కొత్తగా ఏడు వ్యవ'సాయం' పథకాలు

గుజరాత్‌లోని సనంద్‌లో మొట్టమొదటి సెమికండక్టర్ యూనిట్

ఉద్యానవన సుస్థిర అభివృద్ధికి 1129.30 కోట్లు

కృషివిజ్ఞాన కేంద్రాలకు 1202 కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్రక ఏబినెట్ ఏడు ప్రధాన పథకాలను ఆమోదించింది. రైతుల జీవనశైలినిపెంపొందించి వారికి రాబడులను మరింత పెంచేందుకుగాను ఈస్కీంలు తోడ్పడతాయని కేంద్రం వెల్లడించింది. మొత్తం ఏడు పథకాలకు 14,235.30 కోట్ల వ్యయం కాగలదని ఈ మొత్తం కేటాయింపులకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మొదటగా డిజిటల్ వ్యవసాయ మిషన్‌ను ఏర్పాటుచేసి రైతుల జీవితాలను మరింత మెరుగుచేసేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని కేంద్రం ప్రతిపాదించింది. ఇందుకోసం ఈమిషన్ ఏర్పాటుకు 2817 కోట్ల వ్యయంతో అంచనాలు వచ్చాయి.

ముందు రైతుల రిజిస్ట్రీని ఏర్పాటుచేస్తారు. గ్రామాలు, భూమి మ్యాప్‌లతో రిజిస్ట్రీ ఉంటుంది. అలాగే సాగుచేసిన పంటల రిజిస్ట్రీకూడా ఉంటుంది. ఇక రెండో అంశంకింద క ృషి నిర్ణాయక ప్రోత్సాహక వ్యవస్థ ఉంటుంది. భూసారం వివరాలు, డిజిటల్ వ్యవస్థలో పంట అంచనాలు, మొత్తం పటల దిగుబడుల వివరాలను డిజిటైజ్‌చేస్తారు. పంటరుణాలకు కూడా ఈ మిషన్‌లోనే అనుసంధానంచేస్తారు. కృత్రిమ మేధ, బిగ్‌డేటా వంటి ఆధునిక టెక్నాలజీలు అమలవుతాయి. మొబైల్‌ఫోన్లలోనే కొత్త పరిజ్ఞానాన్ని అందచేస్తారు. ఇక ఆహార పౌష్టికాహార భద్రతకు మొత్తం ఆరు కీలకాంశాలతో మరో పథకం ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం 3979 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా. ఈ కార్యాచరణవల్ల 2047 నాటికి ఆహారభద్రతను కల్పించవచ్చని అంచనా. వ్యవసాయంలో కొత్తకొత్త పద్దతులపై విద్యావిధానం, పర్యవేక్షణ, సోషల్ సైన్సెస్ వంటి వాటికి 2291 కోట్లు కేటాయించారు.

ఈ పథకం కింద వ్యవసాయ విద్యార్థులు, పరిశోధకులు ప్రస్తుత సవాళ్లకు ధీటుగా ఎదురయ్యేవిధంగా ఈ పథకం అమలుచేస్తారు. ప్రకృతి వ్యవసాయం, వాతావరణ మార్పులపై ఈ చర్యలుంటాయి. అలాగే పశుసంవర్ధకశాఖకు సంబంధించి మరో 1702 కోట్లతో కొత్తపథకం తీసుకువస్తున్నారు. పశుసంవర్ధక, డైయిరీపరంగా మరింతగా అధునాతన పద్దతులతో >>2

# రాజస్థాన్‌లో కుప్పకూలిన మిగ్29 యుద్ధ విమానం

**బార్మర్(రాజస్థాన్), సెప్టెంబరు 2:** భారత వాయుసేనకు చెందిన మిగ్29 యుద్ధవిమానం కుప్పకూలిపోయింది. ప్రమాదానికి సాంకేతిక లోపమే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే పైలట్‌మాత్రం సురక్షితంగా బయటపడినట్లు పోలీసులు తెలిపారు. రాత్రివేళ శిక్షణా సమయంలో ఈ యుద్ధవిమానం కూలిపోయింది. బార్మర్ సెక్టార్‌లో రాత్రివేళల్లో యుద్ధవిమానాలపై శిక్షణ ఇస్తారు. ఐఎఎఫ్ మిగ్ 29 విమానం ఆదిశగానే రాత్రివేళల్లో శిక్షణ ఇస్తున్న తరుణంలో తీవ్రస్థాయి సాంకేతిక లోపం తలెత్తి కుప్పకూలిపోయినట్లు తేలింది. అయితే ముందుగానే సమస్యను గుర్తించిన పైలట్ పారాచూట్ సాయంతో బయటపడినట్లు చెపుతున్నారు. పైలట్ సురక్షితంగానే ఉన్నాడని, ఎలాంటిప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని ఎయిర్‌పోర్స్ వెల్లడించింది. అయితేప్రమాదానికి గల కారణాలపై కోర్టు ఆఫ్ ఎంక్వయిరీకి ఆదేశించారు. రాత్రి పదిగంటలనప్రాంతంలో ఈ యుద్ధవిమానం నివాసిత ప్రాంతంలోనే కుప్పకూలింది.

3-9pg2exHMNWJQE.qxd:3-9pg2exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1





వరదనీటిలో చిక్కుకున్న విజయవాడ నగరం



వరదబాధితులను పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం



ప్రకాశం బ్యారేజ్ గేట్లను ఢీకొన్న బోట్లు

# అవిశ్రాంత సహాయం

>> వెళ్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆయన నిర్విరామంగా సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేసారు.సోమవారం ఉదయం వరకు ఆయన ఆయన ఈ పర్యటన కొనసాగించారు.నేరుగా వరద బాధితులను కలుసుకున్నారు.వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బోటులో పర్యటిస్తు న్నారు. అజిత్‌సింగ్‌నగర్, కృష్ణలంక, ఇబ్రహీం పట్టణం, ఫెర్రీ, జుపూడి, మూలపాడు ప్రాంతాల్లో పర్యటించారు.మూలపాడు,జూపూడి ప్రాంతాల్లో పర్యటించారు. జూపూడి, మూలపాడుల్లో ఇళ్ళలోకి నీళ్లు వచ్చి చేరడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు.ఆదివారం అర్ధరాత్రి సమయంలో బాధి తుల వద్దకు వెళ్లి సిఎం సమస్యలు తెలుసుకు న్నారు. విపత్తును దీటుగా ఎదుర్కొనే విషయంలో ప్రతి ఒక్కరు దైర్యంగా ఉండాలని చంద్రబాబు కోరారు.ఇబ్బందులుంటే ప్రభుత్వం ప్రకటించిన టోల్ ఫ్రీనెంబర్‌కు 112,107లకు కాల్‌చేసి సమాచారం అందించాలని సూచించారు.ఎవ్వరు అధైర్యపడవద్దని,అండగా ఉంటానని బాధితులకు భరోసా ఇచ్చారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. నిర్విరామ పర్యటన అనంతరం సిఎం చంద్రబాబు ఉదయం 4గంటల సమయంలో విజయవాడ కలెక్టర్ వద్ద ఏర్పాటు చేసిన బస్సులో విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లారు.కొద్దిసేపటికే నిద్రలేచి అధికారులు,ప్రజాప్రతినిధులతో మాట్లాడారు.అనంతరం మళ్లీ బాధితులను పరామర్శించేందుకు ఆయనసిద్ధమయ్యారు.ఆ తరువాత సింగ్‌నగర్‌కు బోటులో వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు, కృష్ణలంక,జక్కంపూడి తదితర ప్రాంతాల్లో సిఎం చంద్రబాబు పర్యటించారు.బాధితులతో మాట్లాడి ప్రభుత్వం తరపున చేపట్టి పునరావాస కార్యక్రమాలు,ఆహార పంపిణీపై ఆరా తీసారు.

యనమలకుదురు, పటమట, రామలింగేశ్వర్‌నగర్, జక్కంపూడి, భవానీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి సిఎం చంద్రబాబు బాధితులతో మాట్లాడారు.ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు, ఎగువ ప్రాంతాల్లోను ఆయన పర్యటించారు. వాహనం వెళ్ళగలిగినంత దూరం అందులో ప్రయా ణించి.మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు.కొన్ని చోట్ల మోకాలి లోతులో నడుచుకుంటూ వెళ్లారు. బురద నీటిలోను కాలినడకనే తనపర్యటన కొనసాగిం చారు,మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటు ద్వారా బాధితుల వద్దకు చేరకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ప్రభుత్వం ఆదుకుంటుం దని, ,ధైర్యంగా ఉండాలంటూ ప్రజల్లో భరోసా కల్పించారు.

## వ్యవ'సాయం' పథకాలు

>> రైతులను చదువరులను చేయాలని నిర్ణయించారు. ఇక ఉద్యానవన శాఖపరంగా కూడా సుస్థిర అభివృద్ధిదిశగా రూపుమార్చేందుకు వీలుగా 1129.30 కోట్లతో కొత్తపథకం తీసుకువచ్చారు. వాతావరణపరిస్థితులను తట్టుకునే వీలైన పంట లను అభివృద్ధిచేయడం, కూరగాయలు, పూల సాగు, పుట్టగొడుగుల పెంపకం వంటి పంటలను కూడా ప్రోత్సహించేందుకు ఈపథకం ముఖ్యో ద్దేశ్యం. కృషి విజ్ఞాన కేంద్రాలను 1202 కోట్లతో అభివృద్ధిచేసేందుకు ఆమోదం తెలిపారు. అలాగే సహజవనరుల పర్యవేక్షణ, అభివృద్ధికి 1115 కోట్లతో మరో కొత్తపథకానికి కూడా కేంద్ర కేబినెట్‌ఆమోదం తెలిపింది. అదేవిధంగా భారత్ సెమికండక్టర్ మిషన్‌లోభాగంగా కేబినెట్ గుజరాత్‌లోని సనంద్‌లో 3300 కోట్లతో కొత్తసెమికండక్టర్ యూనిట్‌ను ఏర్పాటుచేసేందుకు ఆమోదం తెలిపింది.పారిశ్రామిక, ఆటోమోటివ్, విద్యుత్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలి కామ్, మొబైల్‌ఫోన్లకు ఎంతో ఉపకరించే సెమి కండక్టర్ చిప్‌లకొరత తీరినట్లవుతుంది.

# జలవిషాదం

>> చాయి. బుడమేరు ప్రభావిత ప్రాంతాలు, కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. శివారు ప్రాంతాలవారు పడవల్లో ప్రయాణిస్తున్నారు. పల్లపు ప్రాంతాల్లో దాదాపు 5-7 అడుగుల మేర వరదనీరు చేరగా, ప్రధాన, అంతర్గత రహదారులపై 4 అడుగుల ఎత్తున వరద నీరు ప్రవహిస్తోంది. ప్రజలు బయటకు వచ్చేందుకు అవకాశం లేక, నిత్యావసర వస్తువులు తెచ్చుకునేందుకు వీలులేక బిక్కుబిక్కుమని ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. ఆదివారం ఉదయం నుంచి వరద నీరు పెరుగుతూ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ చేరడంతో విద్యుత్ సరఫరా ఆపేశారు. దీంతో అనేక ప్రాంతాలు చీకట్లో మగ్గుతున్నాయి. ఎత్తయిన భవనాల్లో చిక్కుకుపోయినవారు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. మంత్రులు అధికారులు ఆదివారం ఉదయం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్నా, సహాయక చర్యలు ఆశాజనకంగా లేక ఆందోళన చెందుతున్నారు. ముంపు ప్రాంతాల్లో కొన్ని కుటుంబాలని పునరావాస కేంద్రాలకు తరలించగా చాలామంది ఇళ్లలోనే ఉండిపోయి అవస్థలు పడుతున్నారు. నూజివీడు వైపు వెళ్తున్న ఓ కుటుంబం వరదనీటిలో చిక్కుకుపోగా వాహనం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. వారు తప్పించుకుని సింగ్‌నగర్‌లో ఎత్తయిన ఓ ఇంటిలో తలదాచుకోగా చుట్టూనీరు చేరడంతో వారికి ఆహారం, తాగునీరు అందలేదు. విజయవాడ శివారు వాంబేకాలనీలోకి నాలుగు అడుగుల మేర నీరు చేరింది. బుడమేరు ఉధృతి పెరిగి కట్ట పై నుంచి పొంగి ఏలూరు కాలవలోకి పొర్లడంతో విజయదుర్గనగర్ బుడమేరు మధ్యకట్ట అంచున ఉన్న 600 నివాసాలు మునిగాయి. కండ్రికలోని ఓ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆన్‌లైన్ పరీక్షలు రాసేందుకు 50 మంది విద్యార్థులు వచ్చారు. ఇంతలో బుడమేరు పొంగడంతో వరదనీటిలో చిక్కుకున్నారు. వీరిని కొందరు ట్రాక్టర్ ద్వారా సీమపంలోని ఓ హోటల్‌కు తీసుకొచ్చి అక్కడ ఉంచారు. ఇప్పటివరకు సురక్షిత ప్రాంతానికి తరలించలేదు. జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ పూర్తిగా మునిగిపోయింది. 20వేల మంది బిక్కు బిక్కు మంటూ ఉంటున్నారు. పోలవరం కుడి కాలువతో పాటు బుడమేరుకు కొంపల్లి , వెలగలేరు మధ్య చాలా ప్రాంతాల్లో గండ్లు పడ్డాయి. దీనివల్ల వరద మరింతగా ముంచెత్తే ప్రమాదం ఉందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇబ్రహీం పట్నం మండలం ఈలప్రోలు వద్ద బుడమేరుకు గండి పడింది. వెలగలేరు వద్ద 11 షట్టర్లను 11 అడుగులు ఎత్తి దిగువకు నీరు వదలడంతో ఆ ప్రభావం విజయవాడ నగరంపై పడింది. వెలగ లేరు వద్ద షట్టర్లను ఎత్తకపోతే ఎగువ ప్రాంతాలకు తీవ్ర నష్టంవాటిల్లుతుందని, కృష్ణా వరద వెనక్కు తన్ని ఎన్టీటీపీఎస్ ప్లాంట్‌లోకి నీరు చేరే ప్రమాదం ఉందని ఒత్తిళ్లు రావడంతో వెలగలేరు షట్టర్లను శనివారం రాత్రికి ఎత్తిడంతో విజయవాడను వరద అతలాకుతలం చేసినట్లు తెలుస్తోంది.

**ఎదలంకలో కొట్టుకు పోయిన 300 పాడిగేదెలు**

కృష్ణానది సమీపంలో లంక గ్రామాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. రాయపూడి పెద లంకలో సుమారు 300 పాడిగేదెల వరద నీటిలో కొట్టుకుపోయాయు. సుమారు 300 మంద్రి గ్రామ స్థులను సమీపంలోని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం పునరావాస కేంద్రానికి తరలిం చారు. ఇంకా సుమారు 70 మంది బాధితులు పెదలంక లోనే ఉన్నారు. వారంతా ఇళ్లపైకి ఎక్కి సాయం కోసం అభ్యర్థిస్తున్నారు. హెలికాప్టర్లద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. గ్రామంలో 170 కుటుంబాలు ఉండగా..సుమారు 400 మంది జనాభా నివసిస్తున్నారు. కృష్ణానదిలో వరద ఉధృత్తి కారణంగా మంతెన సత్యనారాయణ ఆశ్రమం సమీపంలో కరకట్టకు ఉన్న గేటు వద్ద వరద నీరులీక్ అవుతోంది.

**పునరావాస శిబిరానికి వస్తున్న బోటు గల్లంతు**

కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలంలో పునరా వాస శిబిరానికి తీసుకొస్తున్న బోటు గల్లంతైంది. అన్నవరపులంక నుంచి బాధితులను తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బోటులో 8మంది ఉన్నారు. వీరిలో ఆరుగురిని స్థానికులు కాపాడారు మరో ఇద్దరి ఆచూకీ కోసం సహాయం బృందాలు గాలిస్తున్నాయి.

# కొట్టుకుపోయిన ఏడు వంతెనలు

## 5 వందల మందికిపైగా సిబ్బందిచే పునరుద్ధరణ పనులు

## నాలుగు వందలకుపైగా రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రైల్వే శాఖపై తీవ్రంగాపడింది. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో అనేకచోట్ల రైల్వే ట్రాక్ దెబ్బ తినింది. విజయవాడ-ఖాజీపేట రైల్వే సెక్షన్‌లో రెండు వేర్వేరు చోట్ల మొత్తం ఏడు వంతెనలు కొట్టుకుపోయినట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి. మహబూబ్‌బాద్ జిల్లా కేసముద్రం సమీపంలో ఇంటికన్నె వద్ద రైలు మార్గం పూర్తిగా దెబ్బతిన్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మహబూబాబాద్ సమీపంలో అయోధ్య చెరువుకట్ట వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోవ డంతో రైలు ట్రాక్‌పై భారీ వరదనీరు ప్రవాహానికి కంకర పూర్తిగా కొట్టుకుపోయిందని సంబంధిత ఉన్నతాధికారులు చెప్పారు. అప్రమత్తమైన అధికార యంత్రాంగం సోమవారం ఎక్కడి రైలు సర్వీసులను అక్కడే నిలిపివేసి ప్రయాణికుల భద్రతా, రక్షణ చర్యలలో భాగంగా అల్పాహారం, భోజనం, ఆర్టిసి బస్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా సమీప స్టేషన్‌లకు తరలించారు. యుద్ధ ప్రాతిపదికన రైలు మార్గాల పునరుద్ధరణ చర్య లను చేపట్టామని మంగళవారం నాటికి రైలు మార్గాలను పునరుద్ధరించేందుకు దాదాపు 15 మందికిపైగా అధికారులు, 500 మందికిపైగా కార్మికులు రైలు మార్గాల పునరుద్ధరణ పనులను చేస్తున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

ఇదిలా ఉండగా, కడపటి వార్తలు అందే సరికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 438 రైళ్లు రద్దు చేయగా, పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు 18, కాగా దారిమళ్లించిన రైళ్లు మరో 137 వెరసి మొత్తం 593 రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# అడ్డంకులు లేవు

>>వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ బాబు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ బాధితులకు సహాయం అందించే చర్యలు సరైన విధంగా జరిగేలా చూస్తున్నారు. డివిజన్ల స్థాయిలో వార్డు సచివాలయ స్థాయిలో మంత్రులకు ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించి వివిధ అధికారులను క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ బాధితులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నాం. గత ప్రభుత్వంకాలువలు డ్రైన్లను సరైన మరమ్మత్తులు చేయకుండా గాలికి వదిలేయడంతో వరద ప్రవాహం సరిగా లేకపో వడం వల్ల ఈ దుస్థితి ఎదురయింది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎన్డీఆర్ ఎఫ్ బృందాలను బోట్లను రంగంలోకి దిగేలా చేశారు. ముందుగా ప్రజలకు అత్యవసరమైన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి అహర్నిశలు కృషి చేస్తున్నాయి. స్థానికంగా ఆహార ప్యాకెట్లను సిద్ధం చేయడంతో పాటు పక్క జిల్లాల నుంచి కూడా ఆహారం సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

## వరద ప్రభావం

**రద్దు అయిన మొత్తం రైళ్లు 471**

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు 18**

**దారి మళ్లించిన రైళ్లు 160**

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రైల్వే శాఖపై తీవ్రంగా పడింది. సోమవారం సాయంత్రం వరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రద్దు చేసిన మొత్తం రైళ్లు 471 కాగా, పాక్షికంగారద్దు చేసిన రైళ్లు 18, దారి మళ్లించిన రైళ్లు మరో 160 వెరసి మొత్తం 649 రైళ్ల నిర్వహణకు, అంతరాయం ఏర్పడినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 676865
2nd Prize Rs.7000/- 35372
3rd Prize Rs.3500/-
01423 10356 24145 54208 60014
61271 62818 64021 73117 74203
4th Prize Rs.200/-
1125 1649 3298 5298 7358
8032 8199 8573 9112 9838
5th Prize Rs.100/-
0837 1105 1318 1751 2097
3599 4697 6533 7703 9488
6th Prize Rs.50/-
0123 1513 3226 4985 7007 8527
0206 1873 3291 5111 7066 8549
0249 1946 3409 5189 7152 8574
0293 1967 3449 5261 7350 8833
0301 1995 3534 5386 7354 8869
0306 2103 3540 5422 7419 8916
0620 2155 3817 5476 7487 8950
0633 2159 3849 5768 7502 8961
0693 2183 3884 5838 7772 9012
0732 2325 4020 5985 7831 9095
0762 2375 4328 6014 7855 9354
0832 2410 4362 6152 7870 9368
1007 2425 4433 6264 8136 9540
1124 2463 4677 6284 8206 9607
1297 2558 4870 6700 8356 9805
1384 2847 4900 6755 8362
1421 2979 4984 6808 8400

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 629529
2nd Prize Rs.7000/- 29160
3rd Prize Rs.3500/-
11015 13466 38566 50624 52081
58633 75033 88526 92941 93744
4th Prize Rs.200/-
0107 1705 4068 4430 4708
6907 7279 7678 8244 9356
5th Prize Rs.100/-
2148 2973 3312 3455 5449
5971 6038 6483 6728 9929
6th Prize Rs.50/-
0021 2069 3274 4741 6335 8094
0202 2083 3301 4851 6360 8129
0231 2297 3401 5052 6442 8172
0337 2392 3411 5225 6460 8328
0408 2452 3485 5287 6503 8576
0448 2473 3550 5455 6567 8796
0547 2515 3791 5531 6626 8898
0758 2775 3898 5656 6636 9067
0784 2788 4028 5875 6814 9088
0800 2794 4063 5938 6826 9105
0847 2979 4115 6008 6946 9245
0989 3032 4185 6051 7306 9267
1159 3059 4346 6073 7664 9374
1586 3091 4407 6106 7669 9539
1638 3109 4519 6128 7735 9729
1707 3142 4524 6229 7809
2044 3204 4714 6257 8024

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/09/2024
M.R.P. ₹.2/-

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 661618
2nd Prize Rs.7000/- 21405
3rd Prize Rs.3500/-
10954 16280 18269 20147 35985
62461 84828 88020 91428 96783
4th Prize Rs.200/-
0471 3562 3767 4313 5927
6193 8217 8362 9732 9833
5th Prize Rs.100/-
0141 0498 3404 3668 4049
4393 5352 6722 7002 8553
6th Prize Rs.50/-
0022 1939 3652 5407 6758 8744
0063 2049 3666 5625 6794 8766
0130 2177 3689 5699 6808 8847
0182 2260 3730 5700 6897 8873
0438 2302 3738 5769 7127 8903
0720 2338 3965 5829 7277 8995
0789 2360 4292 6030 7421 9012
0847 2474 4332 6196 7494 9147
1063 2550 4421 6296 7518 9198
1285 2587 4547 6320 7520 9345
1301 2668 4555 6337 7536 9353
1394 2686 4589 6362 7562 9409
1526 2775 4748 6390 7788 9641
1729 2779 5004 6531 8018 9829
1764 2943 5134 6552 8610 9866
1915 3105 5251 6553 8664
1935 3534 5294 6687 8739

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 267965
2nd Prize Rs.7000/- 20822
3rd Prize Rs.3500/-
05477 14582 15730 19015 19675
45867 54269 64337 72395 86598
4th Prize Rs.200/-
1430 1945 2617 3227 4865
5085 5551 5778 6815 9676
5th Prize Rs.100/-
1639 2122 2803 3705 4640
4742 7344 7939 8356 9537
6th Prize Rs.50/-
0011 2014 3372 4898 6336 8370
0056 2048 3635 4996 6356 8443
0339 2181 3700 5207 6424 8444
0455 2265 3789 5260 6490 8597
0470 2330 3829 5432 6641 8799
0532 2331 4088 5710 6945 9026
0662 2335 4201 5742 6966 9046
0849 2676 4245 5810 7198 9324
0990 2821 4250 5832 7246 9400
1007 2963 4324 5903 7533 9425
1071 3089 4382 5940 7646 9464
1381 3122 4414 5967 7670 9623
1387 3226 4476 6000 7726 9699
1447 3237 4511 6034 7917 9881
1546 3267 4562 6162 8009 9907
1673 3340 4579 6287 8149
1907 3342 4749 6331 8168

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 997346
2nd Prize Rs.7000/- 71836
3rd Prize Rs.3500/-
06752 09534 16547 47673 55780
59997 68695 72501 76453 89530
4th Prize Rs.200/-
1109 1326 2041 3421 3474
3560 7012 8258 8860 9784
5th Prize Rs.100/-
0070 0481 2394 3862 4562
5853 6225 7712 9029 9956
6th Prize Rs.50/-
0004 1871 3697 5289 7379 8828
0014 1937 3706 5318 7406 8898
0198 2059 3823 5362 7487 8920
0547 2257 3965 5826 7489 9077
0679 2375 4017 5839 7661 9094
0712 2393 4085 5843 7723 9097
0780 2532 4210 5893 7804 9167
0839 2727 4256 5906 7869 9242
0840 2743 4298 6395 8158 9304
0912 2854 4330 6436 8207 9457
1162 3040 4342 6536 8229 9554
1272 3107 4414 6681 8302 9623
1347 3136 4611 6720 8679 9639
1375 3275 4799 6727 8727 9685
1412 3372 5051 6827 8768 9827
1802 3576 5207 7069 8817
1838 3679 5286 7233 8822

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 771822
2nd Prize Rs.7000/- 80796
3rd Prize Rs.3500/-
01229 04636 34591 49706 50659
57497 59414 68108 80761 93341
4th Prize Rs.200/-
0110 0680 0960 1316 3581
5078 5201 8469 9441 9841
5th Prize Rs.100/-
2033 2588 3410 4115 4203
5789 5923 5965 8289 8846
6th Prize Rs.50/-
0115 1523 3618 5523 7678 8812
0139 1576 3699 5677 7702 8875
0232 1588 3798 5775 7722 8927
0253 1591 3831 5805 7800 9005
0285 1696 3909 5810 7943 9036
0385 1821 4028 6124 7945 9105
0449 1970 4039 6465 8160 9222
0562 2050 4225 6589 8329 9313
0712 2140 4834 6744 8372 9379
0823 2333 4957 6765 8420 9432
0882 2350 4963 6984 8483 9446
1064 2575 5203 7054 8501 9688
1076 3202 5255 7058 8506 9697
1304 3210 5257 7078 8581 9762
1311 3244 5318 7353 8703 9837
1475 3390 5392 7587 8739
1517 3506 5441 7617 8756

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 178334
2nd Prize Rs.7000/- 51276
3rd Prize Rs.3500/-
10502 28505 31042 43933 49949
60123 61310 61997 68862 79353
4th Prize Rs.200/-
2481 2753 2874 3100 3351
5179 6095 6587 6984 7398
5th Prize Rs.100/-
0897 3233 3292 5740 6314
6777 7509 7627 7687 8630
6th Prize Rs.50/-
0183 1414 2926 4450 6408 8208
0334 1423 2988 4669 6463 8243
0430 1436 3002 4780 6808 8295
0495 1647 3011 5148 6880 8328
0543 1673 3021 5174 6971 8680
0623 1767 3268 5178 7037 8743
0888 1945 3469 5193 7212 8819
0952 2041 3575 5525 7224 9004
0967 2097 3654 5827 7229 9015
1007 2134 3681 5962 7301 9084
1017 2189 3858 6090 7510 9092
1059 2241 3877 6152 7644 9522
1083 2248 3921 6189 7709 9587
1120 2384 3922 6199 7765 9588
1180 2502 4049 6232 7817 9902
1185 2653 4265 6238 7846
1284 2839 4418 6299 7977

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 573559
2nd Prize Rs.7000/- 10999
3rd Prize Rs.3500/-
07317 10484 24461 50313 50689
69262 76152 77209 84831 98156
4th Prize Rs.200/-
0610 1406 4071 5102 6646
7768 7793 8643 8655 9292
5th Prize Rs.100/-
0330 0817 1955 2460 4452
4756 5414 6204 6340 6353
6th Prize Rs.50/-
0061 2284 4422 5430 7123 8943
0282 2306 4584 5539 7339 8977
0343 2448 4609 5649 7416 8986
0401 2645 4628 5773 7488 9011
0468 2647 4675 5923 7720 9029
0693 3074 4824 6029 7728 9113
1009 3239 4841 6164 7876 9203
1219 3313 4907 6256 7924 9225
1237 3445 4928 6257 8063 9240
1254 3485 5099 6404 8106 9255
1318 3633 5126 6410 8178 9495
1373 3756 5190 6492 8195 9534
1483 3834 5240 6504 8374 9640
1666 3922 5253 6617 8577 9705
1969 4127 5283 6716 8692 9801
1993 4231 5302 6737 8819
2015 4269 5391 6911 8860

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 648124
2nd Prize Rs.7000/- 12121
3rd Prize Rs.3500/-
07787 10156 12391 21244 31466
51506 55587 57503 59195 77066
4th Prize Rs.200/-
0623 1039 1148 1288 2268
3241 3401 3835 4388 8102
5th Prize Rs.100/-
0120 0476 0605 0777 1638
2209 2471 6443 8842 9889
6th Prize Rs.50/-
0301 1922 3855 5311 7145 9082
0406 2048 3955 5345 7456 9164
0728 2064 3969 5384 7481 9224
0763 2318 4303 5579 7710 9228
0824 2469 4344 5629 7713 9262
0943 2588 4415 5663 7801 9482
1044 2666 4441 5763 7827 9488
1058 2857 4539 5797 7861 9520
1071 2943 4735 5951 8070 9573
1134 3010 4766 6069 8112 9599
1168 3096 4826 6106 8222 9703
1181 3234 4828 6145 8403 9706
1206 3328 4873 6211 8584 9794
1287 3506 4878 6262 8675 9924
1483 3721 4912 6545 8686 9949
1490 3801 5179 6849 8863
1800 3820 5231 6903 8996

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 813700
2nd Prize Rs.7000/- 94866
3rd Prize Rs.3500/-
00617 17297 20956 45763 48350
63632 75021 92744 93172 97664
4th Prize Rs.200/-
0988 1200 2053 2091 3236
3509 7053 8179 9260 9715
5th Prize Rs.100/-
0672 1410 3924 5137 5246
7485 8296 8671 9550 9710
6th Prize Rs.50/-
0002 1225 3282 4752 6488 8489
0010 1285 3635 4925 6612 8518
0075 1290 3716 4928 6647 8603
0078 1308 3723 5182 6914 8763
0108 1332 3777 5388 6987 8989
0302 1486 3849 5449 7264 9284
0349 1810 4003 5461 7294 9322
0351 1835 4016 5615 7413 9394
0432 2005 4059 5626 7539 9395
0548 2041 4093 5645 7777 9404
0625 2150 4095 5796 7785 9534
0679 2231 4134 5866 7902 9761
0742 2361 4205 5945 8016 9810
0776 2500 4221 6231 8107 9891
0860 2597 4491 6240 8210 9992
0894 2853 4671 6404 8405
1215 2900 4701 6422 8449

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 859511
2nd Prize Rs.7000/- 94591
3rd Prize Rs.3500/-
15349 15587 26306 26764 37574
48171 61559 72556 83282 94388
4th Prize Rs.200/-
1300 1449 2061 2882 4458
4701 4762 5138 6822 9492
5th Prize Rs.100/-
0331 1152 1842 2156 2702
4797 6505 6965 8147 9735
6th Prize Rs.50/-
0002 1447 3095 4346 5878 8386
0048 1753 3260 4432 5974 8535
0078 1811 3390 4536 6594 8798
0162 1833 3513 4552 6797 8811
0341 1835 3547 4641 6913 8915
0365 1906 3610 4830 6973 8987
0729 1986 3693 4862 7046 9185
0953 2058 3711 4979 7088 9318
1031 2435 3743 5057 7246 9510
1036 2555 3774 5111 7395 9552
1084 2576 3895 5366 7556 9569
1093 2711 3901 5386 7705 9607
1112 2818 3942 5410 7759 9623
1260 2849 4045 5579 7767 9711
1292 2870 4130 5594 8200 9835
1344 3017 4212 5630 8263
1353 3037 4234 5652 8360

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 558625
2nd Prize Rs.7000/- 82933
3rd Prize Rs.3500/-
14302 14792 25291 36146 36419
47320 47824 58198 69720 71767
4th Prize Rs.200/-
0244 1345 3620 3632 3729
4375 5691 6688 8112 8259
5th Prize Rs.100/-
0838 1034 2247 2305 6065
7149 7705 7917 8344 9909
6th Prize Rs.50/-
0194 1594 3098 4939 6266 8641
0237 1823 3153 4978 6488 8727
0256 1941 3393 5001 6505 8862
0633 2146 3405 5044 6600 8929
0786 2263 3514 5211 6653 8966
0926 2362 3521 5229 6944 8990
0999 2543 3685 5348 7123 9083
1038 2605 3709 5416 7146 9144
1124 2606 3794 5502 7187 9185
1263 2616 3801 5590 7332 9419
1271 2630 3852 5789 7578 9637
1317 2721 4049 5803 7651 9718
1415 2826 4162 5818 7828 9777
1497 2921 4287 5865 7855 9864
1509 3003 4312 5930 7958 9920
1517 3006 4381 5953 8218
1567 3053 4891 5973 8365

# ధ్వంసమైన రైలు మార్గాలను పరిశీలించిన రైల్వే జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న రైలు మార్గాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ పరిశీలించి రైలు మార్గాలను పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు. తన కీలక విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారు లతో కలిసి ఆయన సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని దెబ్బతిన్న రైలు మార్గాలను పరిశీలిం చారు. విజయవాడ-ఖాజీపేట్ సెక్షన్‌లో ఇంటికన్నె-కేసముద్రం రైలు మార్గాల పునరుద్ధ రణ పనులను పరిశీలించారు. ట్రాక్ పునరుద్ధ రణ పనులపురోగతిని సమీక్షించారు. ఇంటికన్నె-కేసముద్రం సెక్షన్‌లోని కిలోమీటర్ నెంబర్ 418, 432 సమీపంలో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు రైలు పట్టాలపై పొంగి ప్రవహిస్తుండటంతో రైల్వేట్రాక్ దెబ్బతినడమైంది. ఈ సందర్భంగా పునరుద్ధరణ పనుల పురోగతిని పరిశీలించి, సమీక్షించారు. ఇంటికన్నె-కే సముద్రం స్టేషన్‌ల మధ్య వరద ప్రభావిత ప్రాంతాలలో పునరుద్ధరణ ప్రణాళిక లపై వివరణాత్మక చర్చలు జరిపారు. పునరుద్ధ రణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో పాటు, వీలైనంత త్వరగా రైలు మార్గాలను పునరుద్ధరించి, రైలు సర్వీసులను వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ రేయింబవళ్లు చిత్తశుద్ధితో పునరుద్ధరణ పనులు తెస్తున్నట్లు తెలిపారు.

కిలోమీటర్ నెంబర్ 418 కి.మీ వద్ద సెక్షన్‌లోని ఐదు ప్రాంతాలలో రైలుమార్గం తీవ్రంగా దెబ్బ తినిందని చెబుతూ అందులో 4 ప్రాంతాలను మరమ్మత్తులు చేయగా, చివరి ప్రదేశంలో పూర్తిగా దెబ్బతినిందని చెబుతూ అందులో 4 ప్రాంతాలను మరమ్మత్తులు చేయగా, చివరి ప్రదేశంలో పూర్తిగా దెబ్బతిన్న రైలు మార్గాలను పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగు తున్నాయని తెలిపారు. అలాగే 432 కిలోమీటర్ వద్ద 4 ప్రాంతాల వద్ద వంతెనలు దెబ్బతిన్నాయని, వాటిలో మూడింటిని పునరుద్ధ రించగా, మిగిలిన ప్రాంతంలో పనులు పురో గతిలో ఉన్నాయన్నారు.

# వరదల్లో 19 మంది మృతి, ఇద్దరు గల్లంతు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ తాజా వరద ప్రభావితంశాలను సోమ వారం రాత్రి వెల్లండించింది., రాష్ట్రంలో ఇంత వరకు 19మంది మృతిచెందగా ఇద్దరు గల్లంతు అయ్యారు.136 పశువులు,59,700 కోళ్లు మర ణించాయి. 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6వేల పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగింది. అధిక వర్షాల కారణంగా 808 కిలో మీటర్లు పొడవున ఆర్అండ్‌బి రోడ్లు దెబ్బతి న్నవి, 1,72,542 హెకార్లులో వరి పంట, 14,959 హెకార్డుల్లో హెకార్టుల్లో ఉద్యాన వన పంటలు నీట మునిగాయి, ఈ నష్టంపై కచ్చిత మైన అంచనా రావాల్సి ఉంది.ప్రకాశం బ్యారేజీ వద్ద 11,25ఎచ876 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల,41927 మందికి పునరావాస కేంద్రాలుద్వారా ఆశ్రయం కల్పించాం. 41927 మందికి 176 పునరావాస కేంద్రాల ద్వారా ఆశ్రయం ఇచ్చారు.171 వైద్యశిబిరాలును ఏర్పాటు చేసామన్నారు. సహాయక చర్యల్లో 36 ఎన్‌డిఆర్‌ఎఫ్,ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు నిరం తర సేవలు అందిస్తున్నాయి,బాధితులకు ఈ రోజు3లక్షలఆహార ప్యాకెట్లు,మంచినీరు, ఎప్పటి కప్పుడు అందించేందుకు 5హెలికాపర్టులును వినియోగిస్తున్నారు.188 బోట్లురె,238 బంది గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచారు. టోల్‌ఫ్రీ నెంబరు 112, 1070, 18004250101 అందుబాటులో ఉన్నాయి.

# ఇంత అలసత్వమా?

>> కుండా చూడాలన్నారు. ఆహారంతో పాటు పండ్ల పంపిణీ కూడా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.రానున్న రెండు రోజుల్లో బాధితులకు అందించేందుకు కూరగాయలు కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సమస్యను రెండుమూడు రోజుల పాటు ఎదుర్కొ నేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాల న్నారు.యనమలకుదురు,పటమట,రామలింగేశ్వర్ నగర్.జక్కంపూడి.భవానీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి సిఎం చంద్రబాబు బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు, ఎగువ ప్రాంతాల్లోను ఆయన పర్యటించారు. వాహనం వెళ్లగలిగినంత దూరం అందులో ప్రయాణించి, మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్ని చోట్ల మోకాలి లోతులో నడుచుకుంటూ వెళ్లారు.బురదనీటిలోను కాలినడకనే తన పర్యటన కొనసాగించారు,మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటుద్వారా బాధితుల వద్దకు చేరకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకు న్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 03-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య ఉ.7.25
పుబ్బ రా.3.09
వర్జ్యం ఉ.9.16-11.03
దు.ఉ.8.31-9.21
2) రా.11.28-12.18
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలను చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మిథునం:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం:** చేజారిన విలువైన డాక్యుమెంట్లు లభ్యమవుతాయి. కోర్టుకేసులనుండి బయటపడతారు.

**సింహం :** పోటీ పరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** పనులు శ్రమానంతరం పూర్తికాగలవు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ధన లాభం.

**వృశ్చికం:** ఉన్నత హోదాల్లోని వారితో పరిచయాలు ఏర్పడతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారంవల్ల కొంత ఊరటచెందుతారు.

**మకరం:**రాజకీయ, పారిశ్రామిక రంగాలవారు అరుదైన సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**కుంభం :** అకారణంగా వివాదాలు ఏర్పడతాయి. జాగ్రత్త అవసరం. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పెట్టుబడు లకు తగిన లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కరకట్టను కాపాడి, ప్రాణనష్టం జరగకుండా చూస్తాం



## మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,సెప్టెంబరు2 ,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా కరకట్ట బలహీనంగా ఉన్న చోట్ల మరమ్మత్తులు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా పరిధిలో కరకట్టను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు బలహీనంగా ఉన్నచోట్ల మరమ్మతులు చేస్తున్నామన్నారు. కృష్ణానది వరద దృష్ట్యా తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. మొత్తం 12 చోట్ల కరకట్ట బలహీనంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. దాన్ని కాపాడటంతో పాటు ప్రాణనష్టం జరగకుండా చూస్తామని చెప్పారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు స్వీయ పర్యవేక్షణలో వరద సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు.వరద బాధిత శిబిరాలకు అవసరమైన ఆహారం,పాలు, నీళ్ళు,వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం చేపట్టే సహాయక చర్యలతో పాటు నాయకులు,శ్రేణులు కూడ సహాయం చేయడం అవసరమన్నారు. ఆహారం,రక్షిత నీరు అందించాలని, అదే విధంగా పిల్లలకు పాలు,బ్రెడ్, బిస్కెట్లు వంటివి అందుబాటులో ఉంచాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమన్నారు. అందరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉపముఖ్యమంత్రి, తమ పార్టీనేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు పేరిట వేడుకలు చేయ వద్దన్నారు. వాటికి బదులుగా ఆపదలో ఉన్న వరద బాధితులను ఆదుకోవాలన్నారు.ప్రతి ఒక్క రికి అండగా నిలవాలన్నారు.క్షేత్రస్థాయికి వెళ్ళి సేవలు అందించాలన్నారు. విధానం అమలు చేసామన్నారు,



## సిఎం చంద్రబాబుకు విరాళమందిస్తున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలతో,వరదలతో ఇబ్బంది పడుతున్న బాధితుల సహాయక చర్యలు కోసం విజయ లక్ష్మి, నిర్మలాదేవి, రాణి అనే ముగ్గురు అక్క చెల్లెళ్ళు ఒక్కొక్కరు రూ.50వేల విరాళాన్ని సీ ఎం చంద్రబాబుకు నేరుగా అందించారు. ముఖ్యమంత్రి విజయవాడలో వరద సహాయక చర్యల్లో ఉండగా ఆయనను కలుసుకుని మొత్తాన్ని ఇచ్చారు. చంద్రబాబు వారిని అభినందించారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న దర్శనంతో సంతోషం - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మనసు ఆనందంగా ఉంటుందని, ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఎంపి నాగరాజు, ఎన్ఎస్‌జి డిజి శ్రీనివాసన్, మహిళ కమిషన్ ఛైర్‌పర్సన్ జివి లక్ష్మి వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## అక్టోబర్ 7నుండి 9వరకు కొండకు ద్విచక్రవాహనాలు నిషేధం

**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి అక్టోబర్ 4నుండి జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు ముందురోజు నుండి 48గంటలు పాటు ద్విచక్రవాహనాలు నిషేధం అమలుచేస్తున్నారు. దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు అత్యంత విశిష్టమైన గరుడసేవకు భక్తులు దేశంనలుమూలల నుండి విచ్చేస్తారు. దీన్ని దృష్టిలో వుంచుకుని భద్రతను కట్టుదిట్టం చేయడంలో భాగంగా అక్టోబర్ 7వతేదీ సాయంత్రం నుండి 9వతేదీ ఉదయం 6గంటల వరకు తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనాలు టిటిడి పూర్తిగా నిషేధించింది. తిరుమల, తిరుపతి స్థానికులు ,భక్తులు సహకరించాలని కోరారు.

## వరదలకు పంట నష్టం బాగానే జరిగింది, అధికారిక లెక్కలు రావాలి : వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరదలకు ఇప్పటి వరకు 15 మంది మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారమని వ్యవసాయశాఖా మంత్రి కె,అచ్చెన్నాయుడు తెలిపారు. వరదల్లో ముగ్గురు గల్లంతయ్యారని తెలిపారు.20 జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగిందని అంచనా వేస్తున్నామన్నారు.ఇంకా అధికారిక లెక్కలు రావాల్సి ఉందన్నారు.1067,57 మీటర్లు రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు.సుమారు 4లక్షల ఎకరాల మాగాణి,ఉద్యాన పంటలపై వరద ప్రభావం ఉందన్నారు.రైతులందరికి అండగా ఉంటామన్నారు.విజయవాడ అజిత్ సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు.వరద నీటిలోకి దిగి సహాయక చర్యలను నేరుగా మంత్రి పర్యవేక్షిస్తున్నారు.వారికి అవసరమైన సహాయక చర్యలను స్వయంగా అందించే దిశలో ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నారు.వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.ముంపు ప్రాంతాల్లో ప్రజలందరికీ ఆహారం పదార్థాలు అందించే విధంగా చర్యలు చేపట్టారు.వరద నీరు ఇంకా ఉన్న ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.అందరికి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు.వరదలు తగ్గుముఖం పట్టేవరకు వారిని పునరావాస శిబిరాల్లో ఉంచుతామన్నారు.

# 'లడ్డూ'పై ఆంక్షల దుమారం!



**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఆవదవెుుకుు్కలవాడు....అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలు భక్తులు తీసుకెళ్ళే విషయంపై టిటిడి అధికారుల ఏకపక్ష నిర్ణయం పెద్ద దుమారంరేపుతోంది. అటు భక్తులనుండేగాక ఇటు ప్రజాసంఘాలు, రాజకీయనేతల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రోజువారీగా తిరుమలకు చేరుకుంటున్న భక్తులు పలు రకాలుగా ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించు కుంటున్నారు. అన్ని రకాల దర్శనాల భక్తులకు ఒక ఉచిత లడ్డూను టిటిడి అందిస్తున్న విషయం విదితమే. అదనంగా లడ్డూప్రసాదాలు కావాలంటే 50 రూపాయలు ఒక్కోలడ్డూ కొనుగోలుచేస్తున్నారు. ఈ లడ్డూలు కొనుగోలుకు కూడా తాజాగా టిటిడి అధికారులు ఆంక్షలు అమలుచేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రోక్తం లడ్డూ ధర 50 రూపాయలు విక్రయిస్తున్నారు. కల్యాణోత్సవం లడ్డూ(పెద్దలడ్డూ) 200 రూపాయలుగా నిర్ణయించి భక్తులకు అమ్ముతున్నారు. ఇక వడ ప్రసాదం 100 రూపాయలు ధర పెంచినా అరుదుగా మారినా సామాన్య భక్తులకు వడలు దొరకడం గగనమే. ఈ నేపథ్యంలో రోజువారీగా తిరుమలకు లక్షమందికి పైగా భక్తులు వస్తున్నారు. రోజుకు సరాసరి 70వేలమంది నుండి 80వేలమంది వరకు భక్తులు స్వామివారిని దర్శనం చేసు కుంటున్నారు. తిరుమలలో ప్రస్తుతం టిటిడి పోటులో 4నుండి 4.20లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్నారు. 70వేలలడ్డూలు ఉచితంగా అందిస్తే మిగిలిన 3.50లక్షల లడ్డూలు భక్తులకు విక్రయిస్తున్నారు. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరాంధ్రకు చెందిన భక్తులేగాక తెలుగురాష్ట్రాల నుండి వస్తున్న శ్రీవారి భక్తులు

> - భక్తుల విషయంలో టిటిడి వైఖరిపై భిన్నాభిప్రాయాలు
> - దర్శనం భక్తులకు తగినన్ని ఇస్తామంటున్న టిటిడి

కూడా ఒక్కో కుటుంబం కనీసం 10లడ్డూల నుండి 20లడ్డూల వరకు తమవెంట తీసుకెళుతున్నారు. తిరుమల దర్శనం అంటేనే స్వామివారి లడ్డూప్రసాదం ప్రియంగా స్వీకరిస్తున్నారు. అంతేగాక ఇష్టదైవమ్ దర్శనం చేసుకువచ్చామని చెబితే లడ్డూతీసుకురాలేదా అని అడిగే స్నేహితులు, కుటుంబసభ్యులు, బంధువులు లేకపోలేదు. ఈ నేపథ్యంలో కనీసం ప్రతి భక్త బృందం ఒక్కొక్కరు 10లడ్డూలు వెంట తీసుకెళ్ళినా 4లక్షల వరకు లడ్డూలు తిరుమలలో అవసరం అవుతాయి. లడ్డూల ఉత్పత్తిని పెంచడంపై దృష్టి సారించాల్సిన టిటిడి అధికారులు ఉన్న విధానం లోపభూయిష్టమని, దళారులు లడ్డూలను అధిక ధరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలతో భక్తులపై ఆంక్షలు అమలు చేయడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత,భక్తివిశ్వాసం ప్రపంచంలో మరే దేవుని లడ్డూకు లేదంటే అతిశయోక్తి లేదు. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి లడ్డూలకు ప్రత్యేకత సంతరించుకుంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ముడిసరుకుల ధరలను బట్టి ఒక్కో లడ్డూతయారీకి 38రూపాయల వరకు వ్యయం చేస్తున్నారు. ఇంకా 12రూపాయలు టిటిడికి లాభం చేకూరుతుందని ప్రజాసంఘాలు, టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పుడు లడ్డూప్రసాదాలు దళారులు కొనుగోలుచేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని టిటిడిఅధికారుల వాదనపై రాజకీయనేతలు, ప్రజాసంఘాలు భిన్నాభి ప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. టిటిడి యాజమాన్యం ఇప్పుడు లడ్డూప్రసాదాలపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, అకారణంగా లడ్డూల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. 1.30లక్షలమంది భక్తులు వస్తుంటే లడ్డూప్రసాదాలకు డిమాండ్ లేకపోతుందా?!అదనపు లడ్డూలు ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించాల్సింది పోయి భక్తుల లడ్డూలపై ఆంక్షలు ఎంతవరకు సమంజసమనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికే స్వామివారి లడ్డూప్రసాదం విక్రయాలపై ఆంక్షలను ఎత్తివేయాలని బిజెపి నేత నవీన్ కుమార్‌రెడ్డి, సిపిఎం నేత కందారపు మురళి టిటిడికి విజ్ఞప్తి చేశారు.

టిటిడి అధికారులు మాత్రం దర్శనం చేసుకున్న భక్తులకు తగినన్ని లడ్డూలు ఇస్తామంటున్న విషయంలో తేడా ఉందని చెబుతున్నారు.

# కుప్పం రెస్కో మాజీ ఛైర్మన్ సెంథిల్‌కుమార్ అరెస్ట్

### - 23.85లక్షలు డీజిల్ బిల్లుల పేరిట దుర్వినియోగం .. 13వతేది వరకు రిమాండ్!

**కుప్పం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) మాజీ ఛైర్మన్ సెంధిల్‌కుమార్‌ను కుప్పం అర్బన్ సిఐ జిటి నాయుడు అరెస్ట్ చేశారు. కుప్పం రెస్కో పరిధిలో సంస్థ నిధులను దుర్వినియోగం చేశారనే ఫిర్యాదు మేరకు రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్, మాజీ ఎండి సుబ్రమణ్యం, జెఎఓ కృష్ణమూర్తిలపై కుప్పం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈనెల 13వతేది వరకు రిమాండ్‌కు ఆదేశించారు. అనంతరం పోలీసులు సెందిల్‌కుమార్‌ను మదనపల్లి సబ్‌జైలుకు తరలించారు. ఈసంఘటనకు సంబంధించి రెస్కో మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్ ఆగస్టు 23వతేది కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే రోజు అర్బన్ సిఐ జిటి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గతంలో రెస్కో ఛైర్మన్‌గా పనిచేసిన సెంధిల్‌కుమార్ రెస్కో మేనేజింగ్ డైరెక్టర్‌కు కేటాయించిన స్కార్పియో వాహనం (ఏపి03 సిటి4242)ను జెఎఓ కృష్ణమూర్తి సహకారంతో దుర్వినియోగపరచినట్లు రెస్కో ఎంపి సోమశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. రెస్కో పరిధిలో ఉండే ఈ వాహనానికి డీజిల్ బిల్లుల పేరిట 23.85లక్షల నిధులు పక్కదారి పట్టించి సంస్థకు ఆర్థికంగా నష్టపరచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అర్బన్ సిఐ జిటి నాయుడు బృందం సెంధిల్‌కుమార్ ఆచూకీ కోసం గాలించగా తమిళనాడులో సోమవారం ఉదయం సెందిల్‌కుమార్ పట్టుబడడంతో సాయంత్రం కుప్పం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈనెల 13వతేది వరకు రిమాండ్‌కు ఆదేశించారు. దీంతో సెందిల్‌కుమార్‌ను పోలీసులు మదనపల్లి సబ్‌జైలుకు గట్టి బందోబస్తు మధ్య తరలించారు. మరో పక్క కుప్పం రెస్కోలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై దర్యాప్తులు సైతం కొనసాగుతున్నాయి. ఓ పక్క సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీలక్ష్మి ఇదివరకే రెండుసార్లు విచారణ చేపట్టారు. అలాగే ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారుల బృందం కూడా రెండు దఫాలుగా రెస్కో కార్యాలయంలో విచారణ చేపట్టి పలు ఫైళ్లను తీసుకెళ్లారు. త్వరలోనే ఈ విచారణ నివేదికలు సైతం కొలిక్కి రానున్నాయి.



మాజీ రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్‌ను పోలీస్‌స్టేషన్‌లోకి తీసుకెళ్తున్న దృశ్యం

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో అపశ్రుతి

### విద్యుత్ షాక్‌తోయువకుడు మృతి

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలలో సోమవారం అపశృతి చోటుచేసుకున్నది. విద్యుత్ షాక్‌తో యువకుడు బత్తల గోపి (38) మృతి చెందాడు. స్థానిక వివరాల మేరకు.. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అనుపల్లి గ్రామానికి చెందిన కొంత మంది యువకులు అనుపల్లి కూడలిలో పవన్ కళ్యాణ్ జన్మదిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుండగా పైన వున్న 11 కెవి విద్యుత్ తీగలు ఫ్లెక్సీల ఫ్రేమ్‌లకు తగలడంతో బత్తల గోపి మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన మధుకు తీవ్రగాయా లయ్యాయి. మధును హుటాహుటిన తిరుపతి రుయాకు తరలించి, వైద్య చికిత్సలు అందిస్తు న్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రామా జంనేయులు సంఘటనా స్థలికి చేరుకుని శవ పంచనామా నిర్వహించి, కేసు విచారణ చేపట్టారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ముంపుకు గురైన విజయవాడ నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటించారు.మోకాటి లోతు నీటిలో ఆయన కృష్ణలంక,ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతాల్లోను,కరకట్ట ప్రాంతాల్లోను పర్యటించారు.అక్కడి వరద బాధిత ప్రజలను ఆయన పరామర్శించారు.వారికి సహాయక చర్యలు అందుతున్నది లేని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.జగన్ ప్రభుత్వం కట్టిన రివాల్వింగ్ వాల్ వలన మంచి జరిగిందని ,వరద పోటు తమ ప్రాంతాలపై రాకుండా అడ్డుకుందని ఆయనకు పలువురు వివరించారు.వారికి సహాయక చర్యలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని మాజీ సీఎం జగన్ తెలిపారు. తమ పార్టీ పరంగా ప్రజలకు సేవలు అందుతాయని తెలిపారు.అందరికి మంచి జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వస్తామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలకు కడప వెళ్ళి తిరిగి వస్తూ మాజీ సీఎం జగన్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు

# వాడ వాడల్లో సంబరాలు: సామాజిక కార్యక్రమాలు

## పుణ్యక్షేత్రంలో డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మ సంబరాలు మిన్ను ముట్టాయి.కార్యకర్తల్లో నూతనోత్సహం చోటు చేసుకుంది. ఆయన జన్మదిన సందర్భంగా అన్నదానాలు, రక్తదానాలు,కేక్ కటింగ్‌లు నిర్వహించారు. జనసేన,బిజెపి,తెలుగుదేశం నాయకులు హాజరై సంబరాలను జరుపుకున్నారు.నియోజకవర్గం ఇన్‌చార్జి వినూత కోట ఉదయం నుంచి నియోజకవర్గంలో సుమారు 24 కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అదే పార్టీకి చెందిన ఉమ్మడి జిల్లా కార్యదర్శి చక్రధర్ సారథ్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్‌లు హాజరయ్యారు.పలు చోట్ల 'క్లీన్ అండ్ గ్రీన్'కార్యక్రమాల్లో భాగంగా వీధులను పరిశుభ్రం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటారు.

**జనసైనికుల్లో నూతనోత్సవాం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని తేరువీధి,కృష్ణారెడ్డి మండపం వద్ద నియోజకవర్గం వినూత కోట సారథ్యంలో జనసేన జెండా ఆవిష్కరణ జరిపారు.రామసేతు వంతెన వద్ద జెండాను ఎగురవేసి కేక్ కటింగ్ జరిపారు. పేదలకు అన్నదానం జరిపారు. తొట్టంబేడు మండలం పొయ్య గ్రామంలో జెండా ఆవిష్కరణ కేక్ కటింగ్ జరిపారు. శ్రీకాళహస్తి మండలంలోని ఎగువ వీధిలో జెండాఆవిష్కరణ గావించారు. అక్కడ అభిమానుల మధ్య కేక్ కటింగ్ జరిపి సంబరాలు నిర్వహించారు. రాచగున్నేరి పంచాయతీలోని కోళ్ళ పారం లోనూ, గ్రామంలో సామాజిక కార్యక్ర మాలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఏర్పేడు మండలంలోని ఏర్పేడు పంచాయతీ, పాపానాయుడుపేటలో నిర్వహించిన కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకుడు కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

**రక్తదానాలు:చెట్లు నాటే కార్యక్రమాలు:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు ప్రకృతికి ఉపయోగపడే కార్యక్రమాలను జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ,రోటరీ క్లబ్ నందు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో వందలాది మంది జనసైనికులు రక్తదానం జరిపారు. ఈ కార్యక్రమాల్లో కోట చంద్రబాబు,జనసైనికులు, వీర మహిళలు రక్తదానం జరిపారు. కాగా శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రి,తొట్టంబేడు మండలంలోని గురుకుల పాళెం,శ్రీకాళహస్తి మండలంలోని మిట్ట వీధి,ఏర్పేడు మండలంలోని మండల అభివృద్ధి కార్యక్రమాలు,రేణిగుంట మండలం విప్పమాను కండ్రిగ గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్లను నాటారు. కాగా రేణిగుంటలోని అభయక్షేత్రం దివ్యాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసారు.వారికి అల్పాహారం అందించారు.ఈ కార్యక్రమాల్లో జనసైనికులతో పాటు వీర మహిళలు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు, వారికి ధృవ పత్రాలు అందిస్తున్న ఇన్‌చార్జి వినూత

# 1000 కేజీల కేకుతో జనసేనాని పవన్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు,సెప్టెంబరు2 ప్రభాతవార్త -విద్య** నెల్లూరు జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు గుడి హరిరెడ్డి, పెనుమల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో నెల్లూరుజిల్లా గంగపట్నం గ్రామంలో జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 1000కేజీల(టన్ను) భారీ బరువున్న కేకున్‌కట్ చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా 500మందికి పైగా అభిమానులు స్వచందంగా పాల్గొన్ని రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పాల్గొని కేక్‌ను కట్‌చేశారు. రానున్న రోజుల్లో పవన్ అబిమానులు మిరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రూప్‌కుమార్‌యాదవ్, సన్నా రవీంద్రా రెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల రాకపోకలు బంద్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ఉధ్రుతి నేపథ్యంలో ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపేశారు. మరోవైపు బ్యారేజ్ గేట్లకు బోట్లు అడ్డుపడ్డాయి. ప్రజలు , వాహనాలతో అక్కడరదద్దీ వాతావరణం ఏర్పడింది. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. బ్యారేజి వద్ద 24.4 అడుగుల మేర నీటిమట్టం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధ్రుతికి కొట్టుకొని వచ్చిన నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డుపడ్డాయి. గేట్ల నుంచి విడుదల చేస్తున్న నీటికి అడ్డుగా మారడంతో నీరంతా నిలిచిపోయింది. ఈ నాలుగు బోట్లు తగలడంతో బ్యారేజీలో ఓ పిల్లర్ పాక్షికంగా దెబ్బతింది.

# విద్యార్థినిల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

### - లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం - బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్

### - రవాణా,యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 02,ప్రభాతవార్త:** విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిల పై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించారని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు.రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినుల పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి వర్యులు ప్రభుత్వం తరుఫున తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన ఇంతవరకు తమ దృష్టికి రాలేదని ఇలాంటి సంఘటనలు తరిగి పేనారావృతమైతే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు.లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్త ను లక్కిరెడ్డిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారని కఠినమైన చర్యలు పోలీసులు తీసుకుంటారని అన్నారు.ఆస్పత్రి సూపరిడెంట్,డాక్టర్ సులోచన,పద్మావతి, మదనమోహన్, ఆరిఫుల్ల, షఫీ నాయ క్, అమీర్, మల్లికార్జున, నసీరుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న భారతావని

## బిజెపినేత సాయి లోకేష్‌కుమార్

**చౌడేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో భారతదేశం అన్ని రంగాల్లోనూ పోటీ పడుతోందని రాజంపేట పార్లమెంటరీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్‌కుమార్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఐక్య రాజ్య సమితిలో భారతదేశాన్ని సామాజిక, ఆర్థిక, రక్షణ పరంగా శాశ్వత సభ్యత్వానికి పోటీ పడు తోందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి చేయూత నివ్వాలని కోరారు. బిజెపిని గ్రామీణ స్థాయి బలోపేతం చేయడానికి పాటు పడాలన్నారు. సభ్యత్వన మోదులో ముందుండాలని పిలుపునిచ్చారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e"-Procurement Tender Notice

VMRDA invites the following tender on "e" Procurement Platform

| Sl.No | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
| --- | --- | --- | --- |
| 1. | 07/2024-25/EE-VIII/VMRDA, dt.31.08.2024 | 16,29,078/- | 17-09-2024 - 3:30 PM |

For details logon to www.apeprocurement.gov.in

Sd/- Metropolitan Commissioner

VMRDA

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-జేన్ పోర్టర్

# ఆదుకోవాల్సిన తరుణమిది

మానవుడు సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ఇతర రంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వర్షాలు తెలుగు రాష్ట్రాలను చిగురుటాకులా వణికించాయి. ముఖ్యంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు ఆగకుండా ఏకధాటిగా కురిసిన వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకు అందకుండా ఈ వర్షాలు ఒక్కసారిగా జనజీవనంపై విరుచుకుపడ్డాయని చెప్పొచ్చు. తెలంగాణలో ఇరవైనాలుగు గంటల వ్యవధిలో ఎనిమిది ప్రాంతాల్లో ఏకంగా దాదాపు యాభై సెంటీమీటర్ల వరకు వర్షం కురిసి సరికొత్త రికార్డును సృష్టించింది. సాధారణంగా ఒక్కరోజులో ఇరవై సెంటీమీటర్లకుపైగా వానలు కురిస్తే కుంభవృష్టిగా పరిగణిస్తారు. కానీ ఎన్నో జిల్లాల్లోఅంతకుమించి కురిసిన వర్షాలతో వరదలు పోటెత్తి జనం విలవిల్లాడారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో పరిస్థితి క్లిష్టంగా మారింది. ఖమ్మం జిల్లాలో కాకరవాయిలో యాభైరెండు సెంటీమీటర్లకుపైగా అలాగే మహబూబాబాద్‌జిల్లా ఇనుగుర్తిలో నలభైఐదున్నర సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. అటు ఆంధ్రప్రదేశ్‌లోని బుడమేరు విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. ఒకపక్క కుంభవృష్టి, మరొక పక్క బుడమేరు పొంగి విరుచుకుపడడంతో విజయవాడ వాసులు విలవిల్లాడారు. దాదాపు మూడు లక్షల మందికిపైగా ముంపునకు గురై ఆహారం, తాగునీరు లేక అల్లాడుతున్నారు. వేలాది ఇళ్లు నీటమునగడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు కట్టుబట్టలతో బయటకు వచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ వరదలు సృష్టించిన బీభత్సంలో దాదాపు ఇరవై మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో పది మంది వరకు గల్లంతయినట్లు చెప్తున్నారు. భారీ వరదల కారణంగా భవిష్యత్ ఉన్న ఒక యువ సైంటిస్టుఅసువులు బాసింది. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించిన ఆ యువతి వ్యవసాయ విద్యలో పిహెచ్‌డి సాధించింది. ఆమె తండ్రితోపాటు ప్రయాణిస్తున్న కారు ఆకేరువాగులో కొట్టుకుపోయింది. ఎట్టకేలకు ఆమె మృతదేహం దొరికినా తండ్రి శవం కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలో తొమ్మిది గంటలపాటు సహాయం కోసం ఎదురుచూసిన ఒక కుటుంబం చివరకు వరద ఉధృతితో భార్యాభర్తలిద్దరూ కొట్టుకుపోగా వారి కుమారుడినిమాత్రం అధికార యంత్రాంగం రక్షించగలిగింది. రహదారులపై నీరు పొంగిపొర్లి ప్రవహించడంతో ట్రాఫిక్ అనేక ప్రాంతాల్లో స్తంభించిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు తదితర జాతీయ రహదారుల్లోవందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. మంగళవారం, బుధవారం వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు హెచ్చరికలు వెలువడడంతో ఇప్పటికే వరదలకు గురైన ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. జలదిగ్బంధంలో చిక్కుకుపోయి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సహాయం కోసం ఎదురుచూస్తున్నవారు ఎందరోఉన్నారు. వర్షాల దెబ్బకు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఎనభై రైళ్లుపూర్తిగా మరికొన్ని పాక్షికంగా రద్దయ్యాయి. గుక్కెడు మంచినీటి కోసంకూడా అలమటించాల్సిన దుర్భర పరిస్థితుల్లో వరద బాధితులు నరకం అనుభవిస్తున్నారు. వ్యవసాయరంగానికి భారీ నష్టం జరిగినట్లుఅంచనాలు వెలువడుతున్నాయి. వాయుగుండాలు, తుఫాన్లు, పెనుతుఫాన్ల వల్ల సాధారణంగా కోస్తా ప్రాంతాల్లో అపారనష్టం జరుగుతుందనే అంచనాలు ఉండేవి. కానీ ఇప్పుడు వచ్చింది తుఫాన్ కాదు. క్లౌడ్‌బస్టర్ కాదు. వాయుగుండంతో కలిసి రుతుపవనాలు చేసిన బీభత్సమేనంటున్నారు. ఈ విపత్తును ఎదుర్కొనేందుకు రాష్ట్రప్రభుత్వాలు శక్తి మేరకు కృషి చేశాయనే చెప్పొచ్చు. ఆ ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలతో ఆస్తినష్టాన్ని నివారించలేకపోయినా ప్రాణనష్టాన్ని నియంత్రించగలిగారు. ఇలాంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు ఎవరు అధికారంలోఉన్నా, బాధితులందరిని అన్నిరకాలుగా ఆదుకోవడం మానవ మాత్రులకు సాధ్యమయ్యేపనికాదు. అయితే రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సాధారణమైపోయాయి. ప్రతిపక్షంలో ఉన్నాంకాబట్టి విమర్శించడమే కర్తవ్యంగా భావించి ఆరోపణలు గుప్పించడం అనవాయితీగా మారిపోయింది. అలాగే అధికారంలో ఉన్నాం గనుక ప్రభుత్వం చేసే అన్నిపనులను అధికార పార్టీ సమర్థించుకోవడం పరిపాటిగా మారిపోయింది. నిజనిజాలు ఏమిటో ప్రజలకు తెలియకుండాపోవు. అన్ని సక్రమంగా సకాలంలో బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పడంలేదు. కానీ ఎంతవరకు ప్రభుత్వమే చేయగలుగుతుందే ఆలోచించాలి. గతంలో తోటి ప్రజలు కష్టాల్లో ఉంటే ఆదుకునేందుకు ప్రజలు స్వచ్ఛంద సంస్థలు, మరెన్నో ప్రజా సంఘాలు తమకు తాముగా ముందుకు వచ్చి చేతనైనంత సహాయం అందించేవారు. మేమున్నాం, అధైర్యపడకండి అంటూ బాసటగా నిలిచేవారు. రానురానుతగ్గిపోతున్నారు. రికార్డుల్లో మాత్రం స్వచ్ఛంద సేవాసంస్థలు అంతకంతకు పెరుగుతున్నా ఆచరణకు వచ్చేసరికి ఇలాంటి ఉపద్రవాల్లో బాధితులకు చేయూతను అందించడంలో వారిపాత్ర తగ్గుతుందేమోననిపిస్తున్నది. ఇలాంటి ఉపద్రవాలు ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు శక్తిమేరకు కృషి చేస్తున్నాయి. తాత్కాలిక సహాయం అందిస్తున్నాయి. కానీ కేంద్ర పాలకులు మాత్రం అవసరమైన రీతిలో ప్రజలకు చేయూతనివ్వడంలేదనే విమర్శ ఏనాటినుంచో ఉంది. ఈసారి ప్రధానమంత్రి తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఫోన్లో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. సహాయ, సహకారాలు ఏమేరకు కేంద్రం అందిస్తోందో వేచి చూడాలి. అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వాల్సిన తరుణమిది.

# కోర్టు తీర్పులపై వ్యాఖ్యలు అవాంఛనీయం

**నిజానికి సదరు కుంభకోణాల్లో నేరారోపణ అభియోగాలు మోపబడి అప్రూవర్లు మారిన వారు ఇచ్చిన సాక్ష్యాలు మినహావారు నేరంలో పాలుపంచుకున్నట్లు మరే ప్రాథమిక సాక్ష్యాధారాలు లేవంటూ సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి విచారణ ఖైదీలను నెలలూ, సంవత్సరాలుపాటు జైళ్లలో ఉంచడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా భావించక తప్పదనే భావనతో లిక్కర్ కుంభకోణంలో నిందితులుగా కొనసాగుతున్న వారికి బెయిల్ లభ్యమైంది. సదరు నిందితులు నేరం చేసినట్లు ఆధారాలే లేవనే కఠోరమైన సత్యాన్ని గంటకు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే గొప్పగొప్ప అడ్వకేట్లు వాదించినా రౌస్ ఎవెన్యూ కోర్టు, సిబిఐ ప్రత్యేక కోర్టు, హైకోర్టుల్లో రుజువు చేయలేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.**



డాక్టర్ నీలం సంపత్

అవినీతి విశ్వవ్యాప్తమైంది. అయితే అన్నిరకాల అవినీతులకు మూలం రాజకీయ అవినీతేననే నానుడి లోకవిదితమే. ఈ నేపథ్యంలో నేడు దేశంలో రాజకీయాలన్నీ ధనమే కేంద్ర బిందువుగా కొనసాగుతుండడం, అవి నూటికి నూరుపాళ్ల ఫక్తు వ్యాపార సంస్కృతిని సంతరించుకోవడం, అందులో భాగంగా లాభాల కోసం రాజకీయ క్రీడ కొనసాగుతుండడం సర్వసాధారణంగా మారుతోంది. ఆధునిక సామ్రాజ్యంలో కోట్ల రూపాయల సంపద కలిగిన కోటీశ్వరులే ఎన్నికల్లో గెలిచి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడం ఓ ఒరవడిగా మారుతోంది. దీనికి తాజా ఉదాహరణ మనదేశ పెద్దనిమిదవ లోక్‌సభకు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలకతీతంగా గెలిచిన మొత్తం పార్లమెంటు సభ్యుల్లో 93శాతం మంది కోటీశ్వరులే కావడం. ఈనేపథ్యంలో ఎన్నికల్లో గెలిచిన ప్రతి రాజకీయ నాయకుడూ తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత జరగబోయే ఎన్నికల్లో గెలవాలంటే ప్రస్తుతం గెలవడానికి ఖర్చు చేసిన డబ్బులకు వందరెట్లు డబ్బులను పోగు చేసుకోవాల్సిందే. ఈ రాజకీయ అవినీతి విషవలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రమాద వశాత్తు పడిపోవడం లేదు. అన్నీ తెలిసి ఉద్దేశపూర్వకంగానే రాజకీయాల్లో చేరుతున్న నేతలు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా రాబోయే ఎన్నికల్లో గెలుపుకోసం అవసరమయ్యే కోట్ల రూపాయల సంపదను పోగుచేసుకోవడానికి అనేక అడ్డదారులను తొక్కుతూ ఆర్థిక అవినీతికి పాల్పడక తప్పదనేది రాజకీయ విశ్లేషకుల నిశ్చితాభిప్రాయం. మనదేశానికి స్వాతంత్య్రం వచ్చి డెబ్బైఎనిమిది సంవత్సరాల కాలంలో ఎప్పుడో ఒకప్పుడు దాదాపు అన్ని రాజకీయ పార్టీల నేతలు వివిధ రకాలైన ఆర్థిక నేరాల్లో, రకరకాల కుంభకోణాల్లో చిక్కుకున్న వారేననే కఠోర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఈ స్కామ్‌ల పరంపరలో దేశాన్ని పాలించిన ప్రధాన మంత్రులతోపాటు అనేక మంది కేంద్ర మంత్రుల, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల, రాష్ట్రమంత్రుల పేర్లు సైతం చోటు చేసుకున్న వైనం బహిరంగ రహస్యమే. మెజార్టీ సందర్భాల్లో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల నేతలే కుంభకోణాలకు తెరతీస్తున్నారనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. అయితే అన్ని రకాలైన ఆర్థిక నేరాలకు మూలకారణం ప్రభుత్వ పాలనకు, ప్రభుత్వ విధానాల అమలుకు వెన్నెముకగా కొనసాగే అత్యున్నత స్థాయి కార్యనిర్వాహక వ్యవస్థ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగిపోతూ పాలక పక్షపార్టీల నేతలను ఆర్థిక నేరస్తులుగా మారి దేశ ప్రజల సంపదను దోచుకోవడానికి సహకరిస్తుందేమోననే భావన కలుగుతుంది. ఆది నుండి ఏ రాజకీయ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో కొలువుతీరినా ఆప్రభుత్వం పంజరంలో చిలకలా మారుతుందనే అప్రతిష్టను కొనసాగిస్తున్న సిబిఐతో పాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌లు ప్రభుత్వ ప్రోద్బలంతో గంపగుత్తగా ప్రతిపక్ష నేతలపైనే గురిపెడుతూ వారిపై ఆర్థిక నేరారోపణలతో అక్రమ కేసులు పెడుతూ వారిని జైళ్లకు తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం గమనార్హం. రాజ్యాంగసంస్థలుగా వ్యవహరిస్తూ స్వతంత్ర ప్రతిపత్తితో నేర పరిశోధన చేయాల్సిన అత్యున్నతస్థాయి విచారణ సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతుల్లో కీలుబొమ్మగా మారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలతో పుంఖానుపుంఖాలుగా కేసులు పెడుతున్న వైనాన్ని గణాంకాలే స్పష్టం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వీటికి కొనసాగింపుగా మీడియాలో పతాక శీర్షికలతో, ఎలక్ట్రానిక్ మీడియా ఛానెళ్లలో బ్రేకింగ్ న్యూస్‌తో ఊదరగొడుతూ సోషల్ మీడియా సైన్యంతో, వాట్సాప్ యూనివర్సిటీల తోడ్పాటుతో గోబెల్స్ ప్రచారానికి ఒడిగడుతూ ప్రజల దృష్టిని మరలించడం ద్వారా ఎన్నికల సమరంలో తాత్కాలిక రాజకీయ లబ్ధిని పొందగలుగుతుండడం గమనార్హం. నిజానికి కాల గమనంలో సదరు విచారణ సంస్థలు ప్రతిపక్ష పార్టీల నేత




లపై పెట్టినకేసుల్లో తొంభై శాతం కేసులు న్యాయస్థానాలలో ఎలాంటి ఆధారాలు లేని కేసులుగా వీగిపోతున్న నేపథ్యంలో అధికార పార్టీలు విపక్షాలపై రాజకీయ కక్షతో పెట్టిన అక్రమ కేసులనే సత్యం న్యాయస్థానాల తీర్పులద్వారా రుజువవుతోంది. సమీప గతంలోకి తొంగి చూసినప్పుడు 2003లో వెలుగులోకివచ్చిన మాయావతి తాజ్ కారిడార్ కుంభకోణం, 2007లో మూలాయం సింగ్ యాదవ్ డి.ఏ కుంభకోణం, 2010లోఅశోక్ చౌహాన్ ఆదర్శ హౌసింగ్‌కుంభకోణం, 2011లో కనిమొళిపై మోపబడిన 2జి స్పెక్ట్రమ్ స్కామ్, 2013లో సోనియాగాంధీ, ఇతరులపై మోపబడిన ఆగస్టా వెస్ట్ లాండ్ హెలికాప్టర్ల కుంభకోణం, 2014లో సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్‌వాద్రాపై మోపబడిన భూకుంభకోణం, 2015లో సోనియా, రాహుల్ తదితరులపై మోపబడిన నేషనల్ హెరాల్డ్ స్కామ్‌లన్నీ ఎలాంటి ప్రాథమిక సాక్ష్యాధారాలు లేకుండా సదరు రాజకీయ నేతలపై దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నేరపరిశోధనా సంస్థలుగా పేరుగాంచిన సిబిఐ,ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తదితరరాజ్యాంగ సంస్థలచే కేసులునమోదు చేయబడి సుదీర్ఘ న్యాయ విచారణ తర్వాత నిరాధార ఆరోపణలతో నమోదు చేయబడిన కేసులేనని కొట్టి వేయబడడం గమనార్హం. ఈ క్రమంలో ఇ.డి కేసుల నమోదు ఒరవడిని పరిశీలించినప్పుడు 2005 నుండి 2014వరకు మధ్య పదేళ్లకాలంలో ఆనాటి యూపిఏ ప్రభుత్వంలో ఇ.డి కేవలం 112 మందిపై అభియోగాలు మోపినప్పటికీ న్యాయవిచారణలో ఒక్కరిని కూడా దోషులుగా రుజువు చేయలేకపోవడం గమనార్హం. తదనంతరం 2014నుండి 2022వరకు తొమ్మిదేళ్ల కాలంలో యన్.డి.ఏ ప్రభుత్వంలో ఇ.డి 3010మందిపై నేర అభియోగాలు మోపగా అందులో కేవలం 23మందికి శిక్ష పడటం జరిగింది. గంపగుత్తగా గత పదిసంవత్సరాల కాలంలో ఇ.డి 5000ల మందిపై ఆర్థికనేరాల అభియోగాలు మోపగా అందులో 40 మందికి మాత్రమే శిక్షలు విధించబడిన వైనాన్ని పరిశీలించినప్పుడు సదరు దర్యాప్తుసంస్థ స్వతంత్ర ప్రతిపత్తితోనే విచారణ కొనసాగిస్తుందా? లేదా రాజకీయ ఒత్తిళ్లతోనే విచారణ జరుపుతుందా? అనే అనుమానాలు తలెత్తక తప్పడంలేదు. నిన్నటికి నిన్న భారత సర్వోన్నత న్యాయస్థానంలో ఇ.డి నమోదు చేసిన ఓ కేసువిచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల త్రిసభ్య ధర్మాసనం నిందితులపై ఇ.డి చేస్తున్న నేరారోపణలను, అభియోగాలను, ప్రామాణిక సాక్ష్యాలతో రుజువుచేయడంలో వైఫల్యం చెందుతున్న నేపథ్యంలో సదరు కుంభకోణాలన్నీ నిజంగానే జరిగినవా?లేదా కుట్రపూరితంగా, కృత్రిమంగా సృష్టించబడుతున్నవా? అనే సందేహాలు తలెత్తకమానవు. దేశరాజధాని ఢిల్లీలో పాలనలో కొనసాగుతూ బిజెపికి రాజకీయ ప్రత్యర్థిగా మారిప్రాంతీయ పార్టీ ఆప్‌సౌత్ గ్రూప్ సహకారంతో లిక్కర్ కుంభకోణానికి తెరదీసిందని ఇ.డి ఆరోపించింది. అందులో అత్యంతకీలకమైన వ్యక్తిగా ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసింది. ఈ లిక్కర్ కుంభ కోణంలో మరో ప్రాంతీయపార్టీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి తోపాటు భా.రా.స ఎమ్మెల్సీని కూడా అరెస్ట్‌చేయడం గమనార్హం. సదరు కుంభకోణంలోఆరోపణలను ఎదుర్కొంటున్న ముద్దాయిలు అప్రూవర్లుగా మారుతూ ఇస్తున్న సాక్ష్యాల ఆధారంగా సాక్షాత్తూ ఆప్ అధినేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌తో సహా ఇతర మంత్రులను అరెస్ట్ చేసి జైలులో పెట్టిన తర్వాత ఇ.డి తన దర్యాప్తును పూర్తి చేసి అభియోగపత్రాన్ని దాఖలు చేసిన తర్వాత కూడా సాక్ష్యాలను తారుమారు చేస్తారనేనెపంతో ముద్దాయిలకు కనీసం బెయిల్ రాకుండా అడ్డుపడిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో ఇడివాదనలను తోసి రాజంటూ సుదీర్ఘ కాలం పాటు నేరారోపణ మోపబడిన వ్యక్తులను జ్యుడిషల్ కస్టడీ రూపంలో జైలులో ఉంచడం వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాకుండా అభియోగాలు రుజువు కాకుండానే శిక్షించడంగా భావించాల్సి న వస్తుంది. నిజానికి సదరు కుంభకోణాల్లో నేరారోపణ అభియోగాలు మోపబడి అప్రూవర్లు మారిన వారు ఇచ్చిన సాక్ష్యాలు మినహా వారు నేరంలో పాలుపంచుకున్నట్లు మరే ప్రాథమిక సాక్ష్యాధారాలు లేవంటూ సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి విచారణ ఖైదీలను నెలలూ, సంవత్సరాలుపాటు జైళ్లలో ఉంచడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా భావించక తప్పదనే భావనతో లిక్కర్ కుంభకోణంలో నిందితులుగా కొనసాగుతున్న వారికి బెయిల్ లభ్యమైంది. సదరు నిందితులు నేరం చేసినట్లు ఆధారాలే లేవనే కఠోరమైన సత్యాన్ని గంటకు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే గొప్పగొప్ప అడ్వకేట్లు వాదించినా రౌస్ ఎవెన్యూ కోర్టు, సిబిఐ ప్రత్యేక కోర్టు, హైకోర్టుల్లో రుజువు చేయలేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. •

> తక్కువ తెలుసుకోవడం ఎక్కువ అర్థం చేసుకోవడం మనకు చాలా అవసరం.
>
> మహాత్మాగాంధీ



> నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.
>
> రామకృష్ణ పరమహంస



# ప్రజావాక్కు



## లడ్డూల కోతలా?

**తిరుపతి** అంటే లడ్డూ ప్రసాదం. లడ్డూ అంటే తిరుపతి. అనంతగా భక్తులకు ప్రియమైనది తిరుపతి లడ్డు. స్వామి వారి ప్రసాదాన్ని, బంధుమిత్రులకు పంచడం ఆనవాయితీ. అటువంటి తరుణంలో భక్తులకు కేటాయించిన లడ్లకు కోతలు పెట్టడం సరైన పద్ధతి కాదు. లడ్డూ బ్లాక్ మార్కెటర్ను నివారించే ప్రయత్నంలో భాగంగా భక్తులకు లడ్డులను తగ్గించడం భావ్యంకాదు. ఇది ముమ్మాటికీ భక్తుల సెంటిమెంట్స్‌నీ భక్తులను నిరాశపరచడమే. కావున ఇకనైనాటిటిడిఅధికారులు లడ్డూలపైఆకాంక్షల్ని తొలగించాలి.

-శ్రేష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

**రాష్ట్ర ప్రభుత్వం** ఇస్తున్న సామాజిక పెన్షన్ల మొత్తాన్ని 'నేటి అధికారపక్షం పెంచి ఇస్తూండటం సంతోషకరం. ఇది ఎంతో మంది వృద్ధులకు చాలా ఉపయుక్తంగా ఉంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి, పేదవర్గాల ప్రజల్లో మందులు, ఇతర అవసరాలకు పిల్లలపై ఆధారపడి ఉండే ఇబ్బంది తగ్గింది. అలాగే పిల్లలు కూడా తమ తల్లి లేక తండ్రుల విషయంలో పడే ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన కొంతవరకూ తగ్గించాయి. ఈ పెంచిన పెన్షన్లు అయితే ఒకటో తారీఖు లేదా రెండో తారీఖుకల్లా పెన్షన్లు తీసుకోవాలి. లేదంటే తరువాత ఇవ్వరు. అనే నిబంధనతో ఇబ్బందులు కలుగుతున్నాయి. రెండో తారీఖు కల్లా పెన్షన్ తీసుకోలేకపోతే పెన్షన్లు నిలిపివేస్తారనే ప్రచారం భయపెడుతోంది.

-వీరుభొట్ల పేరయ్య శాస్త్రి, విజయవాడ

## కడుపు తరుక్కుపోతుంది

**విద్యాసంస్థల్లో** జరుగుతున్న పలు సంఘటనలతో కడుపు తరుక్కుపోతుంది. నూజివీడు ట్రిపుల్ ఐటి కళాశాలలో అపరిశుభ్రత, నాసిరకం ఆహారం కారణంగా వందలాది విద్యార్థులు వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి జ్వరంతో ఆస్పత్రుల బాటపట్టడం, ఇటువంటి కారణాలతోనే ఏలేశ్వరం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులను కూడా వైద్యశాలలో చేర్పించాల్సి రావడంకలిచివేస్తుంది. ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. విధి లేని పరిస్థితుల్లో బడిలో భోజనం చేస్తున్నారు. అన్నివిద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చూడడం ప్రభుత్వ బాధ్యత.

-చల్లా ఉమాదేవి, కలువాయి, నెల్లూరుజిల్లా

## మట్టి గణపతులను పూజించాలి

**గణేష్** ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రజలందరు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత వరకు మట్టి వినాయకులను పూజించాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేయాలి. పర్యావరణ ప్రేమికులు స్వచ్ఛంద సంస్థల వారు అక్కడక్కడ మట్టి గణపతులను పంచుతున్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకుని ప్రజలందరు మట్టి విగ్రహాలను పూజించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## వర్షాలతో అతలాకుతలమవుతున్న నగరాలు

**అత్యధికంగా** కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతున్న నదులు, వాగులు, వంకలు వల్ల రెండు తెలుగురాష్ట్రాలు అతలాకుతలం అయిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరం అధిక వానల వల్ల పల్లపు ప్రాంతాల్లో నివాసాలు ఉన్నవారి ఇండ్లలోకి వరదనీరే కాక నీటిలో కొట్టుకు వచ్చేపాములు ఇతర విషపురుగులు ప్రవేశించి ఎక్కడో మూలకు చేరి కనబడకుండా భయాన్ని కలుగచేస్తున్నాయి. ప్రభుత్వం హైడ్రా మీద పెడుతున్న అమిత శ్రద్ధ డ్రైనేజీ మీదకు కూడా మళ్లిస్తే బాగుంటుంది. వర్షం కురిసిన తరువాత క్షణాలలో డ్రైనేజీ పైపుల ద్వారా నీరు సురక్షిత ప్రాంతాలకుతరలించే విధంగా ఏర్పాటుచేయాలి. మరొక ముఖ్య విషయమేమిటంటే ట్రాఫిక్ సమస్య. పది కిలోమీటర్ల దూరానికి కారులో గంటన్నర టైమ్ పడుతోంది. ఈ రెండు ప్రధాన సమస్యల మీద స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి.

-ఎస్.రామలక్ష్మి, సికింద్రాబాదు

## నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచాలి

నిజానికి తెలంగాణ ఆర్థిక సంస్కరణలు మూలంగా చాలా వరకు నష్టపోయింది వ్యవసాయ రంగం తీరుతెన్నులు చూస్తే నిజాం కాలం నాటికే తెలంగాణలో 65వేల చెరువుల ద్వారా 250 నుండి 300 టిఎంసిల నీరు లభిస్తున్నాయి. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందో అర్థంఅవుతుంది. ఒక్క కరీంనగర్, ఖమ్మం, వరంగల్ బెల్ట్‌లోనే 65 శాతం చెరువులు ఉన్నాయి. దానికి వైవిధ్యంగా కాలువల ద్వారా కావొచ్చు, చెరువుల ద్వారా నీటిపారుదల కలిగిన భూమి మెదక్ రంగారెడ్డి జిల్లాల్లో ఒక శాతం మాత్రమే ఉంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మరింత దూరమవుతున్న విదేశీ విద్య

ఐ.ప్రసాదరావు

సహజంగా మనదేశంలో చాలా మందికి విదేశాల్లో చదవాలని, అక్కడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని, స్థిరపడిపోవాలని ఆకాంక్ష గత దశాబ్దాల కాలంగా కొనసాగుతున్నది. గతంలో ధనికులు భూస్వాములు సమాజంలో అగ్రభాగాన ఉన్నవారు మాత్రమే విదేశాలకు వెళ్లి చదివేవారు. అయితే 1990 దశకం నుంచి సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేయడం, ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంకులు కాలక్రమేణా దేశంలో అన్ని ప్రాంతాల్లో విస్తరించి ప్రజలకు అందుబాటులోకి రావడంతో సమాజంలో ముఖ్యంగా సామాన్య కుటుంబ సభ్యులు అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ విదేశాలకు వెళ్లి చదవడానికి క్యూ కడుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వాలు, బ్యాంకులు ఆర్థిక సహకారం అందించడం, మధ్యతరగతి ప్రజలు వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల్లో ఉపాధి సాధించి తమ పిల్లల భవిష్యత్తుకోసం ముఖ్యంగా విద్యకోసం శ్రమిస్తూ ఇతర దేశాలకు పంపడానికి ముందుకు రావడంతో ముఖ్యంగా గత 2023లో సుమారు 13లక్షల మంది, ఈ 2024లో 13.25 లక్షల మంది విద్యార్థులు విదేశీ చదువుల కోసం వెళ్లడం జరిగింది. ఈవిదేశీ చదువులకు ముఖ్యంగా కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలకు అత్యధికంగా వెళ్లుట జరుగుతుంది. దీంతో ఇటీవల కాలంలో ఆయా దేశాల్లో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయా దేశాలు ఇతర దేశాల నుంచి తమ తమ దేశాలకు వస్తున్న విద్యార్థుల రాకను కట్టడి చేయడానికి నూతన కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. దీంతో భారతీయ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా కెనడా, ఆస్ట్రేలియా అమెరికావంటి దేశాలు వీసా నిబంధనలు కఠినతరం చేస్తున్నారు. మినిమం బ్యాంకు బ్యాలెన్సు 16లక్షల రూపాయలపైబడి ఉండాలని నిర్దేశిస్తున్నాయి. ఇక బ్రిటన్ వంటి దేశాల్లో ఇండ్లకొరత వెంటాడుతున్నది. పి.జి కోర్సులు ప్రవేశానికి మెకాళ్ల అడ్డుపెడుతున్నాయి. ఇంటర్న్‌షిప్, ఖాళీ సమయాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుండటంతో చాలా ఇక్కట్లుపడుతున్నారు. చాలా శ్రమించి, బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని విదేశీ చదువుకు వెళ్లిన విద్యార్థులు తమ లోన్‌తిరిగి కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. అక్కడ ఉండలేక, ఇక్కడికి రాలేక త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మనం ప్రభుత్వాలు కూడా ఆయా దేశాల ప్రభుత్వాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలి. అదే సందర్భంలో మన దేశంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి. విద్యారంగంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. రిసెర్చ్‌అండ్ డెవలప్‌మెంట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. పరిశ్రమలు ఏర్పాటుచేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు కూడా విదేశీమోజు తగ్గించుకోవాలి. ప్రాంతీయ అసమానతల కారణంగానే ఇటీవల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన విషయం మరువరాదు. ఇదేపరిస్థితి దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ ప్రాంతీయ అసమానతలు, వివక్షతలు ఏర్పడి వివిధ సమస్యలకు కారణం అవుతుందని ఇకనైనా గ్రహించాలి. అందుచేతనే అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. ముఖ్యంగా మనదేశంలో ప్రభుత్వాలు అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం సమానంగా అందించాలి. సేవా, ఫార్మా, మౌలిక సదుపాయాలు మరింతవిస్తరించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయాప్రాంతాల ప్రజల అవసరతలకు అనుగుణంగా విద్య, వైద్యం ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే ఇటు కుటుంబీకులు, అటు దేశంసుస్థిర అభివృద్ధి సాధిస్తుందని గ్రహించాలి. కేవలం ఉచిత పథకాలు, రాయితీలు, సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు ఏమాత్రం శాశ్వత భద్రత చేకూర్చలేవు అని ఇకనైనా గ్రహించాలి. •

# ప్రపంచాన్ని మార్చేది డిజిటల్ సాంకేతికతే!

డి.జె మోహన రావు

డిజిటలైజేషన్ మన ప్రపంచాన్ని మారుస్తోంది. స్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి అపూర్వమైన అవకాశాలను అందిస్తోంది. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. వీటి సాధన కోసం 2030 గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి డిజిటల్ ఆవిష్కరణలో యువకుల పాత్ర చాలా అవసరం. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. యువత కొత్త సాంకేతికతలను స్వీకరించడంలో, ఆవిష్కరింపచేయడంలో ముందంజలో ఉంటారు. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ట్రెండ్‌లను రూపొందించే వినియోగదారులు, డెవలపర్‌లగా అతిపెద్ద జనాభాను ఏర్పరుస్తారు. మొబైల్ పరికరాలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వంటి సాంకేతికతలు, కృత్రిమేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలకపాత్ర పోషిస్తాయి. కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలకపాత్ర పోషిస్తాయి. 2030గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతిక పరివర్తన శక్తినిపెంచడంలో యువత ముఖ్యమైన జనాభా సమూహం. ప్రపంచవ్యాప్తంగా 2022లో 15 నుండి 24 యేళ్ల మధ్య వయస్సున్న వారిలో 75శాతం మంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. తరాల అంతరం తగ్గుతుందనే పాయింట్లుగా ఉంది. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో ఈ వయస్సు ఉన్న వ్యక్తులు పెద్దవారు లేదా అంతకంటే తక్కువ వయస్సుగల వ్యక్తుల కంటే ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. సాపేక్షపరంగా అతిపెద్ద అంతరం తక్కువ ఆదాయం ఆర్థిక వ్యవస్థలలో గమనించబడింది. ఇక్కడ 39 శాతం మంది యువకులు ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నారు. మిగిలిన జనాభాలో 23శాతం మాత్రమే ఉన్నారు. ఇతర వయోవర్గాల కంటే ఎక్కువ రేటుతో, డిజిటల్ స్వీకరణ ఆవిష్కరణలో యువత అగ్రగామిగా ఉన్నారు. ఐక్యరాజ్యసమితి వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ డేటా ప్రకారం భూమిపై 808 కోట్ల మంది నివసిస్తున్నారు. గత సంవత్సరం నుండి ప్రపంచ జనాభా 7.4 కోట్లు పెరిగింది.



ఇది సంవత్సరానికి 0.9 శాతం వృద్ధికి సమానం. 2024 ప్రారంభంలో మొబైల్ ఫోన్ వినియోగదారుల సంఖ్య 561 కోట్లకు చేరుకుంది. జిఎస్‌ఎమ్‌ఎ ఇంటెలిజెన్స్ నుండి వచ్చిన తాజా డేటా ఇప్పుడు ప్రపంచ మొత్తం జనాభాలో 69.4 శాతం మంది మొబైల్ పరికరాన్ని ఉపయోగిస్తున్నారని వెల్లడిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 13.8కోట్లు గతయేడాది కంటే పెరిగారు. ఇప్పుడు భూమిపై ఉన్న మొత్తం వ్యక్తులలో 66శాతం కంటే ఎక్కువమంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. తాజా డేటాతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం వినియోగదారుల సంఖ్య 535కోట్లగా ఉంది. ఇంటర్నెట్ వినియోగదారులు గత 12నెలల్లో 1.8శాతం పెరిగారు. 2023 ప్రారంభం నుండి 9.7కోట్ల కొత్త వినియోగదారులు చేరారు. కెపియోస్ విశ్లేషణ ప్రకారం క్రియాశీల సోషల్ మీడియా వినియోగదారు గుర్తింపులు 500 కోట్ల మార్కును అధిగమించాయి. తాజా వినియోగదారుల సంఖ్య ప్రపంచ జనాభాలో62.3 శాతానికి సమానం. అయినప్పటికీ అసమానతలు కొనసాగుతున్నాయి. ప్రత్యేకించి తక్కువ ఆదాయ దేశాలలో యువతుల మధ్య మగవారితో పోలిస్తే తరచుగా ఇంటర్నెట్, డిజిటల్ నైపుణ్యాలకు తక్కువ అందుబాటులో ఉంది. రాజకీయ సంక్షోభం, ఆర్థిక మందగమనం, పెరుగుతున్న అసమానతలు, అధ్వాన్నంగా పర్యావరణ సంక్షోభం ఎందుర్కొంటున్న ప్రపంచంలో 2030నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం ప్రపంచవ్యాప్తంగా ప్రమాదంలోఉంది. పెరుగుతున్న సంఘర్షణలతో కూడిన వాతావరణ మార్పుల పెరుగుతున్న ప్రభావాలు, స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో పురోగతిని తిప్పికొట్టగల భయంకరమైన పోకడలకు దోహదం చేస్తున్నాయి. ఆశ్చర్యకరంగా 72 దేశాలలో 30.9కోట్ల మంది ప్రజలు దీర్ఘకాలిక ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే 220 కోట్ల మందికి సురక్షితమైన నీరు అందుబాటులో లేదు. మే 2024లో బలవంతపు స్థానభ్రంశం 120 మిలియన్లకు పెరిగిందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. పేదరికాన్ని నిర్మూలించడానికి, ఆకలిని అంతం చేయడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, శాంతియుత, సమ్మిళిత సమాజాలను ప్రోత్సహించడానికి ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఇప్పుడు చర్య తీసుకోవాలి. సంఘర్షణలు, వాతావరణ మార్పుల నుండి పేదరికం, ఆకలికి అత్యంత తీవ్రమైన అంతరాయాలను నివారించడానికి గతంలో కంటే ఇప్పుడు వేగవంతమైన చర్య అవసరం. పరస్పర సంఘీభావం అంతర్జాతీయ సహకారానికి మన నిబద్ధతను పునరుద్ధరించు కోవాలి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను కొనుగొనడానికి ప్రభుత్వాలు ,ప్రైవేట్ రంగం, పౌర సమాజం కలిసి పనిచేయాలి. •

# షేక్ హసీనాను భారత్ అప్పగిస్తుందా, లేదా?

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం సూటిప్రశ్న



**ఢాకా, సెప్టెంబరు 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తం చేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయమై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించారు. 'మా న్యాయవ్యవస్థ తలుచుకుంటే ఆమెను ఎలాగైనా తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. మనకు భారత్‌తో వివిధ ఒప్పందాలు, చట్టపరమైన ప్రక్రియలు ఉన్నాయి' అని ఆయన పేర్కొన్నారు. హసీనా భారత్‌లో ఎక్కడ తలదాచుకున్నారనే విషయం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి తెలుసా అని మీడియా ప్రశ్నించడంతో 'ఆ విషయం భారత్‌ను అడగండి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హసీనా ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆమె దేశం వదిలి పారిపోయి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే బంగ్లాదేశ్ హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసింది.

భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బిఎన్‌పి (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బిఎన్‌పి కోరుకుంటోందనా ఆయన తెలిపారు.

హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాన షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతోపాటు మాజీ మంత్రులు, అనుచరులపై పోలీసులు 31 కేసులో నమోదు చేశారు. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణహోమానికి సంబంధించి ఏడు కేసులతో పాటు బిఎన్‌పి పార్టీ ఊరేగింపు సమయంలో చోటుచేసుకున్న ఘర్షణల్లో ఆమెపై దాడి కేసు నమోదయ్యింది.

# ఒక్కడే 41 మంది పోలీసులను గాయపర్చాడా?



## బెంగాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** పశ్చిమబంగా ఛాత్ర సమాజ్ నాయకుడి బెయిల్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై అత్యున్నత న్యాయస్థానం పదవి విరిచింది. ఆందోళనలకు సంబంధించి కేవలం ఒకే వ్యక్తిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఛాత్రసమాజ్ ఆగస్టు 27న చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. 'నబన్నా అభియాన్' పేరుతో ర్యాలీ చేపట్టిన ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. బాష్పవాయువు ప్రయోగించడం, లాఠీఛార్జ్ చేయడంతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో నిరసనకారులు, పలువురు పోలీసులు గాయపడ్డారు. ఈ క్రమంలోనే ఛాత్ర సమాజ్ నిర్వాహకుల్లో ఒకరైన సయన్ లాహిరిని అదేరోజు రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆయన తల్లి కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా.. గత వారం ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దీనిపై బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వానికి ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించింది. 'ఎంతో మంది ఆందోళనలు చేస్తే.. కేవలం ఈ వ్యక్తినే ఎందుకు అరెస్టు చేశారు?' అని ప్రశ్నించింది. దీనికి ప్రభుత్వం బదులిస్తూ.. ర్యాలీకి పిలుపునిచ్చిన వారిలో లాహిరి ఒకరని, నాడు జరిగిన ఘర్షణల కారణంగా 41 మంది పోలీసులు గాయపడ్డారని తెలిపింది. దీంతో ధర్మాసనం స్పందిస్తూ.. 'అంటే ఈ ఒక్క వ్యక్తే 41మందిని గాయపర్చారని మీరు చెబుతున్నారా?' అని ఆగ్రహించింది.

ఈ పిటిషన్‌ను విచారణ అర్హతలేదంటూ కొట్టివేసింది. కోల్‌కత్తా లో ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటుచేసుకున్న ఈ హత్యాచార ఘటనపై బెంగాల్‌లో గత కొన్ని రోజులుగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆందోళనలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవ డంపై ఇటీవల సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న వారిపై అధికారం ప్రదర్శించాలనుకోవద్దని మమతా బెనర్జీ సర్కారును హెచ్చరించింది.

# మాజీ కార్పొరేటర్ హత్యలో బావలు, సోదరీమణులదే పాత్ర

### పుణే అండేకర్ హత్య కేసును తేల్చిన పోలీసులు

**పుణే, సెప్టెంబరు 2:** పూణె మాజీ కార్పొరేటర్ వన్‌రాజ్ అండేకర్ హత్య కేసులో ఆతని సోదరీ మణులు, వారి భర్తలతో ఉన్న వివాదమే కారణమని పోలీసులు నిగ్గుతేల్చారు. అండేకర్ సోదరీ మణులు సంజీవని, కళ్యాణిలు వారి బావలు జయంత్, గణేష్‌లను అరెస్టుచేసిన పోలీసులు విచారణచేసారు. అండేకర్ తండ్రి బండు అండేకర్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా ఉన్న కాలంలో వారి సొంతషాపుపైనే ఆనరకమణల నిరోధక చర్యలకు ఆదేశించారు. దీనితో వారి కుటుంబసభ్యులమధ్యనే వివాదం నడిచింది. అంతకు కొన్ని గంటల తర్వాతే



బైక్‌లపై వచ్చిన మనుషులు కత్తులు కొడవళ్లు, ఇతర మారణాయుధాలతోఅ ండేకర్‌పై దాడిచేసి హత్యకు పాల్పడినట్లు పోలీసులు ఆధారాలు తేల్చారు. నలుగురు నిందితులను అరెస్టు చేసామని, వీరంతాకూడా బాధితుడి సోదరీ మణులు, బావలేనని ఎఫ్‌ఐఆర్‌లో మొత్తం పది మంది నిందితులున్నారని పోలీసులు తెలిపారు. మరో ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులని కూడా తేల్చారు. మిగిలినవారిని పట్టుకునేందుకు తమ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ఈ సంఘటన కేవలం స్థిరాస్థి వివాదానికి సంబంధించినదని గుర్తించినట్లు పోలీస్ జాయింట్ కమిషనర్ రంజన్ కుమార్‌శర్మ తెలిపారు. రెండువైపులా తీవ్ర స్థాయిలో వాగ్వాదాలు నడిచాయని ఇది కుటుంబసంబంధమైన అంశం కావడంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పం పించినట్లు తెలిపారు. ఈ సంఘటన రాత్రిపూట జరిగిందని, ఆస్థితగాదాయేనని తేలితే అందుకు సంబంధించిన చర్యలు కూడా ఉంటాయన్నారు. ఎఫ్‌ఐఆర్‌లో కుటుంబసభ్యులు వారి సోదరీ మణులు వాణ్ణి చంపేయండి అని గట్టిగా అరుస్తు న్నట్లు కూడా ఫిరానయదులున్నాయని ఆ సంఘటనపైనా దర్యాప్తు చేస్తామన్నారు. పూణెలోని నానాపేట్ ప్రాంతంలో గతరాత్రి జరిగింది. ఈసంఘటన మొత్తం సిసిటివి కేమేరాలో బంధించారు. కనీసం 12మంది ఆరు టూవీ లర్లపై అక్కడకు వచ్చి మారణాయుధాలతో ఉన్నారని, అండేకర్ ఆసమయంలో ఒక్కరే ఉన్నారన్నారు. అండేకర్‌పై ఐదురౌండ్లు కాల్పు లుజరిపారని, పదునైన పొడవాటి కత్తులతో దాడిచేసారని కెఇఎం ఆసుపత్రికి వచ్చేసరికే ఆతడు చనిపోయినట్లు నిర్ధారించారని జాయింట్ కమిషనర్ చెప్పారు. ఈ హత్యకేసును పూణె క్రైమ్‌బ్రాంచ్ దర్యాప్తు చేస్తోంది. ఎన్సీపీలో అజిత్‌పవార్ వర్గంలో కొనసాగుతున్నట్లు తేలింది.

# జెజెపి మాజీ మంత్రి సహా ముగ్గురు ఎమ్మెల్యేలు బిజెపిలో చేరిక

**చండీగఢ్, సెప్టెంబరు 2:** జన్‌నాయక్ జనతాపార్టీ నాయకుడు దేవేందర్‌సింగ్ బబ్లీతోసహా ముగ్గురు హర్యానా ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకోసం సిద్ధం అవుతున్న రాజకీయ పార్టీల్లో నాయకుల చేరికలు, నిష్క్రమణలు పెరిగిపోతున్నాయి. ఈసారి ఎన్నికల్లో కూడా అధికారంలోని బిజెపి మరోసారి తన పట్టును నిరూపించుకోవాలనిచూస్తోంది. ఇపుడు కొత్తగాచేరిన ముగ్గురు నాయకులు కూడా జాట్‌కులస్తులు కావడం గమనార్హం. దుష్యంత్ చౌతాలా జెజెపితో బ్రేకప్ అయిన తర్వాత బిజెపి సింగిల్‌గానే ఈ సామాజికవర్గ ఓటర్లను కూడా చేర్చుకునేందుకు సిద్ధం అవుతోంది. అందుకోసమే ఇపుడు జాట్‌లకు పట్టున్న ప్రాంతాల్లోనే తన సత్తాను నిరూపించుకోవాలనిచూస్తోంది. తోహానా నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న దేవేందర్‌సింగ్ బబ్లీ మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేసారు.



ఖట్టర్ ప్రభుత్వంలో జెజెపి నుంచి రెండో మంత్రిగా కొనసాగారు. మరొకరు జెజెపి చీఫ్ దుష్యంత్ సింగ్ చౌతాలా ఇద్దరే ఉన్నారు. అయితే బబ్లీకి టికెట్ ఇచ్చి ఆ సామాజికవర్గం ఓట్లను మరింతగా రాబట్టేందుకు యోచిస్తోంది. అందుకోసమే మరిన్ని ఫిరాయింపులను కూడా బబ్లీద్వారానే ప్రోత్సహిస్తోంది. అయితే ముందు బబ్లీ కాంగ్రెస్‌లో చేరాలని భావించారు. అయితే రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆయనకు తోహానా టికెట్‌పై ధీమాగా ఇవ్వలేకపోయింది. అనేక మంది నాయకులు కూడా ఈ సీటుపై కన్నేయడంతో బబ్లీ తన ప్రతిపాదనను మానుకున్నారు. మరో ఇద్దరు నాయకులు సునీల్ సాంగ్వాన్ హర్యానా మాజీ మంత్రి సత్పాల్ సాంగ్వాన్ కుమారుడే. మరొక నాయకుడు సంజయ్ కబ్లానాకూడా బిజెపిలో చేరారు. బిజెపి ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ సమక్షంలోనే వీరు ముగ్గురూ బిజెపి తీర్థం తీసుకున్నారు. త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్‌దేబ్, హర్యానా బిజెపి అధ్యక్షుడు మనోహర్‌లాల్ బడోలి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివృద్ధికోసమే తాను బిజెపిలో చేరుతున్నాన,ఇ మూడోపర్యాయం కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని హర్యానాలో బిజెపికి ఆదరణ పెరిగిందని ఆయన అన్నారు. ఈ ఫిరాయింపుతో ఇపుడు జెజెపిలో కేవలం ముగ్గురే ముగ్గురు మిగిలారు. ఒకరు దుష్యంత్ కాగా ఆయన తల్లి నైనా చౌతాలా. మూడో వ్యక్తి అమర్‌జీత్‌సింగ్ ధండా మాత్రమే మిగిలారు.

# మమతా సర్కార్ అత్యాచార వ్యతిరేక బిల్లు పేరు 'అపరాజిత'

## నేడు అసెంబ్లీ ముందుకు



**కోల్‌కతా, సెప్టెంబరు 2:** అత్యాచారం, హత్య కేసుల్లో దోషులకు మరణదండన విధించేందుకు ఉద్దేశించిన బిల్లును పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఆమోదించనుంది. ఇందుకోసం సోమవారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి పిలుపునిచ్చింది. ప్రతిపాదిత బిల్లుకు 'అపరాజిత ఉమన్ అండ్ చైల్డ్ బిల్లు 2024గా' పేరు పెట్టినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ట్రెయినీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసు తీవ్ర సంచలనమైన నేపథ్యంలో కఠినమైన అత్యాచార వ్యతిరేక బిల్లును పదిరోజుల్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించనున్నట్లు మమతా బెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాగా, అత్యాచారం, హత్యకేసుల్లో దోషులకు మరణశిక్ష పడేలా ఈ బిల్లు ప్రతిపాదించనుంది. బిల్లుపై ఎన్ని గంటలసేపు చర్చ జరపాలనే దానిపై బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సోమవారం సమావేశమై ఒక నిర్ణయం తీసుకోనుంది. ఈ బిల్లుకు బిజెపి మద్దతు తెలిపే అవకాశాలున్నట్లు తెలిసింది. ఈ నెల 3వ తేదీన అసెంబ్లీలో ప్రతిపాదిత బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శోభన్‌దేబ్ ఛటోపాధ్యాయ తెలిపారు. కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసుపై సిబిఐ రెండు సమాంతర దర్యాప్తులు జరుపుతోంది. మొదటిది అత్యాచారం, హత్యకేసుకు సంబంధించినది కాగా, రెండవది ఆర్జీకర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ఆర్థిక అవకతవకలకు సంబంధించినది. ఈ నేరానికి సంబంధించి కోల్‌కతా పోలీస్ సివిక్ వాలంటీర్‌ను అరెస్టు చేశారు.

**బెంగాల్‌పై వ్యతిరేక ప్రచారం: మూడు టివి ఛానెళ్లపై దీదీ ప్రభుత్వం నిషేధం!:** కోల్‌కతాలోని ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఆర్‌జికార్ మెడికల్ వైద్య కళాశాలలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన కుదిపేస్తోంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సమయంలో బెంగాల్‌లోని తృణమూల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు టివి ఛానెళ్లపై బహిష్కరణ వేటు వేసింది. వైద్య విద్యార్థిని హత్యాచారంపై తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సహా బెంగాల్‌పై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారంటూ తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈమేరకు ఎబిపి ఆనంద, రిపబ్లిక్, టివి9మూడు ఛానెళ్లను బహిష్కరించింది. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా ఆయా టివి ఛానెళ్ల అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వ్యాఖ్యానించింది. టివి ప్రమోటర్లు ఇడి, సిబిఐ కేసుల నుంచి బయటపడేందుకు ఢిల్లీలోని జమీందారులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వారి ఒత్తిడిని మేము అర్థం చేసుకున్నామంటూ ఎద్దేవా చేసింది.

# '10 వేలు చెల్లిస్తే రక్షిస్తాం..'

## ఈ లోగా కొట్టుకుపోయిన ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్



**లక్నో,సెప్టెంబర్ 2 :** నదిలో కొట్టుకుపోతున్న ఓ వ్యక్తిని కాపాడాలంటే డబ్బులు చెల్లించాల్సిందే అని డ్రైవర్లు మొండికేసిన ఘటన యూపీలో చోటు చేసుకొంది. వారికి సొమ్ములు ఇచ్చేసరికి బాధితుడు గంగానదిలో గల్లంతయ్యాడు. కాపాడగలిగి కూడా ఓ వ్యక్తి ప్రాణాలను ప్రమాదంలో పడేసిన ఘటన యూపీలో చోటు చేసుకుంది. అది కూడా ఓ ఉన్నతాధికారికి ఈ పరిస్థితి రావడం గమనార్హం. యూపీలోని ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్న ఆదిత్యవర్ధన్ సింగ్ బిల్‌హౌర్లోని నానమౌ వద్ద గంగానది ఘాట్‌లో సూర్యడిని ఆరాధిస్తూ పుణ్యస్నానానికి దిగాడు. తన స్నేహితులు ఫొటోలు తీస్తుండంతో కొంత దూరం నదిలోకి వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన వార్నింగ్ మార్క్‌ను కూడా దాటేశాడు. అతడికి ఈత బాగానే వచ్చినా ప్రవాహం తీవ్రంగా ఉండటంతో తట్టుకోలేక నదిలో కొట్టుకుపోయాడు. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూస్తున్న ఆదిత్య మిత్రులు అక్కడే ఉన్న ప్రవేటు గజ ఈతగాళ్ల వద్దకు వెళ్లి.. ఆదిత్యను రక్షించాలని కోరారు. వారు రూ.10,000 చెల్లిస్తే గానీ నదిలోకి దిగమని మొండికేశారు. తమ వద్ద అంత మొత్తం నగదు రూపంలోలేదని చెప్పినా వినలేదు. యూపీఐలో చెల్లించాలన్నారు. దీంతో అతడి మిత్రులు చెల్లింపులు చేసేసరికి.. ఆదిత్య ప్రవాహంలో గల్లంతైపోయాడు. గాలింపు కొనసాగించినా కానీ ఇప్పటి వరకు ఆచూకీ లభంచలేదని బిల్‌హర్ ఏసీపీ అజయ్ కుమార్ వెల్లడించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, ఫ్లడ్ యూనిట్, పోలీసులు, ప్రవేటు డైవర్స్ కూడా రంగంలోకి దిగారు. మరోవైపు డ్రైవర్లు డబ్బు డిమాండ్ ఆరోపణలపై డీసీపీ సింగ్ స్పందిస్తూ.. ఈ విషయంలో ఈతగాళ్ల వాదన భిన్నంగా వుందని పేర్కొన్నారు. తాము కేవలం స్టీమర్ ఇంధనం కోసం డబ్బులు అడిగామని చెబుతున్నట్లు తెలిపారు. దీనిపై విచారణ జరిపి చట్టపరమైనచర్యలు తీసుకొంటామని చెప్పారు.



# గవర్నర్ పదవిని రద్దు చేయాలి: అభిషేక్ సింఘ్వి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** గవర్నర్ పదవిని రద్దు చేయాలని లేదా చిల్లర రాజకీయాలకు పాల్పడని వ్యక్తిని ఏకాభిప్రాయంతో నియమించాలని కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వి అన్నారు. గవర్నర్‌లు, ప్రతిపక్షాల పాలిత రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలు తలెత్తున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి సవాల్‌గా లేదా బెదిరింపుగా మారితే గవర్నర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఎన్నికలు జరిగేది సిఎంను ఎన్నుకునేందుకు కానీ, గవర్నర్‌ను ఎన్నుకునేందుకు కాదని అన్నారు. కాగా, గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా పెండింగ్‌లో ఉంచడంపై అభిషేక్ సింఘ్వి మండిపడ్డారు. గవర్నర్లు బిల్లులను ఆమోదించకపోవడంతో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వాలు కోర్టులకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీని వల్ల పరిపాలన బాధాకరంగా మారుతోందని, ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాయని తెలిపారు. మరోవైపు గవర్నర్ మరో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లా, ఒకే ఒరలో రెండో కత్తిలా వ్యవహరిస్తున్నారని అభిషేక్ సింఘ్వి విమర్శించారు. గవర్నర్‌లు, సిఎం కోసం అంబేద్కర్ రూపొందించిన సూత్రాన్ని కేంద్రప్రభుత్వం సిగ్గులే కుండా ఉల్లంఘిస్తోందని ఆయన ఆరోపించారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కర్ణాటక వంటి విపక్షాల పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్‌ల మధ్య పదేపదే ప్రతిష్టంభనలు నెలకొంటున్న నేపథ్యంలో సింఘ్వి ఈకీలక వ్యాఖ్యలు చేశారు.



# వైష్ణోదేవి ఆలయమార్గంలో విరిగిపడ్డ కొండచరియలు..

# ముగ్గురు మృతి, పలువురికి గాయాలు

**జమ్మూకశ్మీర్, సెప్టెంబరు 2:** జమ్మూకశ్మీర్‌లో విషాదం చోటు చేసుకుంది. శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ సమీపంలోని పంచి హెలిప్యాడ్ రోడ్డు మార్గంలో ఈ రోజు కొండచరియలు విరిగి పడ్డాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు భక్తులు మరణించారు. మరికొంత మంది భక్తులు గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న వెంటనే మాతా వైష్ణోదేవి మందిరం బోర్డు రెస్క్యూ సిబ్బంది రిలీఫ్ పనులను ప్రారంభించింది. గత రెండు రోజులుగా వైష్ణోదేవి ఆలయ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కొండచరియలు విరిగిపడ్డాయి. వాతావరణం అనుకూలించకపోవడం వల్లే కొండచరియలు విరిగిపడగా, సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. వైష్ణోదేవి హిమకోటి పర్వతంపై నుంచి హెలిప్యాడ్ సమీపంలో ఈ కొండచరియలు విరిగిపడ్డాయి. హెలికాప్టర్ ల్యాండ్ అయిన కొద్ది సెకన్లకే కొండచరియలు విరిగిపడటంతో హెలికాప్టర్ సేవలు నిలిచిపోయాయి. కొండచరియలు విరిగిపడటంతో ఫుట్‌పాత్‌పై నిర్మించిర టిన్‌షెడ్ విరిగిపోయింది. హిమకోటి రహదారిపై పెద్ద ఎత్తున శిథిలాలు వచ్చి పడ్డాయి. అధికారులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రతికూల వాతావరణం కారణంగా రెస్క్యూ పనిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైష్ణోదేవి బోర్డు వర్గాల సమాచారం ప్రకారం ఇప్పటివరకు రెండు మృతదేహాలను తొలగించారు. అంబులెన్స్ ఘటనాస్థలానికి చేరుకుంది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని సమాచారం. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. హిమకోటి పర్వతంలో క్షతగాత్రులను కనుగొనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిలో ఓ బాలిక కూడా ఉన్నట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురి నుంచి నలుగురు గాయపడ్డారు. హిమకోటి మార్గంలో ప్రయాణాన్ని ప్రస్తుతానికి నిలిపివేశారు. బ్యాటరీ కార్ సర్వీస్ కూడా నిలిపివేయబడింది. పాత సంప్రదాయ మార్గంలోనే యాత్రను ప్రారంభించారు.

# ఆప్ నేత అమానుతుల్లా ఖాన్‌ను అరెస్టు చేసిన ఇడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :** వక్ఫ్ ఆస్తుల లీజు కేసులో ఆప్ నేత అమానుతుల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. ఈడీ తీరును ఆప్ నేత సంజయ్ సింగ్ తీవ్రంగా తప్పు పట్టారు. ఆప్‌నేత, ఎమ్మెల్యే అమానుతుల్లా ఖాన్ మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. నేటి ఉదయం నుంచి ఆయన ఇంట్లో సోదాలు చేపట్టింది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డ్‌లో నియామకాలు, ఆ సంస్థకు చెందిన రూ.100 కోట్లు విలువ చేసే ఆస్తుల లీజుకు సంబంధించిన అవకతవకల్లో అమానుతుల్లా హస్తం ఉనట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన ఇంట్లో తనిఖీలు ప్రారంభమైన సమయంలో అమానుతుల్లా ఖాన్ ఒక వీడియో స్టేట్‌మెంట్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. తకిఖీలు ప్రారంభమైన సమయంలో అమానుతుల్లా ఖాన్ ఒక వీడియో స్టేట్‌మెంట్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. తనిఖీల



పేరిట వచ్చి తనను అరెస్టు చేయడానికి ఈడీ ప్లాన్ చేస్తోందని దీనిలో ఆరోపించారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న తన అత్తగారు ఇంట్లోనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఈడీకి వెల్లడించినట్లు తెలిపారు. దాదాపు రెండేళ్లుగా తప్పుడు కేసుకు బనాయించి ఆ దర్యాప్తు సంస్థ తనను వేధిస్తున్నట్లు చెప్పారు. కేవలం తానే కాదని, తన పార్టీ మొత్తాన్ని ఈడీ వెంటాడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమాతుల్లా పోస్టు చేసిన వీడియోలో ఈడీ అధికారులతో మాట్లాడుతున్న దృశ్యాలు ఉన్నాయి. అమానుతుల్లా ఖాన్ ఇంట్లో తనిఖీలపై ఆప్ కీలక నేత సంజయ్ సింగ్ స్పందించారు. దురుద్దేశాలతోనే ఈడీ ఆయనపై దర్యాప్తు చేపట్టిందని ఆరోపించారు. సుప్రీంకోర్టు పలుమార్లు మందలించినా ఈడీ ఈ చర్యలను ఆపడంలేదని పేర్కొన్నారు. కేవలం ప్రతిపక్షాలను జైల్లో పెట్టడమే వారి లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. ఈ కుంభకోణంలో దాదాపు ఆరేళ్లుగా దర్యాప్తు చేసినా.. ఈడీ, సీబీఐలు ఏమీ తేల్చలేక పోయాయని సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. అసలు ఇప్పటికే అమానుతుల్లా న్యాయవాది ఈడీకి లేఖ రాసి సమయం కోరినా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో కోర్టు ఎదుట తమకు న్యాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కులగణన సున్నితమైన అంశం: ఆరెస్సెస్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశంలోని కులగణనకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతు తెలిపింది. అదే సమయంలో దీనిని ఎన్నికల అంశంగా వాడకూడదని హితవు పలికింది. ఆ సంస్థ మూడ్రోజులపాటు కేరళలోని పాలక్కాడ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సమన్వయ సమావేశాలు సోమవారం ముగిశాయి. సంస్థ జాతీయ స్థాయి ప్రతినిధి సునీల్ అంబేకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు డేటా అవసరాల కోసం దీనిని చేపట్టవచ్చు. మన సమాజంలో కులాల ప్రతిస్పందనలు చాలా సున్నితమైన అంశాలు, జాతీయ సమసగ్రతకు అవి చాలా ముఖ్యం. ఇటీవల కాలంలో కులగణన అంశం మరోసారి వార్తల్లోకి వచ్చింది. దీనిని పూర్తిగా సమాజహితానికే వాడతారని భావిస్తున్నాం. వీటిని నిర్వహించే క్రమంలో అన్ని పక్షాలు సామాజిక సమగ్రత దెబ్బతినకుండా చూసుకోవాలి అని పేర్కొన్నారు. ఇటీవల ఆరెస్సెస్ నేత శ్రీధర్ గడ్గే మాట్లాడుతూ కులగణన పనికిరాని కసరత్తు అని.. ఇది కేవలం సమాజహితానికి ఏ మాత్రం పనికిరాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ వివరణ రావడం గమనార్హం. గతేడాది డిసెంబర్‌లో కూడా కులగణనపై సంస్థ తన వైఖరి వెల్లడించింది. ఇక కోల్‌కతాలోని ఆర్జికర్ వైద్య కళాశాలలో రెసిడెంట్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారం ఘటనపై కూడా ఆరెస్సెస్ స్పందించింది. అది పూర్తిగా దురదృష్టకర ఘటన. ఈ పరిణామాలను చూస్తే చట్టాలను పునఃసమీక్షించి వాటిల్లో మార్పులు చేసి దర్యాప్తు, విచారణ వేగవంతం చేయాలి. అప్పుడే బాధితురాలికి న్యాయం జరుగుతుంది అని వ్యాఖ్యానించారు. తాజాగా జరిగిన సమావేశంలో ప్రభుత్వాలు, చట్టాలు, ప్యానల్ యాక్షన్‌పై చర్చించినట్లు పేర్కొన్నారు.



# కేంద్ర మంత్రి కారుకు చలానా!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 :** కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ వాహనానికి ఈ చలానా జారీ అయింది. అతివేగమే అందుకు కారణంగా తెలుస్తోంది. కేంద్ర మంత్రి, లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాసవాన్ వాహనానికి ఈ చలానా జారీ అయ్యింది. అతివేగం కారణంగా అపరాథం విధించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చిరాగ్ పాసవాన్ ప్రయాణిస్తున్న వాహనం బీహార్‌లోని హాజీపూర్ నుంచి చంపారన్ వెళుతుండగా ఈ చలానీ జారీఅయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. జాతీయ రహదారిపై పరిమితికి మించిన వేగం వెళుతుండగా.. దాన్ని గుర్తించిన ఈ డిటెక్షన్ సిస్టమ్ అయన వాహనానికి ఆటోమేటిక్ చలానాను జారీచేసినట్లు తెలుస్తోంది. అతివేగమే ఇందుకు ప్రధాన కారణమని నివేదిక పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఆయన వాహనానికి రెండువేల రూపాయల వరకు చలానా విధించారు. ఈ చలానాతో కేంద్ర మంత్రికి సంబంధం లేదంటూ చిరాగ్ సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అతివేగంగా వెళ్లడం, డాక్యుమెంట్ లోపాలను సులువుగా ఈ డిటెక్షన్ గుర్తిస్తుంది. ఈ సిస్టమ్ బీహార్ ప్రభుత్వం రాష్ట్ర



వ్యాప్తంగా అమలు చేస్తోంది. ఆటోమేటిక్ చలానాల జారీ కోసం అన్ని టోల్ ప్లాజా వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమంచిన వారికి జరిమానాలు విధించేందుకు ఈ సిస్టమ్‌ను ఆగస్టు నుంచి అమలు చేస్తోంది. వాహనాల ఫిట్‌నెస్, కాలుష్య, డాక్యుమెంట్ లోపాలు, అతి వేగంగా వెళ్లినప్పుడు చలానా జారీ అవుతుంది.

## శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆత్మకూరి శంకరావు సేవలు అభినందనీయం

### ఫౌండేషన్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్



మధురవాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

శంకర్‌ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆత్మకూరి శంకరరావు సేవలు అభినందనీయం అని శంకర్‌ఫౌండేషన్ ట్రస్టీ ఆత్మ కూరి కృష్ణకుమార్ పేర్కొన్నారు. ముందుగా జనరల్ మేనేజర్ కె రాధాకృష్ణన్, డాక్టర్లు శంకరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శంకర్‌ఫౌండేషన్ పురోభివృద్ధిలో నిత్యం సహాయసహకారాలు అందిస్తు నన కార్పొరేట్ సంస్థ ప్రతినిధులైన నవీన్ మఖేజ, ఎండిసీఈఓ, సౌత్ అసియ ఎల్ పి జి కంపెనీ అతుల్‌కుమార్ శ్రీవాస్తవ, జనరల్ మేనేజర్ ఎల్ అండ్ టి ఎస్ రావు చీఫ్ జనరల్ మేనేజర్ గేయిల్, ఎస్ వి ఎస్ ఎస్ ఎన్ రాజు ఐనాక్స్, ఎన్ వెంకటరావు, నెక్కంటి సీ ఫుడ్స్ ఎండి డాక్టర్ రొక్కం రామ్‌మనోహర్ సైంటిస్ట్, కేశవ మజ్జి, బాజిలై ఫౌండేషన్ ఈకార్యక్రమంలో పాల్గొని శకంర ఫౌండేషన్ అంధత్వ నివారణ కొనియాడుతూ తమ సంస్థలు ఇకముందుకూడా శంకర్‌ఫౌండేషన్ చేస్తున్న ఉచిత సేవలకు తమ సహకారం ఉంటుందని అన్నారు. అత్యుత్తమ సమాజ సేవల అందించిన కృష్ణకు మార్, రాధాకృష్ణన్ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను సత్కరించారు. ఆత్మకూరి కృష్ణకు మార్ మాట్లాడుతూ తన తండ్రి దార్శనికత, నిబద్ధతను గుర్తుచేసుకున్నారు. శంకర్‌ఫౌండేషన్ ఇప్పటివరకు 4,52,240కంటి శస్త్ర చికిత్సలు చేసి రికార్డు స్థాయిలో మైలురాయిని సాధించిందని తెలిపారు. బంగార్ రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ వేణుగోపాల్ డిజిఎం కనకరాజు, ఏజిఎం, వైద్యులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దల్లి కామేశ్వరరావు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ఏపీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన అధినాయకులు పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ నిరాశ్రయుల వృద్ధుల ఆశ్రమంలో 100మంది నిరాశ్రయులకు కేక్, స్వీట్స్ పండ్లు బిస్కెట్లు తదితర వస్తువులు పంపిణీ చేశారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నగరంలో సెలబ్రేషన్స్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఒక మొక్కను నాటి వారి ఫేస్బుక్కి ట్యాగ్ చేసి దాని బాగోగులు చూసుకొని పెంచాలని కోరారు. రక్తదానం చేస్తూ మొక్కలు పెంచుతూ మారదులైన అన్ని సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షులు రాజుగౌడ్, డీకే రెడ్డి, కామేశ్వరరావు బీసీ సంఘ రాష్ట్ర నాయకులు కోపూరి శ్రీనివాసరావు, శివకుమార్, 39వ వార్డు జనసేన నాయకులు పోలవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



మధురవాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మధురవాడ పవన్‌కళ్యాణ్ అభిమానులు మజ్జి విజయ్‌కుమార్, తామడ అఖిల్ ఆధ్వర్యంలో మధురవాడ చంద్రపాలెం హైస్కూల్‌లో మొక్కలను నాటడం ఆనాథ ఆశ్రయములో పిల్లలకు మధ్యాహ్నం భోజనం కార్యక్రమం మధురవాడ 7వ వార్డు శ్రీనివాస్ నగర్‌లో కేక్ కటింగ్ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగోతి శివాజీ వెంకటేశ్ జగదీష్, నాని, శంకర్, నిరంజన్ మనోజ్ తదితర స్థానిక ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## టీవీఎస్ జూపిటర్ 110 విడుదల

విశాఖపట్నం, సెప్టెంబర్2, ప్రభాతవార్త



ద్విచక్ర త్రిచక్ర వాహనాల సెగ్మెంట్లో అంతర్జాతీయ దిగ్గజం టీవీఎస్ మోటర్ కంపెనీ తమ సరికొత్త టీవీఎస్ జూపిటర్ 110ని ఆవిష్కరించింది. విశాఖలోని హోటల్ జరిగిన కార్యక్రమంలో టీవీఎస్ జూపిటర్‌ను ఆవిష్కరించారు. కంపెనీ బిజినెస్ హెడ్ అనిరుద్ధ హాల్దర్ ఏజీఎం వైభవ్ శేఖర్ మాట్లాడుతూ తదుపరి తరం ఇంజిన్, భవిష్యత్ కాలపు ఫస్ట్ ఇన్ సెగ్మెంట్ ఫీచర్లు అనేకం ఈ స్కూటర్‌లో పొందుపరిచామన్నారు. మైలేజ్, పనితీరు, సౌకర్యం సౌలభ్యం, భద్రత, టెక్నాలజీ ఇలా అన్నింటిలోనూ మరింత అధికంగా అందించాలనే లక్ష్యాన్ని ప్రతిఫలించే విధంగాతీర్చిదిద్దబడిందని అన్నారు. భద్రత పరంగా అత్యుత్తమ ఫీచర్లతో ఉందని అన్నారు. దీని ధర అందరికీ అందుబాటులో ఉండేలా రూ.77.200/-నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.



## జనసేనాని జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సోమవారం తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు సాయిబాబు గుడి నుండి సూర్యతేజనగర్ రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమంలో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనం, మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక్కొక్క మొక్కను నాటాలని కోరారు. పవన్ కళ్యాణ్ జన్మదినం పురష్కరించుకొని ఇటువంటి మంచి కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శైలజ వల్లి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుదుమూరి గోవింద్, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ వినాయక నవరాత్రుల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

జగదాంబ,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



జాతీయరహదారి పోర్టు ఆసుపత్రి ఎదురుగా గల శ్రీలక్ష్మీ వినాయక ఆలయ సన్నిధానంలో శ్రీగురుపాద సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ వినాయక నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ సన్నిధిలో ఆలయ అర్చకులు శైవాగమ పండితులు శివశ్రీ బాలానంద శివాచార్యస్వామి ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం స్వామి మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతిరోజు ఆలయంలో ఉదయం 6 గం. నుండి మధ్యాహ్నం 12 గం. వరకు అభిషేకాలు, అర్చనలు, మహిళలచే పారాయణాలు, దివ్యవహారతి, అన్నప్రసాదవితరణ జరుగుతుందని, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 వరకు అర్చన షోడశోపచారహారతు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారని తెలిపారు. వినాయక నవరాత్రి మహోత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో గురుపా సేవా సమితి ప్రతినిధులు ఎంవిఆర్ మూర్తి, పివిజి రావు, ఆర్‌విఆర్ మూర్తి, ఆర్.శ్రీధర్, కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు 91771 71747లో సంప్రదించాలని కోరారు.

## కళ్ళలో వెలుగులు నింపిన సంఘసేవకుడు సూరాడ అప్పారావుకు ఘనసన్మానం



జగదాంబ, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాలో అతి ఎక్కువ కంటి వైద్యశిబిరాలను నిర్వహించి, ఈ సంవత్సరంలో 98 మంది పేషెంట్లకు కంటి ఆపరషన్లు చేయించిన సందరభంగా శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆత్మకూరి శంకర్రావు జయంతి సందర్భంగా శంకర్ ఫౌండేషన్ వారు వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు ఎంతో మందికి కంటి ఆపరేషన్లు చేయించి వారి కళ్ళలో వెలుగు నింపడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## వైఎస్ జగన్‌మోహాన్ రెడ్డిని పాతాళానికి తొక్కేస్తానని చెపిన వ్యక్తి పవన్‌కళ్యాణ్

### తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జీవీఎంసీ 32వ కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ దక్షిణ నియోజవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ జన్మదిన సందర్భంగా గడిచిన నాలుగురోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నా యన్నారు. ఇదే క్రమంలో సీతమ్మపేటలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన వచ్చిందన్నారు. కంటి వైద్యశిబిరంతోపాటు అన్ని రకాల వైద్యపరీక్షల నిర్వహణకు ప్రత్యేక క్యాంప్ ఏర్పాటుచేసిన కందుల నాగరాజు అభినందనీయులన్నారు. జగన్‌మోహన్ రెడ్డిని పాతాళానికి తొక్కేస్తానని చెప్పిన ఏకైక వ్యక్తి పవన్‌కళ్యాణ్ మాత్రమేనని ఆయన ప్రస్తావించారు. కందుల నాగరాజు కార్యాలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమంను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శాలివాహాన్, దుర్గారెడ్డి, నారానాగేశ్వరరావు, కందుల రాజశేఖర్, కందుల కృష్ణ ,జనసేన యువనాయకులు బద్రీనాథ్, కేదార్నాథ్, బి.సునీల్ ,వానికాలజిస్ట్ డాక్టర్ భారతీదేవి, డెంటల్ డాక్టర్ బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ 'ఫ్యూటచ్ డిస్ ప్లే' తో ఎంజి విండ్సర్

ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ఎంజి విండ్సర్-భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (సి యు వి) కోసం కొత్త టీజర్ ను జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా విడుదల చేసిందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. వీడియో వాహనం యొక్క ప్రభావితపరేచే 15.6 అంగుళాల గ్రాండ్ ఫ్యూటచ్ డిస్ ప్లేని ప్రదర్శించిందని ఇది శ్రేణితోనే కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందని విస్తారమైన స్క్రీన్ సైజ్ కారులో ఉన్న వారు శ్రమ లేకుండా ప్రయాణించడానికి, వినోదాన్ని నియంత్రించడానికి, వాహనం సెటి ్టంగ్స్‌ను సులభంగా సర్దుబాబు చేయడానికి అనుమతి ఇస్తుందన్నారు. వాహనం కదలకుండా ఒక చోట ఆగినప్పుడు వాహనాన్ని వినోదం, గేమింగ్, నేర్చుకోవడానికి వేదికగా వాహనాన్ని మార్చే ఇన్-కార్ అనుభవాన్ని పునర్నిర్వచించడానికి ఎండి విండ్సర్‌లోని 5.6-అంగుళాల టచ్ స్క్రీన్ రూపొందించ బడిందని 15.6 అంగుళాల గ్రాండ్ ఫ్యూటచ్ డిస్ ప్లే కేబిన్ పూర్తి అందాన్ని మెరుగుపరుస్తూనే విలాసాన్ని చేర్చిందన్నారు. సరికొత్త విండ్సర్ నిర్మాణపరమైన అద్భుతంగా నిలిచిన, రాచరికపు వారసత్వానికి చిహ్నంగా నిలిచిన యుకెలోని దిగ్గజపుద ఎంజి విండ్సర్ కూడా శ్రేష్టతకు సూక్ష్మతమైన కళాపనితనం, నిబద్ధతలను ప్రదర్శించిందన్నారు.

## సద్విమర్శ చేయండి మాజీ సీఎం సారూ..

7వ పేజీ తరువాయి..

రావడం చాలా దురదృష్టకరం చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటింటికి వెళ్తున్నారు క్షే త్రస్థాయిలో వెళ్లి విషయం తెలుసుకొని సహాయ కార్యక్రమాలు అందిస్తున్నారు. గోదారి ప్రాంతంలో వరదలు వస్తే జగన్మోహన్‌రెడ్డి గట్టున ఉండి చూసి వెళ్లిపోయారు చంద్రబాబునాయుడు దీన్ని సమర్థవంతంగా ఎదుర్కొని విజయవాడలో మాములు స్థితికి తీసుకొస్తారు. ఆ రోజు పోలవరం ప్రాంతంలో ఎక్కడైతే ముంపు గురైనటువంటి ప్రాంతాల్లో జగన్ పర్యటించలేదు అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గోదావరి వరదలు వస్తే ఒక మూడు టమోటాలు ఒకకేజీ బియ్యం ఇచ్చి సరిపెట్టారు అని ఎద్దేవా చేశారు. దానికోసం ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తీసుకుని రేషన్ ఇచ్చారన్నారు. టీడీపీ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా విజయవాడ ప్రాంతంలో సహాయక చర్యల్లో పాల్గొనాలి మూడు రోజుల్లో విజయవాడ మాములు స్థితి తీసుకురావడానికి చంద్రబాబు నాయకత్వంలో మంత్రులు, అధికారులు పనిచేస్తున్నారన్నారు.

## కూనవరంలో ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### జన సైనికుల భారీ ర్యాలీ - పాల్గొన్న కూటమి నాయకులు - మహా అన్నదాన కార్యక్రమం

కూనవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం అల్లూరి జిల్లా కూనవరంలో ఘనంగా నిర్వహించారు. జన సైనికులు భారీ సంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీని పోచవరం, కాచవరం, వెంకటాయపాలెం, పొట్లవాయిగూడెం, మర్రిగూడెం, భీమవరం, టేకులబోరు గ్రామాల గుండా నిర్వహించి పలు గ్రామాలలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద కూటమి నాయకులతో కలిసి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి గజమాల వేసి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం భారీ కేక్‌ను కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చడం జరిగింది. మండల జనసేన అధ్యక్షులు దాసరి నరేంద్ర, జనసేన నాయకులు మండల నాయకులు బండారు సాంబశివ, మల్లంపల్లి హేమంత్, బద్రి, శ్రీకాంత్, మరియు కూటమి తెలుగుదేశం నాయకులు యడవల్లి భాస్కర్, పొడియం అప్పారావు, గడ్డిపాటి ప్రసాద్, ఉమ, ప్రకాష్, బిజెపి నాయకులు పాయం వెంకయ్య, నోముల రామారావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోతులగుట్ట వద్ద నున్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, మొక్కలు నాటడంతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కూనవరంలో ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి



కూనవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి 15వ వర్ధంతిని అల్లూరి జిల్లా కూనవరంలో సోమవారం వైఎస్సార్‌సిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద నున్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు పాయం రంగమ్మ, వైసిపి రాష్ట్ర నాయకులు ఆవుల మరియాదాస్, భరతమూర్తి, అభిరామ్, గంగాధర్, సర్పంచ్‌లు కారం పార్వతి, కట్టం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన పివో విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

చింతూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



చింతూరు ఐటిడిఎ పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న అన్ని యాజమాన్యాల పరిధిలోని విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రధానా చార్యులతో చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ సోమవారం రివ్యూ సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అన్ని ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ళు పాటశాలల్లో మెను సక్రమంగా అమలుచేయాలని, వసతి గృహాల పరిసరాలు, వంటశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, పొదలు, పిచ్చిమొక్కలు లేకుండా చూడాలని, అందరు హెచ్.యంలు పిల్లలుకు వండిన ఆహారాన్నే పిల్లతో కల్సి భోజనం చేయాలని ఆదేశించారు. పరిసరాల్లో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నాచు పట్టడం, ప్లాస్టిక్ కవర్లు కనిపించకుండా చూడాలని, పై పనులు అన్ని నోట్ క్యామ్ ద్వారా ఫోటోలు తీసి ఎప్పటికప్పుడు వాట్సాప్‌లో గ్రూపులో ఉంచాలని సూచించారు. విద్యా ప్రమాణాలు మెరుగు పర్చటానికి తగిన విధంగా చర్యలు ఉండాలని సూచించారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### జామిగూడ ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి - పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్దినీ విద్యార్థులకు నాణ్యమైన మెనూ,త్రాగునీరుతో పాటు వారి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి డిమాండ్ చేసారు. డుంబ్రిగుడ మండలం జామిగుడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని వందమందికి పైగా అస్వస్థతకు గురికావడం వారికి సకాలంలో వైద్యం అందించడంతో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారని ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని భాగ్యలక్ష్మి డిమాండ్ చేసారు. నాణ్యమైన ఆహారంతో పాటు సురక్షితమైన త్రాగునీరు విద్యార్థులకుఅందుబాటులో ఉంచాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల్లో విద్యార్థులకురోజుకొక నాణ్యమైన మెను ఏర్పాటు చేసామన్నారు. అంతేకాకుండా వసతి గృహాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ప్రభుత్వం ఉండేదని ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశ్రమాల్లో విద్యార్థులకు సరైన మెనూ అమలు చేయడం లేదన్నారు. అంతేకాకుండా ఎక్కడో ఒక చోట ఏదో ఒక సంఘటనలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని అంతేకాకుండా ఆశ్రమాలపై ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేస్తూ గిరిజన విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భాగ్యలక్ష్మి డిమాండ్ చేసారు.

## కూనవరం మండలంలో గండి కొత్తగూడెం బ్రిడ్జి పనులను పరిశీలించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్

కూనవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



కూనవరం మండలంలో పలు గ్రామాల్లో నెలకొని ఉన్న సభ్యులను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ సోమవారం రోజున పరిశీలించారు. ముందుగా గండికొత్త గూడెం గ్రామంలో నిర్మిస్తున్న బ్రిడ్జిని కాలినడకన సుమారు కిలోమీటరుదూరం నడిచి వెళ్లి పనులను పరిశీలించారు. అనంతరం రేపాక కాలనీ గ్రామం నుండి గండికొత్త గూడెం వెళ్లే మార్గంలో ఎలక్ట్రికల్ వైర్లు తెగిపోయి ఉన్న వాటిని పరిశీలించి వెంటనే యుద్ధ ప్రాతిపదికపై పనులు నిర్వహించి ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గండి కొత్తగూడెంలో శానిటేషన్ పనులు చేయవల్సిందిగా పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. తర్వాత కూటూరు సచివాలయంను పరిశీలించి మిగిలి ఉన్న పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖకు ఆదేశించారు. అనంతరం వైఎస్ ఎంపిపి కొమరం పెంటయ్య, పెదార్కూర్, లింగాపురం, చూచిరేవుల గూడెం సర్పంచ్‌లతో పంచాయతీలలోని సమస్యలను అడిగి తెల్సుకున్నారు. సర్పంచ్‌లు బొగ్గా వెంకమ్మ, నాగమణి, సోడి శంకర్ పాల్గొన్నారు.

## జగన్ ఆరోపణలను ఖండించిన పల్లా

7వ పేజీ తరువాయి..

వచ్చినప్పుడు ఆరోజు చంద్రబాబు నాయుడు సుమారు వారం రోజుల విశాఖలో బస్సులోనే ఉన్నారు. వారంలో మాములు పరిస్థితి తీసుకొచ్చారు. సమస్యాత్మక పరిస్థితి అనుకూలంగా మలుచుకొని ఒక ఆదర్శంగా తీసుకెళ్లే వ్యక్తి చం ద్రబాబు అని అన్నారు. గత ప్రభుత్వం చేసినటువంటి పాపాలే విజయవాడ పరిస్థితి కారణం ఈ విపత్తు రావడం చాలా దురదృష్టకరం చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటింటికి వెళ్తున్నారు క్షే త్రస్థాయిలో వెళ్లి విషయం తెలుసుకొని సహాయ కార్యక్రమాలు అందిస్తున్నారు. గోదారి ప్రాంతంలో వరదలు వస్తే జగన్మోహన్‌రెడ్డి గట్టున ఉండి చూసి వెళ్లిపోయారు చంద్రబాబునాయుడు దీన్ని సమర్థవంతంగా ఎదుర్కొని విజయవాడలో మాములు స్థితికి తీసుకొస్తారు. ఆ రోజు పోలవరం ప్రాంతంలో ఎక్కడైతే ముంపు గురైనటువం టి ప్రాంతాల్లో జగన్ పర్యటించలేదు అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గోదావరి వరదలు వస్తే ఒక మూడు టమోటాలు ఒకకేజీ బియ్యం ఇచ్చి సరిపెట్టారు అని ఎద్దేవా చేశారు. దానికోసం ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తీసుకుని రేషన్ ఇచ్చారన్నారు. టీడీపీ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా విజయవాడ ప్రాంతంలో సహాయక చర్యల్లో పాల్గొనాలి మూడు రోజుల్లో విజయవాడ మాములు స్థితి తీసుకురావడానికి చంద్రబాబు నాయకత్వంలో మంత్రులు, అధికారులు పనిచేస్తున్నారన్నారు.

## నగరంలో పవన్‌కళ్యాణ్ కళాపీఠం ప్రారంభం

### ట్రోఫీ లోగో ఆవిష్కరణ - పవన్ సేవలు ప్రసంసనీయం కంచర్ల

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



నగరంలో ప్రముఖ సినీనటుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం పవన్‌కళ్యాణ్ కళాపీఠం సంస్థ అట్టహాసంగా ప్రారంభమైం ది. ద్వారకానగర పౌరగ్రంథాలయంలో ఈకళాపీఠం ఆవిర్భావానికి సంబంధించిన లోగోను ట్రోఫీను ఏపీ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ డా. కంచర్ల అచ్యుతరావు జనసేన నాయకులు కందుల నాగరాజు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ సినీ రంగంలో రాజకీయ రంగంలో పవన్‌కళ్యాణ్ అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించడం గర్విం చదగ్గ విషయమన్నారు. రాజకీయాల్లో చెప్పి రాణించిన వ్యక్తి పవన్‌కళ్యాణ్ అని కంచర్ల ఆకాంక్షించారు. గౌరవ అతిథులుగా కందుల నాగరాజు, గంట్ల శ్రీనుబాబులు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి కళాపరిషత్ ఏర్పాటు కావడం,ఆసంస్థలు పలు సాంస్కృతిక కార్యక్రమాలుసేవా కార్యక్రమాలు నిర్వహించడంఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. పవన్‌కళ్యాణ్ సినీ రాజకీయ రంగాల్లో తనకంటూ ప్రత్యేకంగా చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఈసంస్థ గౌరవ అధ్యక్షులు మెరువు వరప్రసాద్, కార్యదర్శి పీలా హరిప్రసాద్, గంటి మురళీధర్, సినీనటుడు రవితేజ కోరియోగ్రాఫర్ ఆర్ నాగరాజు పట్నాయక్, కన్వీనర్ కె ఇందిరా ప్రియదర్శిని తదితరులు పవన్‌కళ్యాణ్ కళాపీఠం ఆవిర్భావం ఆయా కార్యక్రమాలపై ప్రసంగించారు.అతిధులను గెంబలి జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## వరధ భీభత్సంతో రైళ్ళకు బ్రేక్ ..

7వ పేజీ తరువాయి..

చేసుకునే ఏర్పాట్లు చేసినట్టు డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ తెలిపారు. దక్షిణమధ్య రైల్వే పరిదిలో వరద ముంపు పరిస్థితిని పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తున్నట్టు డిఆర్ఎం పేర్కొన్నారు. రైలు పట్టాలమీదకు వరద నీరు ప్రవహిస్తున్న కారణంగా రైళ్ళను నడిపేందుకు రైల్వేశాఖ ఆలోచన చేస్తున్నట్టు డిఆర్ఎం ప్రసాద్ తెలిపారు. కాజీపేట సెక్షన్‌లోని రాయపాడులో, విజయవాడ చేరువలో ఉన్న గుణదల వద్ద పట్టాలను సరిచేసే కార్యక్రమాలను రైల్వే ముమ్మరంగా చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు రూట్లలలో రైళ్ళు తిరిగేందుకు అవకాశాలు ఉన్నట్టు ఆయన తెలిపారు. విశాఖప ట్టణము నుంచి కొన్ని రైళ్లను రద్దు చేసినట్టు ఆయన తెలిపారు. అలాగే మరికొన్ని రైళ్లను రూట్లు మార్పు చేయడం ద్వారా నడుపుతున్నట్టు ఆయన తెలిపారు. దూరపు ప్రయాణాలు చేయాల్సిన రైళ్ళను పూర్తిగా రద్దు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రయాణికులు రైళ్ళు రద్దు సమాచారాన్ని అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. టికెట్లు రద్దు చేసుకునేందుకు విశాఖతో పాటు విజయనగరం, శ్రీకాకుళం ఇతర ప్రాంతాల్లో కూడా ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. అలాగే ప్రయాణికులకు అవసరమైన తాగునీరు, టీ ఆహారాన్ని కూడా అందిస్తున్నట్టు డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ తెలిపారు. రైల్వే ప్రయాణికులు మారిన, రద్దు చేయబడి రైళ్ళ వివరాలు తెలుసుకుని వాటికి అనుకూ లంగా ప్రయాణాలు సాగించేలా ప్రణాళికలు రూపొందించుకుని రైల్వేకు సహకారం అందించాలని డిఆర్ఎం కోరారు.

### రద్దయిన రైళ్ల వివరాలిలా ఉన్నాయి

ఎస్‌విఎం బెంగుళూర్-హౌరా (12864) సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 3వ తేదీ మంగళవారం పూర్తిగా రద్దు చేశారు. సికింద్రాబాద్ - విశాఖ (12740) గరీబ్‌రథ్ రైలు ఈ నెల 2వ తేదీన పూర్తిగా రద్దు చేశారు. విశాఖ-సికింద్రాబాద్ (12739) గరీబ్‌రథ్ ఈ నెల 2వ తేదీ సోమవారం రద్దు చేయబడింది. ఈ నెల 6వ తేదీన హౌరా-మైసూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు రేకు లబించని కారణంగా రద్దు చేసినట్టు అదికారులు పేర్కొన్నారు. ఈ నెల 2వ తేదీ సోమవారం టియా-ఎర్నాకులం( 22837) ధాత్రి అబ్బా ఏసి ఎక్స్‌ప్రెస్, సాంతాగంజి-తాంబ్రం (22841) అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ రైలు, హౌరా-కన్యాకుమారి (12665) సూపర్ ఫాస్ట్ రైలు హౌరా నుంచి రద్దు చేయబడింది. కోచువెల్లి-షాలిమర్ (06081) రైలు ఈ నెల 6వ తేదీన కోచువల్లి నుంచి పూర్తిగా రద్దు చేశారు. ఎర్నాకులం-హాటియా (22838) ధాత్రి అబ్బా ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 4వ తేదీన రేకు అందుబాటులో లేని కారణంగా పూర్తిగా రద్దు చేశారు. కన్యాకుమారి-హౌరా(12666) రైలు ఈ నెల 7వ దీఏన రేకు అందుబాటులో లేని కారణంగా రద్దు చేశారు. లింగంపల్లి -విశాఖ (12806) జన్మభూమి రైలు లింగంపల్లిలో ఈ నెల 3వ తేదీ మంగళవారం రద్దు చేయబడింది. సికింద్రాబాద్ - భువనేశ్వర్ (17016) విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 3వ తేదీన రద్దు చేశారు.హౌదరాబాద్ - కటక్ ( 07165) కటక్ స్పెషల్ రైలు ఈ నెల 3వ తేదీన రద్దు చేశారు. కటక్-హైదరాబాద్ (07166) స్పెషల్ రైలు ఈ నెల 4వ తేదీన రద్దు చేశారు. విశాఖ - గుంటూరు (22701) ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖ నుంచి ఈ నెల 3వ తేదీన రద్దు చేయబడింది. విశాఖ- సికింద్రాబాద్ (గోదావరి ఎక్స్‌ప్రెస్) రైలు ఈ నెల 3వ తేదీన రద్దు చేయబడింది.

### రీషెడ్యూ చేయబడిన రైళ్ళ వివరాలు

సికింద్రాబాద్ - సంత్రాగంజి (07221) సికింద్రాబాద్‌లో ఈ నెల 3వ తేదీన ఉదయం 06.45 గంటలకు బయలుదేరాల్సి ఉంది. ఈ రైలును అదేరోజు మధ్యాహ్నం 03.45 గంటలకు సికిం ద్రాబాద్ బయలుదేరనుంది.

### రూటు మార్పు చేయడం ద్వారా నడుస్తున్న రైళ్ళ వివరాలు

విశాఖ-న్యూఢిల్లీ (20805 ఏపి ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 2వ తేదీన రాయఘడ మీదుగా నడుపుతున్నారు. విశాఖ-లోక్‌మాన్యతిలక్ (18519) ఈ నెల 2వ తేదీన విశాఖ నుంచి గుంటూరు, నల్గొండ, పగిడిపల్లి, మీదుగా నడుపుతున్నారు. గాంధీధామ్- విశాఖ సూపర్‌ఫాస్ట్ రైలు (20804) ఈ నెల 1వ తేదీ నుంచి రూటు మార్పు చేయడం ద్వారా అనగా నాగపూర్, రాయిపూర్, టిట్లాఘర్, రాయఘడ, విజయనగరంల మీదుగా నడుస్తుంది. భువనేశ్వర్-సిఎస్‌టి ముంబాయి (11020) రైలు గుంటూరు, నల్గొండ, పాడిపల్లిల మీదుగా నడుస్తుంది.

## డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్

7వ పేజీ తరువాయి..

పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదా యకమని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యావరణ, సమాజం పట్ల చూపిస్తున్న కట్టుబాటును మనందరం ఆదర్శంగా తీసుకోవాలని సామూహిక బాధ్యతతో పర్యావరణ పరిరక్షణలో భాగ స్వామ్యం కావడం ద్వారా భవిష్యత్తు తరాలకు మంచి ప్రపంచాన్ని అందించడమే మనందరి లక్ష్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. భీమిలి జనసేన ఇంచార్జి సందీప్ పంచకర్ల 2వ వార్డు టీడీపీ నాయకులు గంటా నూకరాజు, 8వ వార్డు జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Mukkavalli Vani Rama Kameswari W/o Durvasula Venkata Meenayya Sastry R/o 49-39-11, Nggos Colony, Akkayyapalem, Vizag, changing my name from Mukkavalli Vani Rama Kameswari to Mukkavilli Vani Rama Kameswari W/o Durvasula Venkata Meenayya Sastry henceforth being called as Mukkavilli Vani Rama Kameswari for all purposes. (Ro.No.22141)

★ I, VALAIDUM CYRIL BENADIC S/o VELAIDUM MICHAEL, R/o F.No.S2, SURYA KIRAN APTS., PEDDAWALTAIR, VIZAG, changing my name from VALAIDUM CYRIL BENADIC to VELAIDUM CYRIL BENADIC S/o VELAIDUM MICHAEL henceforth being called as VELAIDUM CYRIL BENADIC for all purposes. (Ro.No.22142)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం

గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, శ్రీ నారాయణ భవన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

ఓ.ఎ.నెం.1338/2023

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SARB విశాఖపట్నం), ప్రాతినిధ్యం వహిస్తున్న చీఫ్ మేనేజర్

మరియు

యలమంచిలి లక్ష్మణరావు

టు,

డి1 : యలమంచిలి లక్ష్మణరావు, తండ్రి : కుమార్, ఫ్లాట్ నెం.522, ఎమ్.కె. గ్రాండ్ అపార్ట్‌మెంట్స్, షీలా నగర్, విశాఖపట్నం - 530012. వేరొక చిరునామా: డి.నెం. 12-88/1, బాలాజీ నగర్, పాత డెయిరీ ఫారమ్, విశాఖపట్నం - 530040. వేరొక చిరునామా: యలమంచిలి లక్ష్మణరావు, తండ్రి : కుమార్, స్టార్ జెన్ హాస్పిటల్ & డయాగ్నోస్టిక్స్, లక్కీ స్టార్ ఎంటర్‌ప్రైజెస్, యలమంచిలి రోడ్డు, సిండికేట్ బ్యాంక్ ప్రక్కన, విశాఖపట్నం.

పేపరు ప్రచురణ ద్వారా సమన్లు

గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.1338/2023, తేది.10.09.2024న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

రుణం రూ.28,83,230.12/- వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయటమైనది. చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.

2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.

ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.

3) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.

4) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.10.09.2024న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.


(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 20 జూన్, 2024న ఇవ్వడమైనది)

సం/- అధీకృత అధికారి వారి సంతకం

సమన్లు జారీ చేయు వారు


## లంకవానిపాలెం వి ఆర్ పి పై ఫిర్యాదు

### విచారణలో సంచలన విషయాలు - బెదిరింపులకు పాల్పడ్డ మాజీ ఎం పి టి సి, టిడిపి నాయకుడు - తప్పుడు ఫిర్యాదులపై గ్రామస్థులు ఆగ్రహం



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం కె కోటపాడు మండల పరిధి, లంకవానిపాలెం గ్రామంలో ఇటీవలే కొంతమంది ఉపాధి హామీ పథకం వి ఆర్ పి పై తప్పుడు ఫిర్యాదులు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదులు వల్ల సదరు వీఆర్‌పి మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంరాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఫిర్యాదులపై సోమవారం లంకవానిపాలెం గ్రామంలో ఎపిఓ అప్పలరాజు ఈసి రాము నాయుడు, సెక్రటరీలు, పోలీసుశాఖ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ విచారణలో ఫిర్యాదు దారులు సదరు విఆర్ పి పెనగంటి శ్రీను వసూళ్లకు పాల్పడినట్లు తెలియజే యలేదు. మొత్తం ఫిర్యాదు దారులలో కొంతమంది గైర్హాజరు కాగా మరికొంత మంది విఆర్‌పి శ్రీను ఎటువంటి రుసుము తమ నుంచి స్వీకరించలేదని తెలియజేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారందరు ఏకతాటిపైకి వచ్చి ఉపాధి హామీ పథకంలో అటువంటి అవకతవకలు జరగలేదని ఇది కేవలం కక్ష పూరితంగా చేసిన ఫిర్యాదులుఅని తెలిపారు. వీఆర్‌పిగా శ్రీను కొనసాగించాలని కోరుతూ అధికారులకు విన్నవించుకున్నారు. ఇదిలా ఉండగా ఫిర్యాదు దారుడు సొంబాబు, కొంతమంది ఫిర్యాదు దారులు అధికారుల ముందే బెదిరింపులకు పాల్పడటం మహిళలపై అసభ్య పదజాలంతో విర్చుకుపడటం అధికారులను సైతం విస్మయానికి గురిచేసింది. సోంబాబు తాను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మనిషిని అని చెప్పుకుంటూ పబ్లిక్‌గా బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇది రాజకీయ కక్షపూరితంగా వీఆర్పీపై ఈ బెదిరింపులు చేస్తున్నారు. ఇది అంతా ఎమ్మెల్యేకు తెలియకుండా జరిగుతుందా అని చర్చించుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో వంటూ ఇలాంటి అక్రమాలకు వసూళ్లను పాల్పడటం అప్పటి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కితెలిసి ఆ పార్టీ నుంచి ప్రభుత్వం రాగానే మరలా ఈ పార్టీలో చేరి ఇతని ఆగడాలకు అంతులేకుండా పోయిందన్నారు. విచారణకు హాజరైన ఉపాధి హామీ పథకంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని ఇలాంటి ఫిర్యాదులు చేసిన వారు మరలా వీటికి పాల్పడకుండా తగిన బుద్ధి చెప్పాలని అదికారులను కోరారు. ఇలాంటి నాయకుల నుంచి తమ గ్రామాన్ని తమ జీవితాలను కాపాడమని ఉపాధి హామీ పదకం ద్వారా బ్రతుకుతున్న మా పొట్ట కొట్టద్దని గ్రామస్తులు అధికారులను, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ని కోరారు.

## పోర్ట్ ఆధారిటీలో ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు

7వ పేజీ తరువాయి..

దినోత్సవ వేడుకలను ఏటా 15రోజుల పాటు నిర్వహిస్తారు. హిందీ దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర పోర్ట్ నౌక జలరావణ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పోర్టు అధికారులు, ఉద్యోగులకు హిందీలో వ్యాసరచన, వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తారు. హిందీ దినోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా పోర్ట్ చైర్పర్సన్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేస్తారు. ఈకార్యక్రమంలో పిఎస్ఎల్ స్వామి ఐఎఫ్ఎస్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, పోర్టు విభాగాధిపతులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి ..

7వ పేజీ తరువాయి..

పాల్గొన్నారు. జీవిఎంసీ పరిధి 32వ వార్డులో స్థానిక కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, మొక్కల పంపిణీ తోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జీవిఎంసీ పరిధి 33వార్డు కార్పొరేటర్ వసంత లక్ష్మి, జీకె ఆధ్వర్యంలో అన్న సమారాధన, సేవా కార్యక్రమాలు జీవిఎంసీ 37వ వార్డు అధ్యక్షులు గరికిన రవికుమార్ ఆధ్వర్యంలో అన్న సమారాధన, కేక్ కటింగ్ కార్యక్రమం, జీవిఎంసీ 34వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ అన్న సమారాధన కార్యక్రమం, 29వ వార్డు జనసేన నేత మణ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నసమారాధన కార్యక్రమం, 38వ వార్డు అధ్యక్షులు అరుణ్ తోపాటు స్థానిక జన సైనికుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం, 39 వ వార్డు అధ్యక్షులు తాతారావు తోపాటు స్థానిక జనసేన నేత ప్రణీత్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ 15,16 వార్డుల్లో రక్త దాన శిబిరం మొక్కల పంపిణీ కేక్ కటింగ్ కార్యక్రమం, 63 వార్డులో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఫిషింగ్ హార్బర్‌లో గంగమ్మ తల్లి దర్శనం అనంతరం మత్స్యకార నేతలు, మహిళలతో కేక్ కటింగ్ చేసి, రైస్ బస్తాలు పంపిణీ చేశారు. అక్కయ్యపాలెం 26వ వార్డులో 80 ఫీట్‌రోడ్‌లో స్థానిక జేఎస్‌పి ఇన్చార్జి ఉషాకిరణ్, కూటమి నేతలతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. 31వార్డు జనసేన పార్టీ శ్రేణులు సరస్వతి పార్క్ వద్ద జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం, 3 సెప్టెంబర్ 2024


## పోర్ట్ అథారిటీలో ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

హిందీ దినోత్సవ వేడుకలను విశాఖ పోర్ట్ ఆధారిటీ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, ఐఆర్‌టీఎస్ సోమవారం పోర్ట్ పరిపాలనా కార్యాలయ భవనంలోని సాంబమూర్తి ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో అధికార భాష అమలును పర్యవేక్షించడానికి హిందీ మిగతా 6లో

## డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్



### పర్యావరణ పరిరక్షణలో పవన్‌కళ్యాణ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

భీమిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా భీమిలిలో జనసేన నేతలు నిర్వహించిన బీచ్ క్లీన్ అప్ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మిగతా 6లో

## ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు





విశాఖపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేనపార్టీ అధ్యక్షులు సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా సేవా కార్యక్రమాలులో భాగంగా అన్నసమారాధన, చీరల పంపిణీ, మొక్కలు నాటడం, రక్తదానం శిబిరం వంటి అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు మిగతా 6లో

## విక్టరీ ఎట్ సి మెమోరియల్ స్థూపంపై లేజర్ షో అదుర్స్



విశాఖ నగర సముద్ర తీర ప్రాంతంలో విక్టరీ ఎట్‌సి మెమోరియల్ స్థూపంపై ఈస్టరన్ నావెల్ కమాండ్ వీరోచిత యుద్ధ విజయాలకు సంబంధించి అద్భుత మైన లేజర్ షోను ఈస్టన్ నేవెల్ కమాండ్ జీవీఎంసీ సంయు క్తంగా నిర్వహించిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుందని విశాఖ ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. భారత నౌకాదళ చీఫ్ నేవల్ కమాండర్ రాజేష్ పెండార్కర్ విశాఖ జిల్లా కలెక్టర్ ఎం హరేంధిర ప్రసాద్ జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ తూర్పు నౌకాదల అద్భుత విజయాల పరంపరను ప్రదర్శన రూపంలో లేజర్ షో ద్వారా విశాఖ నగర సముద్ర తీర ప్రాంతంలో విక్టరీ ఎట్ సి మెమోరియల్ స్థూపంపై ఈస్టర్న్ నేవెల్ కమాండ్, జీవీఎంసీ సంయుక్తంగా ప్రతివారం ప్రదర్శించేందుకు ప్రణాళికలు చేపట్టడం జరిగదని ఇటువంటి చరిత్ర కలిగిన అద్భుత విజయాలను విశాఖ నగర ప్రజలు విహార యాత్రికులకు లేజర్ షో ద్వారా ప్రతివారం ప్రదర్శించబడుతుందని తెలిపారు. ఈకార్య క్రమంలో విశాఖ నగర మేయర్ గొలగాని హరివెం కటకుమారి తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, విశాఖ పోలీస్ కమిషనర్ ఎస్ భాగ్చి నేవెల్ అధికారులు జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

(విశాఖపట్నం, ప్రభాతవార్త)

## వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా అన్నసమారాధన

### ముఖ్యఅతిథిగా కెకె రాజు



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వైసీపీ శ్రేణులు నాయకులు మాజీ కార్పొరేటర్ మువ్వల పోలరావు, మువ్వల సంతోష్ ఆధ్వర్యంలో పావని ఇన్స్టిట్యూట్ ఫర్ మల్టిపుల్ హ్యాండీక్యాఫ్డ్ అండ్ స్పాస్టిక్స్ లో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు పాల్గొని అక్కడ ఉన్న వికలాగులకు అన్నవితరణ చేశారు. ఈకార్యక్రమంలో యువజన విభాగం నాయకులు ఎం.సునీల్, సెమ్మట్ల వెంకటేష్, రాజు, శ్రావణ్, అశోక్, శ్రీను, వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిలో చిరంజీవి బ్లడ్ బ్యాంక్

### ఈ ఏడాదే ప్రారంభించేలా ప్రయత్నం -భీమిలి ఎమ్మెల్యే గంటా వెల్లడి



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో చిరంజీవి బ్లడబ్యాంక్ ఏర్పా టయ్యేలా కృషి చేస్తానని ఈఏడాది నుంచే దాన్ని మొదలు పెట్టడానికి చిరంజీవితో మాట్లాడు తానని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగంటా శ్రీనివాసరావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సంద ర్భంగా ఎండాడలో సోమవారం ఏర్పాటు చేసిన బ్లడ్ డోనేషన్ క్యాంపులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్బంగా మీడియాతో మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి రామ్‌చరణ్, పవన్‌కళ్యాణ్ తదితరుల పుట్టినరోజుల సమయంలో విశాఖలో 60-70 ప్రాంతంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించాలని సూచిం చారు. ఇప్పటివరకుసినీ స్టార్‌గా రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా పుట్టినరోజు జరుపుకున్న పవన్‌కళ్యాణ్‌కు ఉపముఖ్యమంత్రి హోదాలో చేసుకుంటున్న పుట్టినరోజుఎంతో ప్రత్యేకమైన దనిపేర్కొన్నారు. ఏడాదికి ఒక సినిమాలోనైనా నటించి అభిమానుల కోరిక తీర్చాలన్నారు. అన్యాయంగా చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసినప్పుడు డీలా పడిన పార్టీ శ్రేణులకు పవన్‌కళ్యాణ్ ఇచ్చిన భరోసా కొండంత బలాన్నిచ్చిందని తెలిపారు. ప్రధాని మోడీ సహా ప్రపంచ దేశాల నుంచి ప్రముఖులు హాజరైన అంబానీల వివాహ వేడుకలో పవన్‌కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారన్నారు. ఎన్నికల ఫలితాల్లో వంద శాతం సీట్లలో గెలుపు ఎలా సాధ్యమైందని వారందరూ ఆసక్తితో అడగారని చెప్పారు. పవన్‌కళ్యాణ్ పై ప్రజలుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని వారి ఆదరణ పొందుతారని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం కేక్ కట్ చేశారు. మొక్కలు నాటారు జనసేన నాయకులు పంచకర్ల సందీప్, శాఖారి శ్రీవాస్, టిడిపి నాయకులు నొడగల అప్పారావు, చెట్టుపల్లి గోపీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఆరోపణలను ఖండించిన పల్లా

### 110 బోట్లు ఏర్పాటు, ఎన్‌డిఆర్ఎఫ్ 11 బృందాలు -సహాయం అందిస్తున్న ఆరు హెలికాప్టర్లు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

వరదబాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని అర్థరాత్రి దాటేవరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు మంత్రులు, అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని ముందునుంచే రాష్ట్రంలో కలెక్టర్లందరినీ అప్రమత్తం చేశారని దురదృష్టవశాత్తు వచ్చిన వరదలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. జగన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ విజయవాడలో వచ్చిన వరదలను సహాయం చేయడంలో భాగంగా 110 బోట్లు ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని నుంచి, ఎన్‌డిఆర్ఎఫ్ సుమారు పది బృందాలు, ఆరు హెలికా ప్టర్లు సహాయ కార్యక్రమంలో సహాయం చేస్తున్న సమయంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని సద్విమర్శలు చేయా లని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై రాష్ట్ర టీడిపి అధ్య క్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. వాత వరణశాఖ హెచ్చరికలు పట్టించుకోలేదని చెప్పడం చాలా దారుణం అని అన్నారు. గతంలో కూడా విశాఖ ప్రాంతంలో హుద్‌హుద్ మిగతా 6లో

## వైఎస్సార్ ఒక వ్యక్తి కాదు....వ్యవస్థ..!

### శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒక వ్యక్తి కాదని ఒక వ్యవస్థ అని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సందర్భంగా సోమవారం విశాఖపట్నం బీచ్‌రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి వైఎస్ఆర్‌సీపీ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బొత్స మాట్లాడుతూ వైఎస్సార్‌కు వున్న ప్రజాదరణ దేశంలో మరే సీఎంకు లేదన్నారు. వైఎస్ పేరు చెప్పగానే అనేక సంక్షేమ పథకాలు గుర్తొస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు వైఎస్ హయాంలో మేలు జరిగిందన్నారు. వైఎస్ ఆశయాలను మేమంతా కలిసి ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర వైసీపీ నాయకులు గొల్ల బాబురావు కేకే రాజు, గుడివాడ అమర్‌నాథ్, వరుదు కళ్యాణి తిప్పల గురుమూర్తి రెడ్డి, డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, భాగ్యలక్ష్మి కరణం ధర్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వరద బీభత్సంతో రైళ్ళకు బ్రేక్ ..



### వరద నీటిలో పట్టాలు యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు.. రద్దయిన రైళ్ళు.. రీషెడ్యూల్, రూట్ మార్పు చేయడం ద్వారా నడుస్తున్న రైళ్ళు : డిఆర్ఎం ప్రసాద్

జ్ఞానాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

రైళ్ళ రద్దు కొనసాగుతున్నాయి. ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలో వాల్తేరు డివిజన్ నుంచి పలు రైళ్ల దారి మళ్ళింపు, రద్దు చేయడం జరుగుతోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని కురుస్తున్న వర్షాలకు విజయవాడ పరిసర ప్రాంతాలలో రైలు పట్టాలపైకి వర్షం నీరు చేరడం, పట్టాలు ఇబ్బందులకర పరిస్తితిలో ఉండటంతో తూర్పు కోస్తాతో పాటు దక్షిణ మధ్య రైల్వే పరిదిలోని చాలా రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నాయి. అనేక రైళ్ళు రద్దు చేయబడ్డాయి. రద్దయిన రైలు ప్రయాణికులకు టికెట్టు రద్దు చేసుకుని వెసులుబాటును అదికారులు కల్పించారు. టికెట్లు రద్దు చేసుకునేందుకు విశాఖలో అనేక ప్రదేశాలలో టికెట్లు కేన్సిల్ మిగతా 6లో

## బాస్కెట్ బాల్ పోటీలలో గుడిలివ విద్యార్థుల ప్రతిభ



**ఆనందపురం, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

విద్యాభారతి ఆధ్వర్యంలో గీతం యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన జోనల్ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో మండలంలోని గుడిలోవ పాఠశాల విద్యార్థుల జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఫైనల్ పోటీలో గుడిలోవ విద్యార్థుల జట్టు కర్నూలు విద్యార్థుల జట్టుతో తలపడి విజేతగా నిలిచి నవంబర్ లో గ్వాలియర్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## 4వ ఎల్ పురంలో అయ్యన్న జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం.. మెగా క్యాన్సర్ వైద్య శిబిరం

**గొలుగొండ సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో ఈ నెల నాలుగో తేదీన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మాజీ జడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ తెలిపారు. విశాఖపట్నం చెందిన మహాత్మా గాంధీ క్యాన్సర్ వైద్యాలయం వారి సహకారంతో ఏర్పాటు చేస్తున్న క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ ఎల్ పురం తో పాటు పరిసర గ్రామ ప్రజలు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల్లో పాల్గొనాలని సూచించారు. అలాగే ఈ నెల 4న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మండల పరిధిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శిబిరంలో దాతలు పాల్గొని తద్వారా మరొకరికి ప్రాణదానాన్ని నిలుపుకొని మాజీ జడ్పీటీసీ పేర్కొన్నారు.

## బంధవీధి ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం, డిప్యూటీ వార్డెన్, కమాటీలను సస్పెండ్ చేసిన పీఓ అభిషేక్

**పాడేరు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



ఆశ్రమ పాఠశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ హెచ్చరించారు. జి.మాడుగుల మండలం బంధవీధి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు అదృశ్యమయ్యారని తెలుసుకొని ఆదివారం రాత్రి 10 గంటలకు ఆశ్రమ పాఠశాలను పీఓ అభిషేక్ సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్ బాధ్యతారాహిత్యం పై పి. ఓ.ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ డైరెక్టర్ ఐ. కొండలరావు, ఏ.టి.డబ్ల్యూ.ఓ తిరుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. డి.డి, ఏ టి డబ్ల్యు ఓ ఆశ్రమ పాఠశాలను సక్రమంగా పర్యవేక్షించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. బాలికల అదృశ్యంపై సంబంధం ఉన్న దుంబ్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రాజెక్టు అధికారి ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను పాఠశాలను విడిచి బయటికి ఎందుకు వెళ్లారని ఆరా తీశారు. బంధ వీధి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .సుమిత్ర, డిప్యూటీ వార్డెన్ జానకి, కమాటి పద్మావతులను సస్పెండ్ చేస్తున్నామని పి.ఓ.వెల్లడించారు. ఆదివాసీ భారత్ గ్యాస్ కంపెనీలో పని చేస్తున్న చిన్న బాబు, గోపీచంద్ పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జి.మాడుగుల ఎస్సై ను పి.ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ .కొండలరావు, ఏ టి డబ్ల్యు ఓ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న సీనియర్ నాయకులు మామిడి రాజు

**వి.ఆర్.పురం, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



మండల కేంద్రం రేఖపల్లికి చెందిన మాజీ వైసిపి నాయకులు, పుర ప్రముఖులు మామిడి రాజు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ల గంగిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బురక కన్నారావులు మామిడి రాజుకు పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. మామిడి రాజు కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో మండల స్థాయి నాయకుడిగా పని చేశారు. తదుపరి వైసిపిలో చేరారు. ఈ ఏడాది ఏప్రియల్ నెలలో ఆయన వైసిపి విధానాల నచ్చక ఆ పార్టీ నుంచి వైదొలగారు. వైసిపి నుండి బయటకు వచ్చిన వెంటనే రాజు 2024 ఎన్నికల్లో వైసిపి ఘోరంగా ఓడిపోతుందని, టిడిపి అధికారంలోకి వస్తుందని ప్రచారం చేశారు. ఆయన ప్రచారం చేసినట్టుగానే ఈ ఏడాది మే 13.న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ఘోరంగా ఓడిపోయి, ప్రస్తుతం టిడిపి అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టారు. చంద్రబాబు సిఎం గా ప్రమాణ స్వీకారం చేయటంతో రాజు పెద్దఎత్తున పండుగలను చేసి, అందరికి భోజనాలు పెట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యాల రామారావు, బొర్రా నరసింహారావు, బీరకా సూర్యప్రకాష్, ముత్యాల చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జాముగుడలో వైద్య శిబిరం

**డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల జాముగుడ లో ఫుడ్ పాయిజన్ అయిన సంఘటన అందరికీ తెలిసిందే మూడు రోజులపాటు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి అందరు కోలుకున్నారని వైద్యాధికారి నజీర్ అన్నారు. సోమవారం పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించి అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ జానకి, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్

**మాకవరపాలెం సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తారని ఎంపీపీ రుత్తల లక్ష్మి అన్నారు. ఈ మేరకు సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా మండలంలోని తామరం గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారన్నారు. వైయస్సార్ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా కొండల అగ్రహారంలో శేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు వైఎస్ఆర్ నాయకులు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు చిటికెల రమణ పెట్ల భద్రాచలం రుత్తల సర్పంచ్ కన్నూరు నాయుడు ( బంకు నాయుడు) రుత్తల ఎర్ర పాత్రుడు పెట్ల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**కసింకోట సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



అనకపల్లి జిల్లా కసింకోట మండలం సోమవరం గ్రామం లో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత పెదనాయకు సారధ్యంలో ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా శివాలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద అష్టోత్తర పూజా కార్యక్రమం నిర్వహించి తర్వాత శివాలయం చుట్టూ మొక్కలు నాటిన కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు ..ఈ కార్యక్రమంలో పాలంగారం అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ప్రకాష్, గొంతిన చిరంజీవి రామ్ చరణ్ నాయుడు జెడ్పిటిసి సూర్యనారాయణ తెరపల్లి శ్రీను గొంతిన రాంబాబు. తాలేలు సూరిబాబు కోన మాణిక్యం గొంతిన శివకృష్ణ నారపెద్ది తాతబాబు కర్రి నాగేశ్వరరావు కర్రి రాంబాబు ఇస్సారపు ప్రసాద్ గొంతి కిరణ్ కుమార్ ఫాలోవర్ గొంతిన శివ రాంబాబు పాల్గొన్నారు.

## రేజేటి మారుతి ఆర్థిక సహాయంతో హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**కసింకోట సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



జనసేన అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంలో భాగంగా మారుతి ప్రేమ ఊపిరిగాను రేజేటి మారుతి ఆర్థిక సహాయంతో కసింకోట బీసీ హాస్టల్ పండుగలను దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మారుతి అనుచరులు పాల్గొన్నారు.

## తుఫాను నష్టాలను అధిగమించడానికి ముందస్తు చర్యలు చేపట్టండి

**ఆనందపురం, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



తుఫాను వలన ఏటువంటి నష్టాలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని భీమిలి ఐసీ చార్జి ఆర్డీఓ హస్సేన్ సాహెబ్ ఆదేశించారు. ఆయన సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల వలన నీటి ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని చెప్పారు. గొస్తని పరివాహక ప్రాంతం అయిన బోని గ్రామ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. పాత భవనాలను గుర్తించి సంబంధిత వ్యక్తులను అప్రమత్తం చేయాలన్నారు. పంటలు నీట మునిగితే వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. ఈ సందర్భంగా బోని పంట పొలాలు, గంభీరం రిజర్వాయర్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్యాం ప్రసాద్, ఎంపీడీఓ రామారావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**రక్తదాన శిబిరాలు,విశిష్ఠ స్పందన:**

**పాడేరు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 56వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా. వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తమ నాయకుని పుట్టినరోజు సందర్భంగా సద్భావన పెంపొందించే విధంగా మొక్కలు నాటడం పారిశుద్ధ్యం మెరుగుపరచేందుకు పారిశుద్ధ్య కార్యక్రమం ప్రాణాపాయంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భంగా జిల్లాలోని చింతపల్లి,పాడేరు ప్రాంతంలో పార్టీ ఇన్చార్జ్ డా..వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు జనసేన కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 19 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేశారు. రక్తదానం చేసిన ప్రాణదాతలు కావాలని ప్రజలందరూ అవగాహన కలిగి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా, డాక్టర్ రాజేష్, కోఆర్డినేటర్ లోహితా, సభ్యులు సూర్యారావు సిబ్బంది,జనసేన పార్టీ నాయకులు వప్ప,బొంకుల దివ్యలత తదితరులు పాల్గొన్నారు.

## గిడిజాలలో ఆక్రమణలు తొలగింపు



**ఆనందపురం, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

మండలంలోని గిడిజాల పంచాయతీ పరిధిలోని నీలా కుండీలు వద్ద ఆక్రమణలను సోమవారం అధికారులు తొలగించారు. ప్రభుత్వ స్థలం ఆక్రమణలు పాలైందని పలువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దారు శ్యాం ప్రసాద్ విచారణ జరిపారు . ఈ మేరకు అధికారులు యంత్రం తో ఆక్రమణలను కూల్చి వేశారు.

## అడ్డతీగల మండలంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**అడ్డతీగల, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా అడ్డతీగల మండలంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ తాటికొండ రాజేంద్ర ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక అడ్డతీగల పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జన్మదినం సందర్భంగా భారీ కేక్ కటింగ్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పాలు పంచారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఎల్లవరం గ్రామంలో స్థానిక షిరిడి సాయి బాబా ఆలయం వద్ద టిడిపి నాయకులు అక్కపల్లి చిన్ని బాబు, నడిగట్ల రమేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎల్లవరం ప్రభుత్వ హాస్పటల్లో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసి హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ గోపి సీతామహాలక్ష్మి, టిడిపి నాయకులు అక్కపల్లి చిన్ని బాబు, నడిగట్ల రమేష్, స్టూడియో రాజు తదితరులు పాల్గొన్నారు.అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో ఉసిరి ,నేరేడు ,చింత, జామ ,మొదలైన రకాల మొక్కలను నాటారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో 50 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల టిడిపి అధ్యక్షుడు జర్తా వెంకట రమణారెడ్డి, బిజెపి జిల్లా సెక్రెటరీ ఈరోజి స్వప్న కుమారి, అడ్డతీగల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తీగల ఇంద్రాదేవి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వడ్డీ రాంబాబు మహిళా అధ్యక్షురాలు రత్నకుమారి, టిడిపి మండల మాజీ అధ్యక్షులు వంకా సతీష్, ఎడ్ల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు చదువు రామకృష్ణ, నెంబర్ అప్పారావు, బోండ్ల ప్రభాకర్, చిట్టోజి బాపనమ్మ, ఆనందరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గొర్లె సాగర్, పొడుగు సాయి, వెంకటేష్, బాబి ,అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమానికి 23 ఫిర్యాదులు



**అనకాపల్లి, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 23 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని పరిశీలించారు.ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై దివ్య పాల్గొన్నారు.

## తుపానుపై సర్వే చేసి వివరాలు ఇవ్వండి

**రాజవొమ్మంగి సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



ప్రస్తుత, రాబోయే తుపాను వలన జరిగే నష్టంపై సర్వే చేసి వివరాలను ఇవ్వాలని మండల తహసీల్దారు కె.వెంకటరమణ, ఎంపీడీఓ ఎల్ .యాదగిరేశ్వరరావు లు వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులకు సూచించారు..సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ గ్రామాల్లో తుపాను వల్ల నష్టం జరిగే మట్టి ఇల్లు, శిథిలావస్థకు చేరిన పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆశ్రమ వసతి గృహాలు, ప్రభుత్వ భవనాలను గుర్తించాలన్నారు. ప్రజలకు అవసరమైన బ్రిడ్జి లు, కల్వర్టులు, చప్టాలను గుర్తించి సర్వే లో నమోదు చేసి ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు కరక వెంకటరమణ, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దారు అల్లు సత్యనారాయణ, వీఆర్వో లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో వైద్యశిబిరాలు



**రాజవొమ్మంగి సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

బడదనాంపల్లి పంచాయితీ అమ్మిరేకుల, కొత్తవీధి, కిమ్మలగడ్డ గ్రామాల్లో సోమవారం రాజవొమ్మంగి పి.హెచ్.సి డా.సుష్మ ఆధ్వర్యంలో వైద్యశిభిరాలను నిర్వహించారు. మూడు గ్రామాల్లో 82 మంది గర్భిణీలు, బాలింతలకు బీపీ, సుగర్ వ్యాధుల వారికి యం. ఎల్. హెచ్.పి సంపత్ వైద్య పరీక్షలను చేసి మందులను అందించారు.. సీజనల్ వ్యాదుల పట్ల తగు జాగ్రత్తలను పాటించాలని, దోమతెరలను వినియోగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో .సి.హెచ్.ఓ. సంపత్, హెచ్.వి రమాబాయి, హెల్త్ అసిస్టెంట్ నానిబాబు, ఏ. ఎన్. ఎం బాలమ్మ, 104.డి.ఇ. ఓ. శ్రీనివాస్, పై లెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు సత్యవతి, సీతాదేవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



**దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

దుంరిగూడ మండల కేంద్రంలో ఘనంగా దివంగత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుంబ్రి గూడ మండల కేంద్రంలో వర్ధంతి వేడుకలు నిర్వహించి దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాకా ఈశ్వరి, జెడ్పిటిసి సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, లలిత,మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఎంపీటీసీలు వరహాలమ్మ, రామారావు, సర్పంచులు నాగేశ్వరరావు, వెంకట్రావు, హరి, వైసీపీ సీనియర్ నాయకులు బాకా సింహాచలం, అశోక్ కుమార్, ఉప సర్పంచ్ జగ్గు నాయుడు, ముఖ్య నాయకులు శ్రీరాములు, గణపతి పాల్గొన్నారు.

## వరద బాధితులకు దివీస్ చేయూత



**భీమునిపట్నం సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

తుఫాన్ దృష్ట్యా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో విజయవాడలో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.పలు కాలనీలు వరద ముంపునకు గురయ్యాయి. ఈ పరిస్థితులలో అనేక కాలనీలలో ప్రజలు, పిల్లలు, వృద్ధులు భోజన సౌకర్యం లేక అల్లాడిపోతున్నారు అని వార్తలు వెలువడుతున్న తరుణంలో దివీస్ యాజమాన్యం వెంటనే స్పందించి ప్రతి రోజూ 1,70,000 మందికి పైగా ప్రజలకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం సాయంత్రం భోజనాలను హరే కృష్ణచారిటబుల్ ఫౌండేషన్, ఏ.పీ, అక్షయ పాత్ర అనుబంధ సంస్థ వారిచే అందజేయుటకు పూర్తి ఏర్పాట్లు చేసిందని అవి సోమవారం నుండి ప్రభుత్వం సూచించిన ప్రాంతాలలో అవసరమైన ప్రజలకు స్వయంగా అందజేస్తున్నామని దివీస్ సంస్థ ఎం.డి. తెలియజేసారు. ఇటువంటి విపత్కర సమయంలో ముందుగా ఆపన్న హస్తాన్ని అందిస్తున్న దివీస్ సంస్థ వారికి హరే కృష్ణచారిటబుల్ ఫౌండేషన్, ఏ.పీ, అక్షయ పాత్ర అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, మంగళగిరి క్లస్టర్, సంస్థ ప్రతినిధి శ్రీమాన్ వంశధార దాస కృతజ్ఞతలు తెలిపారు. వార్తల ద్వారా తెలుసుకుని వెంటనే స్పందించి ముంపు ప్రాంత వాసలకు అక్షయ పాత్ర అనుబంధ సంస్థ ద్వారా ఆహారాన్ని అందించేందుకు సహకరిస్తున్న దివీస్ యాజమాన్యాన్ని ప్రభుత్వ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆహారాన్ని 3 పూటలా రానున్న 5 రోజులపాటు లేదా అవసరమైన మేరకు సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయలు అంచనా విలువైన ఆహారాన్ని తయారు చేయించి విజయవాడ పరిసర ముంపు ప్రాంత వాసులకు అందజేయుటకు పూర్తిగా సంసిద్ధంగా ఉన్నామని సంస్థ ఎం.డి. డా"మురళీ కృష్ణ దివి తెలియజేసారు.


## అరకులోయలో ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు

**అరకులోయ, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



అరకలోయలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు అరకులోయ లో ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజరాణి, వైసిపి నాయకులు వైయస్సార్ వేడుకను ఘనంగా జరిపారు. ముందుగా స్థానిక నాలుగు రోజులు జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనుజరాణి, అరకు మాజీ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, వైసిపి అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ ఇన్చార్జి, యువ నాయకుడు రేగం చాణక్య తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అరకు ఏరియా ఆసుపత్రికి చేరుకొని అక్కడి రోగులను పరామర్శించి, వారికి పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో గిరిజనులకు మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, ఎంపీటీసీ దురియా ఆనంద్, దుంబ్రిగుడ జడ్పిటిసి జానకమ్మ, ఏం పి పి ఈశ్వరి, రామ్మూర్తి, పద్మాపురం సర్పంచ్ పెట్టెలి సుస్మిత, నాయకులు నర్సింహ మూర్తి, సింహాచలం ,, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఎల్ బి కిరణ్ కుమార్, బి సి సెల్ జిల్లా అధ్యక్షులు గెద్దం నరసింగరావు , పెట్టెలి శుక్ర, అప్పలస్వామి , తిరుపతిరావు, ముఖి చిన్న సాంబయ్య , కొండలరావు , పుష్ప, సుమిత్ర, డీజే బాలు , బి శ్రీను, సోషల్ మీడియా ప్రతినిధి రంజిత్ కుమార్ , పార్టీ ప్రతినిధులు, అరకు, దుంబ్రిగుడ మండలాల మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు , వివిధ ప్రభుత్వ నామినేటెడ్ హోదాలో ఉన్న చైర్మన్లు, మండల, పంచాయతీ స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అత్తను కర్రతో కొట్టి చంపిన కోడలు



**రాజవొమ్మంగి సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

అత్తను కర్రతో కోడలు కొట్టి చంపిన సంఘటన రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగింది. రాజవొమ్మంగి ఎస్.ఐ. వెంకయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండపల్లి గ్రామానికి చెందిన ఈకా లక్ష్మి(55) సం. ను ఆమె కోడలు జ్యోతిని తరుచుగా అక్రమ సంబందంతో అనుమానించడం, పింఛను సొమ్ములు ఇవ్వకపోవడంతో కర్రతో కొట్టి చంపినట్లు మృతురాలి సోదరుడు గంగరాజు మాడుగుల మండలం వడ్డగండి గ్రామానికి చెందిన యం. గంగయ్య రాజవొమ్మంగి పోలీసులకు సోమవారం పిర్యాదు చేశారన్నారు. సోమవారం ఆప్రాంతానికి రాజవొమ్మంగి సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు, ఎస్.ఐ వెంకయ్య పరిశీలించారు. మృతదేహాన్ని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు. జ్యోతి పరారీలో ఉందని ఎస్.ఐ అన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఎనిమిది గ్రామాలకు వెళ్లే బిటి రహదారి గండి...

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**





తీవ్రంగా కురిసిన వర్షాలు వల్ల రాజవొమ్మంగి మండలం ఓగిపాలెం సమీపంలో బి.టి.రహదారికి గండి పడినట్లు వాతంగి ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్ తెలిపారు. ఈరహదారి ఆధారంగా ఓగిపాలెం, ఓకుర్తి, బట్టావారివీది, లోదొడ్డి, పూదేడు, పాకవెల్తి, కొత్త పూదేడు, కిండంగి గ్రామాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. జడ్డంగి గ్రామ వాల్మీకి నగర్ కు చెందిన చల్లా లక్ష్మీ కాంతంకు చెందిన తాటాకు ఇల్లు దెబ్బతింది. ఈ ఇంటిలో ఆమె కుమారుడు గంగరాజు నివాసం ఉంటున్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**వి.ఆర్.పురం, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలోని గ్రామ గ్రామాన జనసైనికులు ఘనంగా నిర్వహించారు.పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, పార్టీ స్థూపాల వద్ద కేక్ కత్తిరించి,పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం రేఖపల్లి,జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మాట్లాడారు. జన సైనికులు సేవాకార్యక్రమాలను తరచు నిర్వహిస్తుండాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, కొత్తూరి శేషు,యూత్ నాయకులు ముంజపు సాయిరామ్,ముత్యాల దుర్గాప్రసాద్,మండల సహాయ కార్యదర్శి ముంజపు శ్రీరామ్, నవీన్,చక్రపాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్ఆర్‌కు ఘన నివాళలు



**దేవీపట్నం, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం ఇందుకూరుపేట మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి గారి 15వ వర్ధంతి సందర్భంగా నివాళలు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా దేవిపట్నం zptc సిరసం సత్యవేణి పెద్దబ్బు,asr జిల్లా వైఎస్ఆర్ ఉపాధ్యక్షుడు కందుల బాబ్జి, కట్ట సత్యనారాయణ, గారపాటి మురళీకృష్ణ, నందూరి సీతారామ్, కోమలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పవన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



**దేవీపట్నం, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా దేవీ పట్నం మండలం జనసేన అధ్యక్షులు చారపు వెంకట రాయుడు ఆధ్వర్యంలో జనసైనికులు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆచరిస్తూ మనం ఇచ్చే రక్తదానం వల్ల మరొకరి ప్రాణం నిలబడుతుందని నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది రక్తదానం చేసిన జనసైనికుల పేర్లు కొమరం దొరబాబు కారం శివయ్య దేవులూరి మనోజ్ కుమార్ తుర్రం సత్తిబాబు అన్నిక నాగసాయి కొమరం శ్రీనివాస్ దొర తుర్రం రామ్ కుమార్ తదితర జనసైనికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## అట్టహాసంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు.. భారీ అన్న సుమారాధన

**నక్కపల్లి, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ నాయకత్వంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకుడు మన రాష్ట్రంలో పుట్టడం మనందరి అదృష్టం అయితే ఆయన మరణించిన అనంతరం ప్రతి ఒక్కరు గుండెల్లో దేవుడయ్యారని అటువంటి వ్యక్తి మరొకరు ఉండరని అన్నారు. అనంతరం 1000 మంది వరకు ఏర్పాటు చేసిన అన్నదాన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఉప సర్పంచ్ వీసం రాజు, ముద్ద శ్రీను ,పార్టీ జిల్లా మండల నాయకులు సురకాసుల గోవిందు, పొడగట్ల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి హరిబాబు, గొర్ల గోవిందు ,ఎల్లేటి సత్యనారాయణ ,అల్లాడ కొండబాబు, కర్రి బాబ్జి, దేవవరపు వెంకట సత్తయ్య, కొలనాటి బుజ్జి దేశెట్టి గంగా నాగేశ్వరరావు, సురేష్ మాడెం రాజు ,గిడుతూరి నాగబాబు లతోపాటు పలువురు నాయకులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా ఉపమాక గ్రామంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి నాయకత్వంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## కొండవాలు ప్రాంతాలలో పర్యటించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం,సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా కొండవాలు ప్రాంతాలలో పలుచోట్ల కొండ చరియలు విరిగిపడిన సందర్భంగా జోన్-2 లో వికలాంగుల కాలనీ, స్వయం కృషి కాలనీ ప్రదేశాలను జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ సోమవారం 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, 2వ జోనల్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో కమీషనరు ముందుగా జోన్-2, వార్డు 5లో కొమ్మాది జంక్షన్ సమీపం లో వికలాంగుల కాలనీ, స్వయం కృషి కాలనీ లలో ప్రమాదస్థితికి గురైన పలు రక్షణ గోడలను పరిశీలించారు. అనంతరం 9వ వార్డు విశాలాక్షినగర్ లో రామాలయం ఎదురుగా విరిగిపడిన కొండచరియ ప్రాంతాలను పరిశీలించారు. వికలాంగుల కాలనీ, స్వయం కృషి కాలనీ, విశాలాక్షినగర్ రామాలయం ప్రాంతం లో కూలిన రక్షణ గోడలను వెంటనే పునర్నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజు ను కమీషనరు ఆదేశించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల నివాసిత ప్రజలను అప్రమత్తం చేస్తూ వారు భయాందోళనలకు గురికాకుండా అవసరమగు సహాయక చర్యలు జివిఎంసి చేపడుతుందని వారికి భరోసాను కల్పించాలని జోనల్ కమీషనరు శైలజావల్లిని కమీషనరు ఆదేశించారు.ఈ సందర్భంగా కమీషనరు మాట్లాడుతూ నగరం లో భారీ వర్షాలు పడుతున్న కారణం గా ప్రజలకు అందించు సహాయక చర్యలు దృష్ట్యా, నగరం లో 2,5,6,8 జోన్ల పరిధిలోగల 29 వార్డులలో పలు కొండవాలు ప్రాంతాలు గుర్తించడమైనదని, ఆయా ప్రాంతాలలో గల 10,620 ప్రజలకు జివిఎంసి అన్ని జోన్ల లో అన్ని మౌళిక సదుపాయాలతో సహాయక చర్యలు అందించుటకు 80 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి జివిఎంసి యంత్రాంగం సంసిద్దంగా ముందస్తు చర్యలను చేపట్టిందని కమీషనరు తెలిపారు. ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజినీరు శాంతిరాజ్, ఎ.ఎం.ఒ.హెచ్-2 డా.ఎన్.కిషోర్, సహాయక ఇంజినీరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..

**నక్కపల్లి, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నక్కపల్లి తో పాటు పాయకరావుపేట నియోజకవర్గం లో పలు గ్రామాలతో పాటు అన్నిచోట్ల సోమవారం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు జనసైనికులు కేకులు కట్ చేసి మొక్కలు నాటే కార్యక్రమాలు తోపాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పలుచోట్ల పేదలకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ గెద్దం బుజ్జి, మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తోట నగేష్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అడ్డతీగల మండలంలో ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి




**అడ్డతీగల, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త**

వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అడ్డతీగల మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల వైయస్సార్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. అడ్డతీగల మండల ఎంపీపీ బొడ్డపాటి రాఘవ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాఘవ మాట్లాడుతూ పేద ప్రజల హృదయాలలో దివంగత నేత వైయస్ రాజశేఖర్, అడ్డతీగల జడ్పిటిసి మద్దాల వీర్రాజు వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సొసైటీ ప్రెసిడెంట్ తోట రాజేశ్వరరావు, అడ్డతీగల జడ్పిటిసి మద్దాల వీర్రాజు, అడ్డతీగల పంచాయతీ ప్రెసిడెంట్ పప్పుల చిట్టెమ్మ, వైస్ ప్రెసిడెంట్ ముప్పనశెట్టి శ్రీనివాస్, వార్డు నెంబర్ మిర్తివాడ రాజబాబు, నక్కా మోహన్,నిమ్మల శ్రీను , అడపా పెద్దకాపు, జను మహంతి శ్రీనివాస్, చెల్లె రాజు, దేవుడు, గంగాధర్, రాజు, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల అంకితభావం సీఐ రామకృష్ణ సొంతం

**- పీఎం పాలెం పిఎస్ ను ఉత్తమ స్టేషన్ గా తీర్చిదిద్దారు**

**- వి.ఆర్ కి సరెండర్ పై సర్వత్ర విమర్శలు**



(విశాఖ క్రైం- ప్రభాతవార్త ): విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న పీఎం పాలెం సిఐ వై రామకృష్ణ వీఆర్ కి బదిలీ కావడం స్థానికంగా చర్చనీయంగా మారింది. పీఎం పాలెం సిఐగా రామకృష్ణ బాధ్యతలు చేపట్టిన వెంటనే తనదైన శైలిలో రాజకీయ పార్టీలకతీతంగా విధులు నిర్వహించి స్థానిక ప్రజల మన్ననలను పొందారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా ఏరోజుకారోజు పరిష్కరించడంలో రామకృష్ణ దిట్ట. అదే విధంగా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు పట్ల మర్యాదపూర్వకంగా మెలిగి ఫ్రెండ్లీ పోలీసింగ్ కి వన్నె తెచ్చారు. అలాగే స్థానిక ప్రజా సంఘాలు మహిళా సంఘాల నేతలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని శాంతిభద్రతల నివారణకు తనదైన శైలిలో రామకృష్ణ కృషి చేశారు. ముఖ్యంగా పీఎం పాలెం పరిధిలోని గంజాయి, డ్రగ్స్ నివారణకు రామకృష్ణ అడ్డుకట్ట వేశారు. ఇందులో భాగంగా కాలేజీలు, పాఠశాలలలో మత్తు పదార్థాల నివారణకు విద్యార్థులకు పలుమార్లు అవగాహన సదస్సులు రామకృష్ణ నిర్వహించారు. అలాగే కిడ్నాప్ కేసులను రామకృష్ణ చాలెంజ్ గా తీసుకొని నిందితులను పట్టుకోవడం విశేషం. వీటితో పాటు అనేక ఛాలెంజింగ్ కేసులను రామకృష్ణ ఛేదించారు.

**రాజకీయ పార్టీలకు అతీతంగా విధులు...**

సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలకు అతీతంగా రామకృష్ణ విధులు నిర్వహించి మంచి పేరు సంపాదించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ఇరు పార్టీల నేతలతో రామకృష్ణ చర్చించి శాంతిభద్రతలకు బంగం వాటిల్లకుండా తనదైన శైలిలో కృషి చేసి రాజకీయ పార్టీల నేతల ప్రశంసలు అందుకున్నారు.

**ఉత్తమ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ గా పీఎం పాలెం పోలీస్ స్టేషన్...**

గత సిపి రవిశంకర్ అయ్యర్ పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పనితీరును చూసి నగర కమిషనరేట్ పరిధిలోనే ఉత్తమ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ గా పీఎం పాలెం పోలీస్ స్టేషన్ ను గుర్తించి ప్రశంసలు కురిపించారు. అప్పుడు వైసిపి అధికారంలో ఉన్నప్పటికీ ఏ పార్టీకి అనుబంధంగా కాకుండా నిజాయితీగా పోలీస్ విధులను నిర్వహించడం విశేషం.విధుల పట్ల అంకితభావంతో పనిచేసే రామకృష్ణను ఈ విధంగా బదిలీ చేయడం సరికాదని అక్కడి పోలీస్ సిబ్బంది బహటంగా చెప్తుండడం గమనార్హం.

## వైయస్సార్ సేవలు చిరస్మరణీయం

### నివాళులర్పించిన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు:



పాడేరు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

దివంగత మహానేత,కీ..శే.. డా.వై ఎస్ రాజశేఖర రెడ్డి 15వ వర్ధంతిని పాడేరులో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. డా.వై ఎస్ ఆర్ వర్ధంతి పురస్కరించుకుని పాడేరు పాత బస్టాండ్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పూలదండలు వేడి ఘనంగా నివాళు లు అర్పించారు.అలాగే ఎమ్మెల్యే తి పాటు వైసిపి నాయకులు,కార్యకర్తలు విగ్రహానికి పుల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాడేరు ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్లో రోగులకు పాలు రొట్టెలు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్స్య రాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా చేపట్టి రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మంగ్లన్న దొర, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు గబ్బడి చిట్టిబాబు, ఎఎంసి చైర్మన్ కుత%శీ%గి సూరిబాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు, జిల్లా పార్టీ సభ్యులు సిరగం దసమూర్తి,ఎంపీటీసీలు, కుంతురు నరసింహ మూర్తి, లకే రామక్రిష్ణ పాత్రుడు, ముదిలి సత్యనారాయణ, సర్పంచులు వంతాల రాంబాబు, గొల్లోరి నీలకంతం, సోమేలి లక్ష్మణ రావు, గల్లెలి లింగమూర్తి, జి.ఈశ్వర రావు, వంతాల నరేష్,వైసీపీ నాయకులు పలాసి రాంబాబు,సూర్యనారాయణ, పాంగి నాగరాజు, మదేలా మోహన్ రావు, సోమెలి కొండబాబు, కొర్ర బాలరాజు, మినుముల కన్నా పాత్రుడు,బూర మహేష్, డిపి రాంబాబు, బోనంగి రమణ, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

## పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కొణతాల మాజీ ఎమ్మెల్యే పిలా

కసింకోట సెప్టెంబర్, 02, ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ అయినా కశింకోట పంచాయతీ కార్యాలయాన్ని శాసన సభ్యులు లికొణతాల రామకృష్ణ లి , మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి లిపీలా గోవింద సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా.ఉద్యోగుల హాజరు పట్టిని పరిశీలించి, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కశింకోటలో నూతనంగా నిర్మించి ,అక్రమంగా కేటాయించిన షాపుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.వేలం పాట వేయకుండా అక్రమంగా షాపులను కేటాయించి, ప్రభుత్వానికి , పంచాయతీకి చెందాల్సిన ఆదాయాన్ని గండికొట్టినందుకు పంచాయతీ %జుఉ% పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం కశింకోట శారదా నది ఒడ్డున ఉన్న వాటర్ ట్యాంకులను వారు పరిశీలించారు. వెంటనే కొత్తగా నిర్మించిన వాటర్ ట్యాంకును వాడుకలోకి తీసుకురావాలని,ప్రజలందరికీ పరిశుభ్రమైన త్రాగునీటిని అందించాలని ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ లో బాగంగా ఇంటింటికి మంచినీటి కుళాయి కనెక్షన్లు వెయ్యాలని అధికారులను ఆదేశించారు.కశింకోటలో పంచాయితీ షాపుల కేటాయింపులో జరిగిన అవకతవకలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

సోమవారం రాజవొమ్మంగి మండలంలో కూటమి నేతలు సంయుక్తంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. దూసరపాము ఎంపిపి పాఠశాల ఆవరణలో. రాజవొమ్మంగి సర్పంచ్ రమణి, బొదిరెడ్డి త్రిమూర్తులు, గొల్లపూడి పెద్దిరాజు, తాము సూరిబాబు లు మొక్కలను నాటారు.రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ లో మొక్కలను నాటి, పిహెచ్ సి లో రోగులకు రొట్టెలను పంపిణీ చేశారు. సాయంత్రం దూసరపాము గ్రామంలో నియోజకవర్గ కూటమి సమన్వయ కర్త కుర్ల రాజశేఖర్ రెడ్డి జనసేన పార్టీ జెండాను ఎగురవేశారు. దూసరపాము పంచాయితీ జనసేన పార్టీ ఇంచార్జి జానకి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన ఆరుగురు యువకులు జనసేన పార్టీలో చేరారు. వీరికి రాజశేఖర్ రెడ్డి పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. దూసరపాము లో పుట్టినరోజు కేక్ ను ఎం.పి.టి.సి నల్లా సత్యనారాయణ కట్ చేసి పంపిణీ చేశారు రాజవొమ్మంగిలో రాజశేఖర్ రెడ్డి కేకును కట్ చేసి పంచారు, జడ్డంగిలో కూడా పుట్టినరోజు కేక్ లను కట్ చేసి అందరికి పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బోదిరెడ్డి త్రిమూర్తులు, తాము సూరిబాబు, గొల్లపూడి పెద్దిరాజు, చీడిపల్లి అప్పారావు, పి.వి.ఎస్.అప్పారావు, కొచ్చా లోకేష్, కోన గణేష్, ఎం పిటి.సి నల్లా సత్తిబాబు, జెట్టి మధు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుక



గొలుగొండ సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి మండలంలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. వైయస్ చూపిన బాటలోనే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పయనిస్తున్నారని నాయకులు అన్నారు. చీడిగుమ్మల గ్రామంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీటీసీ లెకుల అప్పలనాయుడు పూలమాలవేసి నాయకులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. ఏ ఎల్ పురం లో సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సుజాత, ఎంపీటీసీ బుల్లి ప్రసాద్ తో స్థానిక నాయకులు తో కలిసి నివాళులర్పించారు. జోగుంపేట కోడలి లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు స్థానిక నాయకులు తో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చోద్యం వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ స్థానిక నాయకులతో కలిసి సార్ విగ్రహానికి పూలమాలు వేశారు. గొలుగొండలో సర్పంచ్ కొసిరెడ్డి నాయుడు స్థానిక నాయకులు తో కలిసి వైయస్సార్ కు నివాళు లర్పించారు. లింగంపేటలో వైయస్సార్ చిత్రపటానికి స్థానిక నాయకులు అర్పించారు. సిహెచ్ నాగపురంలో సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు స్థానిక నాయకులతో కలిసి వైయస్సార్ కు నివాళులర్పించారు, సర్పంచ్ వంపరి సత్యం నాయుడు స్థానిక నాయకులతో కలుపుకొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పర్యటించిన "తాసిల్దార్"



నక్కపల్లి, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలం లోని పలు గ్రామాల్లో సోమవారం తాసిల్దార్ అంబేద్కర్ పర్యటించారు. సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్నటువంటి సైక్లోన్ సెంటర్స్ అన్నింటిని పరిశీలించి వాటిలో ఉన్న సదుపాయాలన్నిటిని చూశారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మండలంలో ఉన్నటువంటి బాలికల రెసిడెన్షియల్ స్కూల్స్ ని పరిశీలించి భోజన వసతిని పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యార్థినులు సందర్భించి వాళ్ళకి ప్రస్తుత వాతావరణం బట్టి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా కాచిన నీళ్ళని త్రాగాలని అలాగే వేడిగానే భోజనం చేయాలని, విపరీతం జ్వరము కాని దగ్గు కాని రొంప కాని వెంటనే డాక్టర్లు సంప్రదించాలని ప్రిన్సిపల్ సుచిత్రకు ఆదేశించారు.

## దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని,రేఖపల్లిలోని వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద సోమవారం ఆపార్టీ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఆ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆ పార్టీ సీనియర్ నాయకులు చిక్కాల బాలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి సత్తిబాబు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. వైఎస్ఆర్ భౌతికంగా లేకపోయినా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పార్టీ శ్రేణులు తాము అధికారంలో లేమనే నిరుత్సాహాన్ని విడనాడి, ప్రజల పక్షాన సమస్యల పరిష్కారానికై పోరాడాలని పిలుపు నిచ్చారు. అదే వైఎస్ఆర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని ఉద్ఘాటించారు. అనంతరం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చినమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు,రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రామ, పార్టీ మండల నాయకులు బొడ్డు సత్యనారాయణ, ముత్యాల గౌతమ్, కోటం జయరాజు, రేపు బాలరాజు, వీఎం కాంతారావు, మోడెమ్ నరేష్, రాంబాబు,జొన్నాడ నాగు, వద్దాపు రాజారావు,కోట్ల సత్యనారాయణ,గుటాల ముత్యాల రావు,గుటాల నవీన్, మాచర్ల వెంగలరావు,ముత్యాల బాలు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి ఆర్డీవో "జయరాం"..



నక్కపల్లి, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుఫాను పరిస్థితులపై ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉండేటట్లు ప్రజలకు ఎలాంటి సహాయ చర్యలు చేపట్టేటట్లు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ జయరాం కోరారు. నక్కపల్లి ఎండిఓ కార్యాలయంలో సోమవారం సాయంత్రం తుఫాను పరిస్థితులపై సంబంధిత నియోజకవర్గస్థాయి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కడ మురుగునీరు ఉండకూడదని వీలైనంత వరకు బ్లీచింగ్ పౌడర్ ద్వారా వేడి నీళ్ళ తాగేటట్లు వేడివేడి ఆహారం తీసుకోవాలన్నట్లు ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎండిఓ వి. శ్రీనివాసరావు తాసిల్దార్ అంబేద్కర్, జవహర్ జానకి, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఉమా ప్రసాద్, జేఈ నాగభూషణం, ఉప తాసిల్దార్ వైజయ, ఆర్ఐ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో పలుచోట్ల మొక్కలు నాటు కార్యక్రమం

భీమునిపట్నం సెప్టెంబర్, 02, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా భీమిలి మండలం టి .నగరపాలెం గ్రామపంచాయతీలో సోమవారం జనసేన పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద అంగన్వాడి స్కూల్ వద్ద దేవాలయం వద్ద విలేజ్ క్లినిక్ వద్ద పలుచోట్ల వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. సచివాలయం సిబ్బందికి స్వీట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో %ఱుఱు% జిల్లా కమిటీ సభ్యులు రాఘాని సురేష్ కుమార్ %ఱుఱు% భీమిలి మండల సెక్రెటరీ పొట్నూరు కొండబాబు %ఱుఱు% గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఇడిపిల్లి నానాజీ గ్రామ సర్పంచ్ పొట్నూరు చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ పొట్నూర్ రాము మాజీ సీటీ కాలువ సంగం అధ్యక్షుడు తమ్మిన వెంకటరమణ పాత్రుడు టిడిపి సెక్రెటరీ పొట్నూరు రాము టిడిపి యువ నాయకులు కోరాడ రామకృష్ణ %ఱుఱు% గ్రామ ఉపాధ్యక్షులు శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తమ్మిన ఎల్లారావు ,సెక్రటరీలు %ఎ%. వెంకట్ %ఎ%, వెంకట అప్పారావు,%ఎ%. అప్పలరాజు %ఱూ% సీనియర్ నాయకులు ఆర్ .ఉదయ్ కుమార్ టీ. ఎల్లారావ్ , టీ. బుచ్చిరాజు %ఱ%. రమణ జి. జి.నాయుడు టి. రమేష్ %ఱూ% యువ నాయకులు పి. ప్రశాంత్ ఓ.శ్యామ్ %ఎ%. అప్పారావు రమణ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలు గ్రామాన్ని దత్తత తీసుకోవాలి: కలెక్టర్ దినేష్‌కుమార్



పాడేరు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

అంగన్వాడీలు వారు పనిచేస్తున్న గ్రామాన్ని దత్తత తీసుకొని అక్కడ మాతా శిశు మరణాలు జరగకు0డా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. సోమవారం రాష్ట్రీయ పోషణ్ మాహ్ (జాతీయ పౌష్టికాహార మాసోత్సవం) సందర్భంగా స్థానిక కాఫీ హౌస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరుగు ఈ మాసోత్సవాలలో పిల్లలకి, యుక్త వయసు ఆడ పిల్లలకి, గర్భిణీలకు రక్త హీనత శిభిరాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పిల్లల ఎదుగలపై దృష్టి సారించి వారి ఎదుగుదలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భం ధరించిన మూడవ నెలలో తప్పనిసరిగా నమోదు చేయకపోవడం, డాక్టర్లు, ఎఎన్ఎ0లు, ఆశా వర్కర్లు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటించకపోవడం, బాల్య వివాహాలు, రక్త హీనత, కొత్త జంటలకు అవగాహన లేకపోవడం తదితర కారణాల వల్ల మాతా శిశు మరణాలు జరిగే అవకాశం ఉందని కలెక్టర్ విశ్లేసించారు. వాటి నివారణకు ప్రతి అంగన్వాడీ కార్యకర్త గ్రామాన్ని దత్తత తీసుకుని తన ఊరిలో మాతా శిశు మరణాలు జరగకూడదన్న సంకల్పంతో కృషి చేయాలని కలెక్టర్ హితభోద చేసారు. అంగన్వాడీలు ప్రతి వారం గర్భిణని సందర్శించాలన్నారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే సంబంధిత అంగన్వాడి పై కటిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు సామూహిక అన్న ప్రాసనలను కలెక్టర్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాషా, డిఇఓ పి. బ్రహ్మాజీ, డిఎస్ఓ టి. వెంకటేశ్వర్లు, డిటి ప్రశాంత్, పాడేరు డివిజన్ సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన పనులకు బిల్లులు ఇప్పించండి మహాప్రభో...!

### ఇంజనీరింగ్ శాఖపై కాంట్రాక్టర్ రాజుబాబు ధ్వజం



కొయ్యూరు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

చేసిన పనులకు బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయానని, తనకు ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు ఇప్పించాలని మండలంలోని దొడ్డవరం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు కోరుతున్నారు. బిల్లులు చెల్లించాలని కోరితే, కమిషన్ల కోసం మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ డిమాండ్ చేస్తున్నారని, కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు తీవ్రస్థాయిలో ఆరోపించారు. తాను గత కొన్నేళ్లుగా వివిధ ప్రభుత్వ డెవలప్మెంట్ కాంట్రాక్టు పనులను చేస్తూ జీవన ఉపాధి సాగిస్తున్నానని, అయితే తాను చేసిన కాంట్రాక్ట్ పనులకు సకాలంలో బిల్లులు చెల్లించేందుకు తనకు కమిషన్లు ముట్ట చెప్పాలని ఎస్ఎంఐ జెయి రామకృష్ణ డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. రూ. 10 లక్షలతో తాను తాను చేసిన బూదరాళ్ల దూరపాలం చెక్ డాం పనికి సంబంధించి, బిల్లులు చెల్లించకుండానే, చనిపోయిన తన కుమారుడికి బిల్లులు అందించానంటూ జెయి చెబుతున్నారని ఆరోపించారు. రూ. 5 లక్షల దొడ్డవరం అంగన్వాడి బిల్డింగ్ పనికి సంబంధించి, తనకు సగం కమిషన్ గా అంటే ఎలా? అని కాంట్రాక్టర్ ప్రశ్నించారు . రాజేంద్రపాలెం వెటర్నరీ భవనానికి సంబంధించి తనకు రావాల్సిన రూ. 4 లక్షలు బిల్లులు చెల్లించకుండా జెయి తాత్సారం చేస్తున్నారన్నారు . యు.చీడిపాలెంలో రూ. 10 లక్షలతో నిర్మించిన రైతు భరోసా భవనానికి సంబంధించి, తనకు సగం మాత్రమే బిల్లులు చెల్లించి, మిగతా ఇవ్వడానికి జాప్యం చేస్తున్నారని కాంట్రాక్టర్ రాజబాబు ఆరోపించారు. ఇంకా మండలంలో తాను చేపట్టిన పలు గ్రామాలలోని కమ్యూనిటీ హాళ్లు, కల్వర్ట్ లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మాణాలకు సంబంధించి, మండల పరిషత్ కార్యాలయ మరమ్మతులు పనులకు సంబంధించి బిల్లులు రావాల్సి ఉన్నప్పటికీ తనకు బిల్లులు చెల్లించడం లేదని, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కాంట్రాక్టర్ రాజబాబు కోరుతున్నారు.

## చేయని పనులకు బిల్లులు ఎలా చెల్లిస్తాం?



కొయ్యూరు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

చేయని, జరగని పనులకు బిల్లు ఎలా చెల్లిస్తామని? కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు తనపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మండలం ఇంజనీరింగ్ అధికారి, ఎస్ఎంఐ జేఈ రామకృష్ణ అన్నారు. బూదరాళ్ల దూర పాలంలో అసలు చెక్ డ్యామ్ పనికి సంబంధించి వర్క్ ఆర్డర్ లేదన్నారు. ఒకవేళ ఆ పనికి సంబంధించి అగ్రిమెంట్ ఏమైనా ఉంటే తమ కార్యాలయానికి పట్టుకు రావాలని జెయి రామకృష్ణ కోరారు. దొడ్డవరం అంగన్వాడి భవనానికి సంబంధించి రూ.10 లక్షలకు గాను, రూ. 9 లక్షలు బిల్లు కాంట్రాక్టర్ రాజబాబు తీసేసుకున్నారని, మిగతా రూ.1 లక్ష మాత్రమే పెండింగ్ ఉందని, ఆ పని కూడా తన హయాంలో జరిగింది కాదన్నారు. యు. చీడిపాలెంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రానికి సంబంధించి బిల్లు చెల్లించడమే కాకుండా, అదనంగా అడ్వాన్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే నేటికీ రైతు భరోసా కేంద్రం పని పూర్తి చేసి తమకు భవనం అప్పగించ లేదని ఆయన అన్నారు. అలాగే కమ్యూనిటీ హాల్ పని ఎక్కడ చేశారు, ఎప్పుడు చేశారు, వివరాలు ఉంటే తమ కార్యాలయానికి పట్టుకు రావాలని ఆయన కోరారు. కల్వర్థులు గాని, డ్రైనేజీలు గాని, సీసీ రోడ్లు గాని ఎక్కడ ఏ పనులు చేయలేదని, ఒకవేళ చేసిన పనులు ఉంటే తమ కార్యాలయానికి పట్టుకు రావాలని జెయి రామకృష్ణ కోరారు. అంతేతప్ప లేనిపోని ఆరోపణలు చేస్తే తాను లీగల్ గా ముందుకెళ్తానని, ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

## నేత్రదానం మహాదానం



అరకులోయ, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

నేత్రదానం మహాదానమని మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య అధ్యాపకులు మజ్జి భద్రయ్య అన్నారు. సోమవారం అరకులోయ మండలంలోని మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 39 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభించారు. అనంతరం కంటి వైద్యాధికారి డాక్టర్ అప్పారావు ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాలకు చెందిన 100 మంది గిరిజనులకు కంటి పరీక్షలను నిర్వహించి, 21 మందికి శస్త్ర చికిత్సల కోసం తగరపువలస ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో సైతాన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## టి నగరపాలెం గ్రామంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



భీమునిపట్నం సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

టీ నగరపాలెం గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మండల అధ్యక్షులు గాడు శ్రీను మరియు గ్రామ సర్పంచ్ పొట్నూరి ఛాయ గౌతమి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు దాట్ల పెదబాబు బోని బంగారు నాయుడు మండల ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు గ్రామ ఎంపిటిసి పల్ల నీలిమా సన్యాసిరావు గ్రామ పార్టీ అధ్యక్షులు బాయన మంగరాజు గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు

### రక్తదాన శిబిరం, పలు పంచాయతీల్లో మొక్కలు నాటే కార్యక్రమం



గొలుగొండ సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పాత కృష్ణా దేవి పేటలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. 27 గ్రామపంచాయతీలో ఆయా గ్రామాల, కార్యదర్శులు పార్టీ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు సుస్థిరమైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని అదే గ్రామంలోనే పాలనను కొనసాగిస్తున్న తమ నాయకుడు పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు మండల పార్టీ నాయకులు తెలిపారు. నర్సీపట్నం ఇన్చార్జి రాజాన సూర్య చంద్ర,మండల పార్టీ అధ్యక్షుడు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ళ సాంబశివ, జిల్లా కార్యదర్శి గుడి చక్రవర్తి,పాతకృష్ణాదేవిపేట ఉప సర్పంచ్ సహదేవుడు, ప్రసాద్ తో పాటు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు కార్యక్రమంలో హాజరయ్యారు.

## నిలిచిపోయిన రహదారి.. కష్టాలు పడుతున్న మత్స్యకారులు...



నక్కపల్లి, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పెద్దూరు గ్రామంలో మత్స్యకారులు చాలా రోజుల నుంచి సరైన రాకపోకలు లేక కష్టాలు పడుతున్నారు. మత్స్యకారులు రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న సముద్రం దగ్గరకు వెళ్లాలంటే రోడ్డు మార్గం లేకపోవడం తో గ్రామానికి అనుకోని పంపానది ప్రవహిస్తుండడంతో గ్రామస్తులు తాత్కాలిక కర్రలు వంతెన నిర్మించుకున్న విషయం తెలిసినదే. ఆ వంతెన పైనుంచి వంతెన దాటేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాను వచ్చే సందర్భంలో ఎటువంటి పరిస్థితి ఎదురవుతదని భయంతో ఉన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మించాలని మత్స్యకారులు కోరుతున్నారు.

## ప్రజా నాయకుడు, నిజమైన సేవకుడు..!

### ఘనంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి



కొయ్యూరు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

నిజమైన ప్రజానాయకుడు, ప్రజా సేవకుడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని నల్లగొండ లో రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వై ఎస్ విగ్రహానికి ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జడ్పిటీసీ నూకరాజు వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, వైసిపి అధ్యక్షులు జల్లిబాబులు, మాజీ ఏఎంసి చైర్ పర్సన్ రాజులమ్మ, సీనియర్ నాయకుడు గాడి సత్యనారాయణ, బి సి డైరెక్టర్ నాగమణి తదితర ఆధ్వర్యంలో వైయస్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వై ఎస్ ప్రజలకు అమలు చేసిన శాశ్వతమైన పథకాలను కొనియాడారు. అలాగే మండలంలోని బూదరాళ్ల శరభన్నపాలెం, నడింపాలెం, అంతాడ, తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రెగటి ముసిలినాయుడు, కన్వీనర్ బండి సుధాకర్, జంపా రాజకుమారి, ఎంపీటీసీ సోమ గాంధీ, సుమర్ల సూరిబాబు , తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



అరకులోయ, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త :-

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం అరకులోయ లో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సివేరి దొన్నుదొర జనసేన ఇన్చార్జ్ చిరంజీవి, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆనందోత్సవాల నడుమ దొన్నుదొర, దాసు బాబు సంయుక్తంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దొన్నుదొర, దాసు బాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పంచాయతీలకు జవసత్వాలు వచ్చాయన్నారు. భవిష్యత్తులో గ్రామాలు రూపురేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పల్లెలు ప్రగతి పథములో పయనించాలని పవన్ కళ్యాణ్ పడుతున్న తపన నెరవేరాలని వారు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో ప్రతి గ్రామం సుభిక్షంగా మారాలన్నారు. కాగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అరకులోయ ప్రధాన రహదారి మీదుగా బైక్ ర్యాలీ జరిగింది. ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు పాడి చందు, నాగరాజు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వసతి గృహాల వ్యవస్థను గాడిలో పెట్టాలి : జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి - కృష్ణ



అరకులోయ, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

విద్యార్థిని, విద్యార్థుల కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పలు వసతి గృహాలు ఇటీవల కాలంలో గాడి తప్పుతున్నాయని అల్లూరి జిల్లా ఎ ఐ ఎస్ ఎఫ్ సహాయ కార్యదర్శి వి. కృష్ణ అన్నారు. సోమవారం ఎ ఐ ఎస్ ఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు వసతి గృహాల్లో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇటీవల కాలంలో పాడైనటువంటి ఆహారాన్ని విద్యార్థులకు పెట్టడంవలన ఫుడ్ ఫయిజాన్ కేసులు ఎక్కువై వసతి గృహాలోని విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారన్నారు. డుంబ్రి గుడ మండలం లోని జాముగుడా వసతి గృహంలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అంతేకాకుండా ప్రతి రోజు రాత్రి నిద్రపోయేముందు విద్యార్థుల సంఖ్యను లెక్కించాల్సిన వార్డెన్లు అలా చేయడం లేదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తుండడంతో పలుచోట్ల వసతి గృహాలకు చెందిన విద్యార్థులు రాత్రి సమయంలో బయట కనిపిస్తున్నట్లు వారు ఆరోపించారు.దీనికి ప్రధాన కారణం వసతి గృహంలోని ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, వారి విధులను సక్రమంగా నిర్వహించకపోవడమేనన్నారు. ఇప్పటికైనా సంబదించిన అధికారులు స్పందించి వసతి గృహల్లో జరుగుతున్న వరుస ఘటలపై తక్షణమే చర్యలు తీసుకుని, విద్యాశాఖాను సరియైన గాడిలో పెట్టి ఇలాంటి సంఘటలు పునరావృతం కాకుండా చూడాలని ఎ ఐ ఎస్ ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు జి తనీష్, పి బాలరాజు, ఎం అమోష్ జె.జగదీష్,వి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి దర్శనానికిపోటెత్తిన భక్తజనం

పాడేరు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త



శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న పురాతన శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.స్వామి వారిని దర్శించు కోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఉదయాన్నే ఆలయానికి రావడం తో ఆలయం లోపట బయట భక్తులతో కిక్కిరిసి పోయింది.ఆలయంలో శ్రీ ఉమానేలకంటేశ్వర స్వామి కి ప్రత్యేక అభిషేకాలు,పూజలు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో జరిగాయి.దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని ఆలయ కమిటీ పంపిణీ చేసారు.

## ముంచంగిపుట్టులో ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు....



ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

ల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివ కొణిదల.పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు ఆర్. శ్రవణ్ కుమార్ అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు .ఇందులో భాగంగా దాసరి పుట్టు నుంచి ఇంద్రకాలనీ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలి లో భారీ కేక్(5%ఎస్త్రం%) కటింగ్ చే సారు. అనంతరం సామాజిక సేవ లో భాగంగా స్థానిక సి.హెచ్.సి లో రోగులకు పాలు బ్రేడ్ పళ్ళు పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక %జఎజ% ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం జనసైనికులు మొక్కలు నాటారు . మొక్కలు నాటే కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని .గీతాంజలి, సంతోష్ పాల్గొన్నారు . అదేవిధంగా హాస్పిటల్ పరిశుభ్రతగా చూసుకుంటున్న పారిశుధ్య కార్మికులకు దుశాలువాలతో చిరు సత్కారం చెసారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు అధ్యక్షులు కె. చందు, ఎం. సూర్యనారాయణ, జి. సతీష్ కుమార్(ప్రధాన కార్యదర్శి )పి. మురళి(ఉప కార్యదర్శి ), పి. నాగేష్, చును, కబురు, మరియు కార్యకర్తలు పాలొగొన్నారు.

## సబ్ కలెక్టర్‌గా కల్ప శ్రీ



పాడేరు, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

: రంపచోడవరం సబ్ కలెక్టర్ గా 2022 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన కె.ఆర్ కల్పశ్రీ నియమితులైన విషయం విధితమే. గతంలో పల్నాడు సహాయ కలెక్టర్ గా పనిచేసిన కల్ప శ్రీ రంపచోడవరం సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించే ముందు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## విశాఖను జల్లెడ పట్టారు

**బార్ అండ్ రెస్టారెంట్స్ .. పబ్ లలో ఆకస్మిక తనిఖీలు - 450 మంది పోలీసులతో కూడిన 92 బృందాల దాడులు**

**ట్రేడ్ ,ఫుడ్ లైసెన్సులతో పాటుగా ఫైర్ ఎన్ఓసి లేకుండానే వ్యాపారాలు చేస్తున్నట్టు గుర్తింపు**

**33 బార్ అండ్ రెస్టారెంట్స్ లో పార్కింగ్ సదుపాయం నిల్**







విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

విశాఖ నగరంలో శాంతి భద్రతలను పరిరక్షించడంతో పాటుగా నేరాలను నియంత్రించడానికి అసాంఘిక,సంఘ విద్రోహ శక్తులపై కొరడా ఝుళిపిస్తూ పోలీస్ కమిషనర్ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు ..విశాఖను మొత్తం జల్లెడ పడుతూ నేరస్తులను గాలించి కటకటాల వెనక్కి నెడుతున్నారు . అలాగే ప్రజల దన ,మాన ,ప్రాణాలను కాపాడడానికి చేపట్టాల్సిన చర్యలను సకాలంలో నిర్వర్తిస్తున్నారు.. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపుతూ సీపీ శంఖబ్రత అందరి మన్ననలను పొందుతున్నారు .. అందులో భాగంగా నగర పరిధిలో బార్ అండ్ రెస్టారెంట్స్ .. పబ్ లలో మాదక ద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాలు, ఇతర అసాంఘిక చర్యలను పూర్తిగా నిర్వీర్యం చేయుటకు ప్రత్యేక దృష్టి సారించారు .. పోలీస్ కమిషనర్ ఆదేశాలమేరకు ఆదివారం రాత్రి నగర వ్యాప్తంగా 450 మంది పోలీసులతో కూడిన 92 బృందాలు రంగంలోకి దిగి 92 బార్ అండ్ రెస్టారెంట్స్ .. పబ్ లలో ఆకస్మికముగా ఏక కాలంలో విస్తృత దాడులు నిర్వహించారు.

**తనిఖీలు ఇలా ..**

బార్ అండ్ రెస్టారెంట్స్.. పబ్ లు నిర్వహించడానికి లెసెన్సులు కలిగి ఉన్నారో లేధో వెరిఫై చేసారు.. అలాగే గడువు సమయం , ట్రేడ్ లైసెన్స్ ,ఫుడ్, ఫైర్ సేఫ్టీ, లైసెన్స్ లను పరిశీలించారు. పార్కింగ్ స్థలాలు,సీసీటీవీ లను ఏర్పాటు చేసారో లేదో చెక్ చేసారు.. బాల కార్మికులతో పని చేయిస్తున్నారో ..లేదో తనిఖీలు నిర్వహించారు.. అక్రమ మద్యం,మాదక ద్రవ్యాలపై నిశితంగా తనిఖీలు సీగేపట్టారు. గ్యాస్ సిలిండర్ కమర్షియలా లేదా డొమెస్టికా అంటూ తనిఖీలు నిర్వహించారు. %వీఞా% రేటు కంటే అధిక ధరలకు అమ్ముతున్నరా, కస్టమర్ నుండి ఆరోపణలు ఏమైనా ఉన్నాయా.)బార్ అండ్ రెస్టారెంట్ నిర్ణీత సమయానికి మించి తెరచి ఉంచుతున్నారా అనేది పరిశీలించి తగు సూచనలను అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ల పై తగు చర్యలు తీసుకోవాలని సంభందిత అధికారులను ఆదేశించారు. బార్ అబ్ద్ రెస్టారెంట్ , పబ్ లలో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించిన లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

**తనిఖీలలో గుర్తించినవి ఇవే ..**

54 బార్ లలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. 60 బార్ లలో ఫైర్ ఎన్ఓసి లేనట్టు ,8 బార్లలో వంట కోసం డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ లను వినియోగిస్తునట్లు, 5 బార్ అండ్ రెస్టారెంట్ లో ఫుడ్ లైసెన్సు లేకుండానే రెస్టారెంట్ లను నిర్వహిస్తున్నట్లు , 6 బార్ అండ్ రెస్టారెంట్ లో ట్రేడ్ లైసెన్సు లేకపోవడం , 33 బార్ అండ్ రెస్టారెంట్ లో పార్కింగ్ సదుపాయం లేనట్లు గుర్తించారు ..

## ఘనంగా వైస్సార్ వర్ధంతి వేడుకలు



గాజువాక, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి,దివంగతనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత గాజువాక కూడలి లో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లాచిన్న తల్లి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా గాజువాక వైసిపి నాయకులు తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ డాక్టర్ వైస్సార్ చేసిన సేవలను కొనియాడారు. తెలుగువారుఉన్నంతవరకు ప్రజలహృదయాలలో నిలుస్తారని అన్నారు. అనంతరం 100 మంది పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మాల శ్రీను, వెంకటరమణ, బొడ్డు గోవిందు, మంత్రి శంకర్ నారాయణ, పల్ల పెంటారావు, అన్నవరం, మధుసూదన్ రెడ్డి, మహిళా నాయకులు అన్నపూర్ణ ,లక్ష్మి ,కల్పన, సూర్య, రామలక్ష్మి, దుర్గమ్మ, ఉమా ,విజయలక్ష్మి, కనక లక్ష్మి, కాకినాడ పెంటారావు, లోకనాథం పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే చర్యలే..



**- విశాఖ సిటీ పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కు 84 ఫిర్యాదులు**

**- నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి**

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 84 ఫిర్యాదులు వచ్చాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి తెలిపారు. కాన్ఫరెన్స్ హాల్లో సీపీ ఆధ్వర్యంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్.ఫక్కిరప్ప, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు , పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతీ ఫిర్యాదును సీపీ స్వయంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే తగు చర్యలు తీసుకోవడతాయని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి , సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## పోరుబాయి జలాశయంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మోతుగూడెం, సెప్టెంబర్, 02, ప్రభాతవార్త



సోమవారం నాడు మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిదిలో వున్నా ఫోర్ బే రిజర్వాయర్ వద్ద ఒక గుర్తుతెలియని మగ శవము తేలియాడుతుండగా, దానిని ఒడ్డుకు తీసుకువచ్చి సదరు శవమును పరిశీలించగా సదరు శవము వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు వయస్సు ఉండవచ్చుని, పొడవు సుమారుగా 5.5" %శీ% 5.7" గా ఉండి, నలుపు తెలుపు గడ్డం కలిగి ఉండి, మెడలో నల్లటి త్రాడుకు ఒక లాకెట్ కలిగి ఉండి, దానికి రెండువైపులా ఏసుక్రీస్తు మరియు మేరీ మాత బొమ్మలు ఉన్నవని గుర్తించారు. సదరు శవమునకు నల్లటి లోయర్ రెండు మోకాళ్ళ వద్ద చిరిగి ఉన్నది. దీనిపై మోతుగూడెం పోలీస్ వారు శవమును చింతూరు మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నారు. ఎవరికైన సదరు శవము యొక్క అచూకీ తెలిసినట్లయితే వెంటనే మోతుగూడెం సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు ను సంప్రదించాలని కోరటమైనది.

ఎస్ ఐ మోతుగూడెం వారి ఫోన్ నెంబరు: 9492864275.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

శృంగవరపుకోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను ఎస్.కోటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఉన్న వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి వైఎస్ ఎంతో కృషి చేశారని ఆయన పేద ప్రజలకు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అదేవిధంగా వై.ఎస్ తనయుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా గత వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కొనసాగించి పేద ప్రజలకు ఆదుకున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన కూడమి ప్రభుత్వం కూడా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కారక్రమంలో డిసిసి చైర్మన్ వేచలపు చినరామునాయుడు, నియోజకవర్గ వైసిపి ఎంపిపి, జడ్పీటీసీలు, వైస్ ఎంపిపిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు

పార్వతీపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : జనసేనని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జనసేన అభిమానులు కార్యకర్తలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక కొత్తవలసలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జనసైనికుడు రెడ్డి కరుణ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పట్టణంలో జగన్నాథపురం గ్రామ దేవత గుడిలో పూజలు నిర్వహించి పేద మహిళలకు చీరల పంపిణీ చేస్తూ వారి సమక్షంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త ఆదాడ మోహనరావు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామ స్వరాజ్యాన్ని కోరుకున్న వ్యక్తి అన్నారు. అలాగే సమాజం పట్ల ప్రజలు ప్రాథమిక బాధ్యత వహించాలన్నారు. అంతేకాకుండా పర్యావరణాఇన్న పరిరక్షించే విధంగా నియోజకవర్గం ప్రజలు ముందుకు పోవాలని, అప్పుడే వనరులను సమృద్ధిగా ఉంటాయని, జీవులను, మంచి వాతావరణాన్ని సృష్టించే పర్యావరణ విధానమే మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు, కార్యకర్తలు, అభిమానులు తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులుగా ప్రదీప్ కుమార్

గజపతినగరం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : గజపతినగరం నియోజకవర్గ ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడుగా స్థానిక హర్షవర్ధన్ స్కూల్ యజమాని ప్రదీప్‌కుమార్ ఎన్నికయ్యారు. గజపతినగరంలో సోమవారం ఈ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికజరిగింది. ఉపాధ్యక్షుడుగా వివేకానంద శివాజీ,కోశాధికారిగా కృష్ణ విద్యాపీఠ్ లక్ష్మి, కార్యదర్శిగా న్యూటన్ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పరిశీలకుడుగా జిల్లా కమిటిసభ్యులు బంగారునాయుడు, రాజారావు హాజరయ్యారు.

## పవన్ బర్త్‌డేను పురస్కరించుకుని సామాజిక సేవ గొప్ప విషయం

### టీడీపీ సీనియర్ నాయకుడు రవిశేఖర్

నెల్లిమర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖపట్నం ఉత్తర నియాజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. జరజాపుపేటలో జనసేన నాయకులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని, స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని సోమవారం రవిశేఖర్ లాంఛనంగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులతోనూ, వైద్య సిబ్బందితోనూ మాట్లాడారు. శిబిరాన్ని నిర్వహించిన జనసేన పార్టీ నాయకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రవిశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు కలిసి ప్రయాణిస్తున్న నేపధ్యంలో ప్రజలకు మెరుగైన పాలన అందుతున్నదని అన్నారు. వైసిపి పాలనకు చరమ గీతం పాడిన ప్రజలను వమ్ము చేయకుండా సంక్షేమ పాలన అందించేందుకు ఈ ముగ్గురు నాయకులు తీవ్ర స్థాయిలో కృషిచేస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ అటు సినీరంగంలో రాణించినట్లుగానే ఇటు రాజకీయ రంగంలో కూడా రాణిస్తున్నారని రవిశేఖర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు మంచే జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కొండగుంపాంలో జరిగిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని కూడా ఆయన టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. శిబిరం నిర్వాహకులను అభినందించారు. జరజాపుపేట కార్యక్రమంలో టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, గేదెల రాజారావులతో పాటు జనసేన నాయకులు మద్దిల అప్పన్న, ఎంఎం నాయుడు, నల్లి శేఖర్, తుమ్మ వెంకటరమణ, అవనాపు మురళీకృష్ణ, టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, కాళ్ల రాజశేఖర్, కాళ్ల సత్యవతి, మద్దిల సూరిబాబు, పోలుబోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండగుంపాంలో జనసేన నాయకులు లక్ష్మణరావు, బుజ్జి, టిడిపి నాయకులు పతివాడ గోవిందరావు, శంకరరావు, పోతునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించిన పవన్ కల్యాణ్

కురుపాం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : కురుపాం నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ళుగా పట్టిపీడిస్తున్న ఏనుగల సమస్యపై ఉప ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టారని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం జనసేన అదినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో జరిగింది. జనసేన నాయకులు నేరడుబిల్లి వంశీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఏరాపటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే టి.జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 56వ జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందనానరు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కద్రక మల్లేష్ పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు రోగులకు పాలు, రొట్టెలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారాది వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ఇటీవల కురిసిన వర్షాలకు పారాది కాజ్‌వే పూర్తిగా దెబ్బ తిన్నాదన్నఉద్దేశంతో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కెకె రంగారావు పారాది వంతన వద్దకు వెళ్ళి పరిశీలించారు. పావంతన శిధిలమైన కారణంచేత 10 టన్నుల సామద్యం ఉన్న లారీలు మాత్రముఏ రావాలన్నారు. ఎక్కవ బరువులు ఉన్న లారీలు ఇటువైపునుంచి రానివ్వకండి అని అధికార్లుకు ఆదేశించారు. ఈవరదులు తగ్గితే కాజ్‌వే రిపేర్లు పూర్తి చేయాలని అదికార్లుకు ఆదేశించారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

మెరకముడిదాం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మండలంలోని బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, మండల నాయకులు కోట్ల విశ్వేశ్వరరావు, తాడ్డి వేణుగోపాల రావు, మాజీ డిసిఎం చైర్మన్ శిరిపూరి రమణరాజు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు మేరకు శతశాతం సంక్షేమ పథకాలు అమలుపరిచి ప్రజల గుండెల్లో నేటికీ చిరస్థాయిలో నిలిచి ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు తులచుట్ల హరిబాబు, కందుల పార్వతి, కె.వి సూర్యనారాయణరాజు, సర్పంచ్‌లు నరేష్‌కుమార్, సుంకరి రమేష్, అట్టాడ దేవదాస్, పప్పల కృష్ణమూరిత, మాజీ ఎఎంసి చైర్మన్ కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్, సత్తారు శ్రీనివాసరావు, కర్రోతు నాగేశ్వరరావు, పల్లి లెంక బాస్కరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గురాన అయ్యలు ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

విజయనగరం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి : జనసేన అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్య క్రమాలు చేపట్టారు. మందుగా పైడితల్లి అమ్మవారి దేవాలయంలో పవన్ కల్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలో పలు వార్డులు, గ్రామాల్లో మొక్కలు నాటి, భర్తడే కేకుకట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. మట్టి వినాయకు విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఆశయం ఎల్లప్పుడూ జనహితమే అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎప్పుడూ నిజాయితితో చిత్తశుద్ధితో శ్రమించి పవన్ కల్యాణ్ ఆశయాలన్నీ నెరవేర్చేడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నేతలు, వీరమహిళలు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

లక్కవరపుకోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మండలంలోని జనసేనపార్టీ అదినేత కె.పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు ఎల్.కోట మండలం కేంద్రంలో జనసేన మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, రావాడ నాయుడు ఇతర ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కవరపుకోట గ్రామంలో రక్తదాన శిబిరం పేదలకు అన్నదానం నిత్యావసర సరుకులు, కూరగాయలు, పలువురి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొనగా జనసైనికులు సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ఏపి అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాలు షేక్ ఫిరోజ్, రావాడ నాయుడు పి.వి ఆర్.వర్మ, రావాడ అక్కునాయుడు, షేక్ రహమాన్‌ల ఆర్థిక సహాయంతో నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి కృషి చేసిన జనసేన నాయకులకు వీర మహిళలకు, జన సైనికులకు ఎమ్మెల్యే ఫిరోజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అర్హుల పెన్షన్ తీస్తే వారి శాం మీకే : మాజీ డిప్యూటీ సీఎం

సాలూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : అన్యాయంగా అక్రమంగా పెన్షన్లు అందుకున్న వారిని తీసివేయండి కానీ అర్హులకు పింఛన్ తీసివేస్తే మాత్రం వారి పాపం, కన్నీళ్ళు శాపం టిడిపి కూటమి ప్రభుత్వానికి తగులుతుందని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ఆవేశంగా అన్నారు. సోమవారం ఉదయం దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా బోసు బొమ్మ సెంటర్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి రాజన్న దొర పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల ప్రతి గుండె చప్పుడు లోను వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉన్నారన్నారు. అలాగే గత జగన్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో వంతెనలు, రోడ్లు వేసి అభివృద్ధి చేశామన్నారు. మా హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పుడు టీడీపీ నాయకులు మా ప్రభుత్వమే చేసిందని చెప్పుకోవడానికి వారి వద్దతి పాడు లేదని విమర్శించారు. అంతే కాకుండా ఎస్.సి, ఎస్.టి, బీసీ, మైనారిటీలకు యాభై ఏళ్ళకే పెన్షన్ రైతులకు 20 వేలు, అమ్మకు వందనం 15 వేలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని తెలుగుదేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, అప్పలనాయుడు, రెడ్డి సురేష్, గొర్లె జగన్, పిరిడి రామకృష్ణ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

దత్తిరాజేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పల నాయుడు, వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్ నాయుడు, రామచంద్రపురంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాబిషేకం చేసి పూలమాలతో నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఒక స్వర్ణ యుగమని అభివర్ణించారు. ఆరోగ్యశ్రీ,108, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఎన్నో పథకాలు అమలు చేశారని ఆయన ఆశయాల సాధనకు వైకాపా కార్యకర్తలు అందరూ కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎంపిటిసిలు కార్యకర్తలు వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆదర్శం రాజన్న పాలన : జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి

చీపురుపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను చిరునామా రాజన్న పరిపాలనా కాలమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌లు అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల వైఎస్సార్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిపి ప్రతినిధి ఇప్పిలి అనంతరం, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిచంఆరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత అభివృద్ధి విదాత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డేనన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి సిఎంగా ఉన్నది పదేళ్ల మూడు నెలల కానీ మంచి మనమంటే ప్రజలకు ఎంత మేలు చేయవచ్చో ఆ కొద్ది కాలంలోనే ఆయన నిరూపించారన్నారు. వైస్ రాజశేఖర్‌రెడ్డి భౌతికంగా దూరమైన ప్రజల మనసుసల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడి నుంచి రాష్ట్రంలో అరాచక పాలన మహిళలపై అనేక దాడులు, విద్యార్థులకు నాసిరకమైన ఆహారంతో అనేక మంది ప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ కారక్రమంలో సీనియర్ నాకులు కె.వి.సూర్యనారాయణరాజు, ఎంపిపి ఇప్పలి వెంకటనరసమ్మ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైఎస్సార్ సిపి నాకులు సర్పంచ్‌లు త్రినాధ, రఘుమండ త్రినాథ్, మీసాల వెంకటరమణ, చందక గురునాయుడు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## సంక్షేమ పాలకుడు స్వర్గీయ వైఎస్ఆర్

### - మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు
### - నెల్లిమర్లలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

నెల్లిమర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ పాలకుడు అని మాజీ ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. రాజశేఖరెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం నెల్లిమర్లలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక మొయిద జంక్షన్, రామతీర్థం జంక్షన్‌లోని వైఎస్ఆర్ నిలువెత్తు విగ్రహానికి బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు జిల్లా పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ సంక్షేమ పథకాల రూపకల్పనలో వైఎస్ఆర్ ప్రత్యేక గుర్తింపును సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, సీనియర్‌నాయకుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠం నాయుడు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జనా ప్రసాద్, పార్టీ నాయకులు మైపాడ ప్రసాద్, గంటా సత్యనారాయణ, చిక్కాల సంతోష్‌కుమార్ ,కనకల హైమావతి తదితరులు పాల్గొన్నారు.

**జరజాపుపేటలో.. :** నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో కూడా స్వర్గీయ వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా నగరపంచాయితీవైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు పలువురు కౌన్సిలర్లు ,నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామారావుతో పాటు రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిల వాసు,కౌన్సిలర్లు తుమ్మభారతి, నల్లి కృష్ణవేణి, పార్టీ నాయకులు నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి,మన్యపురి మోహనరావు,సముద్రపు సత్తిబాబు, రమణ, అవనాపు విజయభాస్కర్, మాత సంధ్య, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు కనకల హైమావతి పాల్గొన్నారు.

## ఐదు ఆటోలు మంజూరు : ఎపిఎం అప్పలనాయుడు

గరుగుబిల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మహిళా సాధికారితే లక్ష్యంగా చేపడుతున్న పలు కారక్రమాల్లో భాగంగా ముఖ్మంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనుకునే పేదింటి ఎస్.సి, ఎస్.టి మహిళలకు చేయూత నిచ్చేందుకు ఉన్నత మహిళాశక్తి పథకం కింద ఆటోలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తం నాఉడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూధనరావులు అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు, నాగూరు, సంతోషపురం, లఖనాపురం, వల్లరిగుడబ, గ్రామాలకు చెందిన మహిళలకు ఈ పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసి ఆటోలను సోమవారం మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం వద్ద మర్రాపు పురుషోత్తంనాయుడుమ మధుసూధనరావుతో అంబటి తవిటినాయుడు తదితరులు ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ కేవలం పది శాతం వ్యయంతో వారు ఆటోలు సమకూర్చుకుని వాటి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వల్లరిగుడబ సర్పంచ్ రౌతు గోవిందనాఉడు, తెలుగుదేశంపార్టీ నాకులు యడ్ల శ్రీనివాసరావు, నల్ల తిరుపతినాయుడు, బొత్స జగదీష్, సిసిలు చందాన తిరుపతిరావు, కింజంగి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 23-08-2024

ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ శ్రీ సాయి సీఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు 1) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, 2) శ్రీమతి మంగదొడ్డి రేవతిదేవి, ప్లాటు నెం.60, ఇండస్ట్రియల్ ఎస్టేట్ భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534203. మెస్సర్స్ శ్రీ సాయి సీఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు 1) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, 2) శ్రీమతి మంగదొడ్డి రేవతిదేవి, డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, వివిఎస్‌కె డిగ్రీ కాలేజీ, భీమవరం-534201. శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: ఎం.మాధవరావు, డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, వివిఎస్‌కె డిగ్రీ కాలేజీ, భీమవరం-534201. శ్రీమతి మంగదొడ్డి రేవతి, భర్త: ఎం.సురేంద్ర, డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, వివిఎస్‌కె డిగ్రీ కాలేజీ, భీమవరం-534201. మెస్సర్స్ శ్రీ సాయి సీఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు 1) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, 2) శ్రీమతి మంగదొడ్డి రేవతిదేవి, ప్లాటు నెం.63,64,65,66 & 67, ఐడిఎ నెల్లిమర్ల, విజయనగరం-535002, శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: ఎం.మాధవరావు,19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534201. శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త: ఎం.సురేంద్ర, 19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534201.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 04-12-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.01-12-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.4,19,89,753/- (అక్షరాల నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.02.12.2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.16.06.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.18-06-2023న (ఈనాడు : పశ్చిమగోదావరి + విజయనగరం & అమరావతి కృష్ణా జిల్లా ఎడిషన్స్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా : విజయవాడ & విశాఖపట్నం ఎడిషన్స్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.04-12-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1: శ్రీ మంగదొడ్డి సురేంద్ర గారిచే తనఖాపెట్టబడిన ఆస్తి: రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.150/2015, తేది:08-01-2015 ప్రకారం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ ఏరియా, గునుపూడి గ్రామం, (సమీప డోర్ నెం.8-7-17), సర్వే నెం.151, 152/2, 152/3, 153/1, 153/2 మరియు 157లోని ప్లాటు నెం.60లో 260.00 చ॥గ॥ల స్థలం అందు క్రింద మరియు మొదటి అంతస్తు ఒక్కొక్కటి 772.03 చ॥అ॥లు విస్తీర్ణంతో గల జి+1 నివాస భవనం శ్రీ మంగదొడ్డి సురేంద్రగారికి చెందినది. హద్దులు: తూర్పు: గాది సాయిబాబ గారి ప్లాటు నెం.72, పడమర: 40' వెడల్పు రోడ్డు, ఉత్తరం: గాది అనంత లక్ష్మిగారి ప్లాటు నెం.59, దక్షిణం : కామినేని శ్రీకృష్ణ గారి ప్లాటు నెం.61.

ఆస్తి నెం.2: శ్రీ మంగదొడ్డి సురేంద్ర గారిచే తనఖాపెట్టబడిన ఆస్తి: రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.5062/2014, తేది:16-07-2014 ప్రకారం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, (జగదీష్ మెరైన్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ ఏరియా), కొమరోడ్డు రోడ్డు దగ్గర, రాయలం గ్రామ పంచాయితీ, రాయలం గ్రామం సర్వే నెం.224లోని ఎ.0.17 సెంట్లు (822.80 చ॥గ॥లు) భూమి అందు ఏవైనా నిర్మాణాలు ఉన్నచో వాటితో సహా శ్రీ మంగదొడ్డి సురేంద్రగారికి చెందినది. హద్దులు: తూర్పు: 50 లింక్స్ రోడ్డు, పడమర: అమ్మకందారుల ఆస్తి, ఉత్తరం: విజ్జురోతు భోగేశ్వరరావు మరియు ఇతరులు విక్రయించిన భూమి, దక్షిణం: గొలుగూరి నాగిరెడ్డి గారి భూమి.

ఆస్తి నెం.3: శ్రీమతి మంగదొడ్డి రేవతిదేవి గారిచే తనఖాపెట్టబడిన ఆస్తి: రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.1768/2015, తేది:03-03-2015 ప్రకారం: కృష్ణా జిల్లా, మచిలీపట్నం పట్టణం, మాచవరం, సమీప డోర్ నెం.16/447, 16వ వార్డు, ఆర్‌యస్ నెం.312, 311, 311/1లోని 373 చ॥గ॥లు భూమి శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి గారికి చెందినది. హద్దులు: తూర్పు: పచ్చల వెంకటరావు గారి స్థలం, పడమర: 20' వెడల్పు రోడ్డు, ఉత్తరం: రెబ్బ సతీష్ గారి స్థలం, దక్షిణం : 10 అ॥ల వెడల్పు రోడ్డు.

ఆస్తి నెం.4: శ్రీమతి మంగదొడ్డి రేవతిదేవి గారిచే తనఖాపెట్టబడిన ఆస్తి: రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.1769/2015, తేది:03-03-2015 ప్రకారం: కృష్ణా జిల్లా, మచిలీపట్నం పట్టణం, మాచవరం, సమీప డోర్ నెం.16/447, 16వ వార్డు, ఆర్‌యస్ నెం.312, 311, 311/1లోని 436 చ॥గ॥లు భూమి శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి గారికి చెందినది. హద్దులు: తూర్పు: పినిశెట్టి కామేశ్వరరావు గారి స్థలం, పడమర: కన్నా మురళీ గారి స్థలం, ఉత్తరం: 10 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : సలపతి లక్ష్మీపతి గారి స్థలం.

తేది: 02-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా స్పాన్సర్ చేయబడినది)
హెడ్ ఆఫీస్ : వరంగల్, రీజనల్ ఆఫీస్ : విజయనగరం, మెయిల్ ఐడి : rmvizianagaram@apgvbank.in
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))
(కొత్త అగ్రహారం బ్రాంచ్: హెచ్‌ఎల్ ఖాతా నెం. 73194036690)
...
తేది : 28-08-2024 సం/- అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్
స్థలం : విజయనగరం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు



APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా స్పాన్సర్ చేయబడినది)
హెడ్ ఆఫీస్ : వరంగల్, రీజనల్ ఆఫీస్ : విజయనగరం, మెయిల్ ఐడి : rmvizianagaram@apgvbank.in
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))
(విజయనగరం మెయిన్ బ్రాంచ్: హెచ్‌ఎల్ & టాప్ అప్ లోన్ ఖాతా నెం. 73142041873 & 73181246900)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, హిమగిరి & ...
తేది : 28-08-2024 సం/- అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్
స్థలం : విజయనగరం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు

## మొక్కులు తీర్చుకున్న తూడి కూటమి నాయకులు



వీరఘట్టం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
పాలకొండ నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా పోటీ చేసి ఇటీవల ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించి ప్రజాసేవలో పరితపిస్తున్న నిమ్మక జయకృష్ణకు అండగా సోమవారం మండలంలోని తూడి గ్రామానికి చెందిన కూటమి నాయకులు రౌతు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో వారి బృందం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవెంటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేగా జయకృష్ణ అఖండ విజయం సాధిస్తే తాము వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటామని అప్పట్లో మొక్కుకున్న సందర్భంగా నేడు స్వామిని దర్శించుకుని మరో నాలుగు పర్యాయాలు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొంది మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పాలకొండ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని తాము ఏడుకొండల వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు వారు వెల్లడించారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం కావడంతో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీవెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవీన్‌కుమార్‌తో పాటు గిరిబాబు, శంకరరావు, శరణ్, రుషికేష్ తదితరులు ఉన్నారు.

## వైఎస్ఆర్ పార్కులో తాబేళ్లు మృతి



రాజాం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
రాజాం పురపాలక పరిధిలో గల వంజరం పేట వెళ్లేదారిలో ఉన్న వైఎస్సార్ పార్కులో ఉన్న కోనేరులో వ్యర్థాలు తొలగించకపోవడంతో కోనేరులో ఉన్న తాబేళ్లు జలచర జీవులు మృతి చెందుతున్నాయి. గతంలో కూడా ఇదే మాదిరిగా ఆ కోనేరులో వ్యర్థాలు తొలగించకపోవడంతో తాబేళ్లు మృతి చెందాయి. ఈ కోనేరు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వ్యర్థాలు, చెత్తాచెదారం, పాలిథిన్ సంచులు, మిగతా వ్యర్థ పదార్థాలను తొలగించకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కో వల్సి వస్తోందని స్థానికులు మున్సిపల్ తీరుపై మండిపడుతున్నారు. తక్షణమే కోనేరులో ఉన్న వ్యర్థపదార్థా లను తొలగించి అందులో జీవిస్తున్న జీవులను సంరక్షించవల్సిందిగా పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## విష జ్వరాలపై సర్వే చేపడుతున్న ఆరోగ్య సిబ్బంది



పాతపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
మండలం కొరసవాడ గ్రామ పంచాయతీ పరిధిలో ఆరోగ్య సిబ్బంది గృహ సందర్శనలు చేసి విషజ్వరాలపై శోధించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్త టి.లక్ష్మణరావు మాట్లాడుతూ జూన్ నెల నుంచి అక్టోబర్ నెల వరకు ట్రాన్స్మిషన్ పిరియడ్ అని ఒకరి నుంచి ఒకరికి వ్యాధి ప్రబలే కాలమని ఈ కాలం దోమలు పుట్టి పెరగడానికి అనుకూలంగా ఉంటుందని ఈ సమయంలో దోమల ద్వారా ఫైలేరియా, చికెన్ గున్యా, జపానీస్ మరియు కాల అజార్ వ్యాధులు వస్తాయని తెలిపారు. ప్రతి ఆరోగ్య ఉపకేంద్రంలో మలేరియా మరియు డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు కిట్లు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలందరూ వినియోగించుకోవాలని చెప్పారు. ప్రతి రోజు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, స్థానికంగా ఉండేటువంటి ఆశా కార్యకర్తకు ఆరోగ్య సమస్యలు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ ఆరోగ్య కార్యకర్త ఎం.అన్నపూర్ణ, ఆశాలు బి.కామేశ్వరి, జి.రాములమ్మ, పి.ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## కోట బొమ్మాళిలో బీమా వారోత్సవాలు ప్రారంభం



కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
జీవిత బీమా సంస్థ 68వ స్థాపక దినోత్సవం సందర్భంగా కోటబొమ్మాళి శాటిలైట్ బ్రాంచ్‌లో సోమవారం బీమా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. బ్రాంచ్ మేనేజర్ ఎన్ఏ వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వారోత్స వాలకు స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మేనేజర్ వెంకటరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జీవిత బీమా సంస్థ తెలియని వారు లేరని అందుకే మన సంస్థ ప్రజలలో అంతటి అభిమానం చురగొన్నదన్నారు. ఇందులో పని చేసిన ఉద్యోగులు, ఏజెంట్లు చేసిన కృషి ఇందుకు నిదర్శనమని కొనియాడారు. ముఖ్యఅతిథి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ఐపీఓ తర్వాత ఎల్ఐసి ప్రగతిపథంలో దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచి ఏఓ సతీష్‌కుమార్, డెవలప్‌మెంట్ అధికారులు పోలినాయుడు, దివాకర్, శ్రీధర్, ఏజెంట్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణపై యువ రైతులకు శిక్షణ



ఆముదాలవలస, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలసలో ఆత్మ ఆర్థిక సౌజన్యంతో వారం రోజుల పాటు వ్యవసాయ యాంత్రీకరణపై యువ రైతులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో ఉపయోగించే వివిధ పరికరాలు మరియు యంత్రాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ యువతకు వ్యవసాయ యాంత్రీకరణలో ఉన్న అన్ని మెలకువలను వారం రోజుల పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు శాస్త్రవేత్తల చేత తరగతులు చెప్పించడం జరిగిందని డాక్టర్ ఎస్.నీలవేణి విస్తరణ శాస్త్రవేత్త తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నాడు ముగింపు కార్యక్రమంను కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలసలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామచంద్రరావు, సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన యువ రైతులకు సర్టిఫికేట్లును అందజేశారు. శిక్షణ పొందిన యువ రైతులు యాంత్రీకరణలో ఈ శిక్షణను ఉపయోగించుకుని వ్యాపార దృక్పదంతో ముందుకు సాగాలని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలస శాస్త్రవేత్తలు, ఆత్మ సిబ్బంది, యువ రైతులు, సృజనాత్మక రైతు బివి.రమణమూర్తి పాల్గొని విజయవంతం చేశారు.

## ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయండి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
ఎవరైనా పోకిరీలు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా, అమ్మాయిలను వేధించినా వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయవచ్చునని సీఐ మీసాల చిన్నంనాయుడు అన్నారు. ఆయన తన చాంబర్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆడవారిని వేధిస్తే ఫిర్యాదు చేయడానికి భయపడేవారు. 6309990827, 6309990868 నెంబర్లకు ఫోన్ చేయవచ్చునని చెప్పారు. బైక్ దొంగతనాలపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు వెంటనే ఫిర్యాదు చేయాలని చెప్పారు. గంజాయి అక్రమ రవాణాపై దృష్టి సారిస్తామని అన్నారు. పేకాట స్థావరాలు, ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచుతామని అన్నారు. పోలీస్ అధికారుల పేరు చెప్పి ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అన్నారు. మైనర్లకు డ్రైవింగ్ అప్పగిస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో టౌన్ ఎస్సై ఈర్ల చిన్నంనాయుడు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
మెళియాపుట్టి మండల కేంద్రంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పూలదండతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాగోడులో పొలాలను పరిశీలించిన సైంటిస్టు



జలుమూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
మండలంలోని పాగోడు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ముందపునకు గురైన వారి పంట పొలాలను రాగోలు వ్యవసాయ రీసెర్చ్ సైంటిస్ట్ డాక్టర్ పి.ఉదయబాబు సోమవారం పరిశీలించారు. ఈ పరిస్థితుల్లో రైతులు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి పేర్కొన్నారు. అధిక వర్షాల వల్ల వివిధ పంటలలో తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలిపారు. పొలంలో వీలైనంత తొందరలో ముంపు నీటిని తొలగించాలన్నారు. వరిలో పాము పొడ తెగులు ఉధృతి ఎక్కువ అవడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలస ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భాగ్యలక్ష్మి, ఏడిఏకె రవీంద్రభారతి, ఏఓ కె.సురేష్, విఏఏ అశోక్‌కుమార్, సర్పంచ్ దామ మన్మధరావు, రైతులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నరసన్నపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రతి కుటుంబం ఒక మొక్క నాటాలని, ప్రతి కుటుంబం మొక్కని నాటే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది గ్రామాల్లో అవగాహన చేయాలని, ఎనఆర్ ఈజీఎస్ సిబ్బంది ఉపాధి కూలీలతో ఇంటింటా మొక్క నాటి సంరక్షించే విధంగా తగు చర్యలు చేపట్టాలని మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో వన మహోత్సవం



కంచిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ కోరిక మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆశ్రమ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ విద్యార్థులను భాగస్వామ్యం కల్పించినందుకు కంచిలి తహశీల్దార్ వై.జయలక్ష్మి, సోంపేట సీఐ మనోజ్, తలతంపర సచివాలయం విలేజ్ సర్వేయర్ నిమ్మన తిరుమలరావు, కవిటి ఎంపీడీఓ ఎన్ఆర్ఈజీఎస్ ఎల్.రాజేష్, సహచర సభ్యులు సానా గణేష్‌లకు సీతయ్య ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## లంభోదర తగ్గేదేలే..!

- పెరిగిన విగ్రహాల డిమాండ్
- ఏర్పాట్లలో నిర్వాహకులు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
గణపతి బొప్పా మోరియా అంటూ సాగే ఆధ్యాత్మిక, ఐక్యతా ఉత్సవానికి ఇంకా ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఉత్సవాలు ఏర్పాట్లులో అందరూ నిమగ్నమయ్యారు. వినాయక విగ్రహాల ధరలు ఈ యేడాది అధికంగా పలుకుతున్నాయి. వీటి తయారీకి వినియోగించే ముడిసరుకు, అలంకరణ సామాగ్రి ధరలు గతంలో కంటే 50 శాతం మేరకు పెరిగాయి. వేరే ప్రాంతాల సామాగ్రిని తెచ్చేందుకు రవాణా చార్జీలు, కూలీల రేట్లు అధికమయ్యాయి. వీటన్నింటి ప్రభావం విగ్రహాలపైన పడుతోంది. ఎక్కువ మంది 10, 12, 14 అడుగుల ఎత్తు విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. 10 అడుగుల విగ్రహాల ధర గతంలో రూ.10వేలు ఉండగా ఇప్పుడు 16 వేలు వరకు ఉంది. ఎత్తు, అలంకరణను బట్టి ధరలు ఉంటున్నాయి. ప్రస్తుతం ఈ వినాయకచవితికి 8 నెలలకు ముందే పనులు ప్రారంభించాం. ఈసారి విగ్రహాలకు డిమాండ్ బాగుందని కోటబొమ్మాళిలో విగ్రహాలు తయారు చేశామని తయారీదారు కాశీనాథ్ తెలిపారు. వీధుల్లో మండపాలు ఏర్పాటు ఖర్చులు తడిపి మోపెడవుతున్నాయి. 10 అడుగుల వెడల్పు 20 అడుగుల పొడవుతో మండపానికి అయ్యే ఖర్చు రూ.20వేలకు పైమాటేనని, విద్యుద్దీపాలంకరణ, స్టేజీ ఇతర పరికరాల కోసం అదనంగా వెచ్చించాల్సిందేనని దీనికి తోడు తాత్కాలిక విద్యుత్ సరఫరా, ఇతర అనుమతుల కోసం నిర్ణీత రుసుములు చెల్లించాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
మండలం హరిపురం వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు రూరల్ ఎస్సై ఇమండి శ్రీనివాసరావు చెప్పారు. రత్తకన్నకు చెందిన ఉప్పు హరికృష్ణ ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.



## చైన్ స్నాచర్ బంగారం చోరీ

రేగిడి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
మండలం ఉణుకూరు-కాగితాపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారిలో ఉణుకూరు గ్రామానికి చెందిన మజ్జి భారతి పొలం పనులకు వెళ్తూ ఒకటిన్నర తులాల బంగారం ద్విచక్ర వాహన దారులు ఇద్దరు చోరీకి పాల్పడ్డారు. పొలంకి వెళ్తున్న భారతి చేతిలో కొడవలి ఉన్న కారణంగా పుస్తెలతాడు మెడలో లాగేసరికి దుండగులకు స్వల్ప గాయాల య్యాయి. భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్సై రాజారావు కేసు నమోదు చేశారు. విషయం తెలుసు కున్న రాజాం రూరల్ సీఐ ఉపేంద్రరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. బాధితురాలు భారతిని చోరీ విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. విచారణ చేపట్టి చైన్ స్నాచర్‌ను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ మరియు లొద్దపుట్టి వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, కారంగి మోహనరావు, బలివాడ ప్రకాష్‌రెడ్డి, నర్తు వరప్రసాద్, నీలపు ఢిల్లీ, కాళ్ల సత్యం, కాళ్ల మనోజ్, ప్రత్తి అన్వేష్, పిట్ట మామయ్య, విజయభాస్కర్‌రెడ్డి, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో రాజన్నది సుస్థిర స్థానం



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
తెలుగు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందారని, పేద ప్రజల కోసం రాజన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజలలో చిరస్మరణీయమని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. సోమవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా, రైతు బజారు ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అన్నెపు రామారావు, సంపతిరావు హేమసుందరరాజు, నూక సత్యరాజు, దుక్క రామకృష్ణ, పేడాడ వెంకటరావు, కాళ్ల సంజీవరావు, బోనెల ఎల్లయ్య, నేతింటి సిమ్మన్న, కాళ్ల గణపతి, మండల వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ రొయ్యల చెరువులపై ఆర్డీఓ ఆగ్రహం

### - రైతులకు న్యాయం చేస్తామని ఆర్డీఓ వెల్లడి



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
మండలంలోని హనుమంతు నాయుడుపేట పరిసర ప్రాంతాల్లో అక్రమ రొయ్యలసాగుపై టెక్కలి ఆర్డీఓ వి.సుదర్శన్‌దొర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చెరువులు వల్ల వరి పంట పొలాలు బీడు భూములుగా మారుతున్న నేపథ్యంలో పలు పత్రికలు, టీవీ ఛానళ్లలో కథనాలు రావడంతో టెక్కలి ఆర్‌డిఓ వి.సుదర్శన్ దొర స్పందించారు. సోమవారం రొయ్యల చెరువులను పరిశీలించారు. అయితే అక్కడ ఒక ఎకరాకి మాత్రమే అనుమతులు ఉన్నట్లు మరో సుమారు 15 ఎకరాలు అక్రమంగా రొయ్యలు సాగు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమంగా సాగు చేయడం వలన మంచినీటి చెరువు కలుషితమవుతున్నట్లు పరిశీలనలో గుర్తించారు. తంపర భూములు నుంచి మంచినీటి చెరువుకు వచ్చే కాలువను కూడా కబ్జా చేయడం పట్ల ఆర్డీఓ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఎలా రొయ్యల చెరువు సాగు చేస్తారంటూ ఆక్రమణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా అక్రమ సాగు చేస్తున్నా రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ట్యాంక్ గట్టులపై ఇష్టారాజ్యంగా విద్యుత్ వైర్లు పడేసారని ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. అనంతరం బీడు బారిన పంట పొలాలను పరిశీలించి రైతులకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రాష్ట్ర వ్యాప్తంగా జనసైనికుల సేవా కార్యక్రమాలు



ఆముదాలవలస, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సోమవారం ఆముదాలవలస పట్టణంలో జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల్లో పండగ వాతావరణంలో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరుగుతున్నాయని వేడుకల్లో ఆయన అభిమానులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆముదాలవలస నియోజకవర్గంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తే 70మందికి పైగా రక్తదానం చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు కేక్ కటింగ్, అనంతరం 500మందికి పైగా డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ద్వారా భోజనాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాత్రుని పాపారావు, ఎలకల రమణ, పైడి మురళీమోహన్, పైడి నరేష్, శిర్లాపు గణేష్, పొట్నూరు ప్రసాద్, మాకాన సతీష్, గంగు కోటేష్, మజ్జి రాంబాబు, పేడాడ ప్రసాదరావు, గురుగుబెల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి



సారవకోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:
సారవకోట మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం చేపట్టారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఎ మాజీ అధ్యక్షులు నక్క తులసీదాస్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గెల్లంకి వెంకటరావు, కేశవరావు, సర్పంచ్ కొండాల బాబూరావు, పల్లి కృష్ణయ్య, నిక్కు రాజశేఖర్, చెంచల సింహాచలం, రావాడ భాస్కరరావు, బొంగు కొండయ్య, తంగి రమణతో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటను పరిశీలించిన అధికారులు



సంతకవిటి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
సంతకవిటి మండలం రామారాయపురం గ్రామం నీటిలో మునిగిన వరి పంటను విజయనగరం జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు తేజేశ్వరరావు, కె.లక్ష్మణ్, రాజాం వ్యవసాయ సమాయక సంయుక్త సంచాలకులు కె.చంద్రరావు, సంతకవిటి మండల వ్యవసాయాధికారి నవీన్ విస్తరణాధికారి గోవిందరావు మరియు రైతులు పరిశీలించారు. నీట మునిగిన వరి పంటకు తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు.

## తెట్టంగిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



వీరఘట్టం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
మండలంలోని తెట్టంగి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైకాపా పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో అవసరమైన పథకాలను చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ చిన్నంనాయుడు, సర్పంచ్ ప్రతినిధి ఏలియా, పంచాయతీ ఉపసర్పంచ్ పొట్నూరు పరశినాయుడుతో పాటు గ్రామ ప్రజలు, పెద్దలు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## గిరిజన గ్రామాల్లో కషాయాల తయారీ



కొత్తూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
మండలం మాకవరం యూనిట్ పరిధిలోని కాకరగూడ, మాకవరం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ క్షేత్ర రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లేడు ద్రావణం తయారీ విధానం, ఉపయోగంపై అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం రైతులతో కలిసి 400 లీటర్ల ద్రావణం తయారు చేయించడంతో పాటు ద్రావణం ఉపయోగం గురించి రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఎక్కువగా వరిలో ఆశించే పొటాష్ తెలుగు నివారణకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో జిల్లేడు ఆకులతో తయారు చేసిన ద్రావణం ద్వారా పొటాష్ తెగులు నివారించవచ్చని యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ రైతులకు వివరించారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మది వేడుకలు



కంచిలి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
మండలం కత్తివరం గ్రామ పంచాయతీలో జనసేన ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజుగారు రామారావు, టీవీ రమణ, ఈశ్వర్, హరిబాబు, కిరణ్, రమేష్, సూర్యనారాయణ, వంశీ, జ్ఞానరావు, అశోక్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



రణస్థలం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీట సరఫరా శాఖ మంత్రి, పర్యావరణ అటవీ సైన్స్ మరియు టెక్నాలజీ శాఖా మంత్రి జనసేన పార్టీ అధినేత కె.పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కొండములగాం సిహెచ్ సి హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణి చేశారు. జెఆర్ పురం పంచాయితీ కూటమి నాయకులు బలరాం, గుగ్గిలాపు స్వప్న, దన్నాన రాజేంద్ర, రాజు, కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలగుండెల్లో దివంగత నేత వై ఎస్ పదిలం..!



హిరమండలం, సెప్టెంబర్2, ప్రభాత వార్త :
ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రజల గుండెల్లో చిరకాలం చెరిగి పోని మరపురాని మహానేత దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజ్ శేఖర్ రెడ్డి అని పాతపట్నం నియోజకవర్గమాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం మాజీ సీఎం డాక్టర్ వై.ఎస్.రాజ శేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని హిరమండలంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులుతో కలసి మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే ఘన నివాళులు అర్పించి మాట్లాడు చూ ప్రజల గుండెల్లో దివంగతనేత డా. వైఎస్ రాజ శేఖర్ రెడ్డి పదిలంగా ఉన్నారని జన సంక్షేమ ము కోసం అనుక్షణం పరి తపించిన నాయకుడు వైఎస్ఆర్ అని సర్కార్ పాలన లోనే కాదు సాయంలోను స్నేహంలోను గొప్ప మహాను బావుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, వైస్ ఎంపీపీ ప్రతినిధి వి.చిన్నారావు, సర్పంచ్ డి.సుందరమ్మ, శిమ్మ పాపయ్య, గడియాసుదీర్, మీసాల శంఖరరావు, వి.జ్యోతి, ఎన్.ఆనంద్ రావు, రాడలక్ష్మి నారాయణ, గుర్రాల రాము, అల్లాడ తిరుపతిరావు, జి.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

3-9pg10.qxd:3-9pg10.qxd 1/1/02 5:44 AM Page 1



# పారాలింపిక్స్‌లో భారత్‌కు మరో స్వర్ణం, రజతం

## ఖాతాలో 9 కి చేరిన పతకాలు

### బ్యాడ్మింటన్‌లో పసిడితో మెరిసిన నితీశ్

### డిస్కస్ త్రోలో తళుకులతో యోగేశ్



**న్యూఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు సత్తా చాటుతూ పతకాల వేటలో సాగుతున్నారు. దీంతో పతకాల పరంపర కొనసాగుతోంది. తాజాగా పారాలింపిక్స్‌లో భాగంగా సోమవారం జరిగిన క్రీడల్లో ఒక స్వర్ణం, మరో రజతం భారత్ ఖాతా లోకి చేరాయి. దీంతో భారత్ ఖాతాలో రెండో స్వర్ణం చేరినట్లయింది. పారిస్‌లో పతకమే లక్ష్యంగా పెట్టుకున్న నితీశ్ చరిత్ర సృష్టించాడు. పారా ఒలింపిక్స్‌లో పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ పసిడి పోరులో నితీశ్ అదరగొట్టాడు. ఎఫ్ఎల్-3 ఈవెంట్‌లో భారత్ ప్లేయర్ నితేశ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఫైనల్లో నితేశ్ గ్రేట్ బ్రిటన్‌కు చెందిన డేనియల్ బెథెల్‌ను మూడు సెట్లలో ఓడించాడు. తొలి సెట్‌ను 21-14తో అలవోకగా గెలుపొందిన నితీశ్ రెండో సెట్ కోల్పోయాడు. అయితే నిర్ణయాత్మక మూడో సెట్‌లో పంజా విసిరిన భారత్ షట్లర్ నితీశ్ తన ప్రత్యర్థికి చెమటలు పట్టించాడు. డానియర్ కూడా ఏ మాత్రం తగ్గ లేదు. అయినా చివరకు అతడికి ఓటమి తప్పలేదు. ఆల్ ఓవర్‌గా బెథెల్‌పై 21-14, 18-21, 23-21 తేడాతో నితేశ్ విజయం సాధించాడు. కాగా పారాలింపిక్స్‌లో భారత్‌కు చెందిన డిస్కస్ త్రోయర్ యోగేశ్ కథునియా రజతంతో మెరిశాడు. సోమవారం నాటి ఫైనల్స్‌లో 22 ఏండ్ల ఈ అథ్లెట్ డిస్కస్‌ను తొలి ప్రయత్నంలోనే 42.22 మీటర్ల దూరం విసిరాడు.

ఎఫ్ 56 కేటగిరీలో యోగేశ్ కథూనియా ఈ రజత పతకం సాధించాడు. బ్రెజిల్‌కు చెందిన క్లాడి బటిస్ట్ డోస్ శాంటోస్ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. పారాలింపిక్స్‌లో బటిస్ట్‌కు ఇది వరుసగా మూడో స్వర్ణం కావడం విశేషం. నేటి ఈవెంట్‌లో బటిస్ట్ తన ఐదో ప్రయత్నంలో డిస్కస్‌ను 46.86 మీటర్ల దూరం విసిరాడు. ఇది పారాలింపిక్స్ రికార్డు. ఈ కేటగిరీలో గ్రీస్‌కు చెందిన కాన్‌స్టాంటినోస్ జోయునిస్ 41.32 మీటర్ల దూరం డిస్కస్‌ను విసిరి మూడో స్థానంతో కాంస్యం సొంతం చేసుకున్నాడు.

కాగా పారాలింపిక్స్‌లో తొలిసారిగా భారత్ షూటర్ అవని లేఖరా స్వర్ణ పతకంతో బోణీ చేసింది. తదుపరి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మోనా అగర్వాల్, మనీశ్ నర్వాల్‌లు కాంస్యతంతో మెరిశారు. అంతరం 100 మీటర్ల రేసులో ప్రీతి పాల్ కాంస్యంతో కంచు మోత మోగించింది. అంతే కాకుండా 200 మీటర్ల టీ35 పరుగుల పోటీలోనూ ప్రీతి మరో కాంస్యాన్ని కొల్లగొట్టింది. ఇదే సమయంలో పరుషుల హైజంప్ టీ 47లో యంగ్ అథ్లెట్ నిషాద్ కుమార్ రజత పతాకాన్ని సాధించాడు. అలాగే 10మీటర్ల ఎయిర్‌పిస్టల్ ఎస్‌హెచ్-1 విభాగంలో రుబీనా ఫ్రాన్సిస్ రజతంతో మెరిసింది. తాజాగా నితీశ్, యోగేశ్ సాధించిన స్వర్ణం, రజతంతో ప్రస్తుత పారాలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య 9 కి చేరింది. ఇందులో 2 స్వర్ణం, 3 రజతాలు, 4 కాంస్య పతకాలు ఉన్నాయి.



## ఇంగ్లండ్ చేతిలో శ్రీలంక చిత్తు

### 190 పరుగుల భారీ విజయం

**న్యూఢిల్లీ:** శ్రీలంక చిత్తు చిత్తుగా ఓటమిపాలైంది. లార్డ్స్ వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 190 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఇంగ్లండ్ కైవసం చేసుకుంది. 483 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 292 పరుగులకు ఆలౌట్ అయింది. లంక బ్యాటర్లలో కరుణ్‌రత్నే 55 పరుగులు, చందీమాల్ 58 పరుగులు, ధనుంజయ డి సిల్వా 50 పరుగులు చేసి హాఫ్ సెంచరీలతో పోరాడినప్పటికీ తమ జట్టును మాత్రం గెలిలించలేకపోయారు. ఇంగ్లండ్ బౌలర్లలో గౌస్ అట్కిన్సన్ 5 వికెట్లతో చెలరేగగా, క్రిస్ వోక్స్, స్టోన్ తలా రెండు వికెట్లు సాధించారు. అంతకు ముందు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 251 పరుగులకే ఆలౌట్ అయింది. కానీ తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టుకు 231 పరుగుల భారీ లీడ్ లభించింది. ఈ ఆధిక్యాన్ని కలుపుకొని 483 పరుగుల భారీ టార్గెట్‌ను లంకేయులు ముందు ఇంగ్లీష్ జట్టు ఉంచింది. ఈ కొండంత లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రీలంక విఫలమైంది. కాగా తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 427 పరుగులు చేయగా, శ్రీలంక 196 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లలోనూ ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీలతో మెరిశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగులు చేసిన జో రెండో ఇన్నింగ్స్‌లో 103 రన్స్‌తో సత్తా చాటాడు. అదేవిధంగా ఇంగ్లండ్ పేస్ బౌలర్ అటట్కిన్సన్ కూడా అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు. ఎనిమిదో స్థానంలో వచ్చి సెంచరీతో చెలరేగిన అట్కిన్సన్ బౌలింగ్‌లోనూ అదరగొట్టాడు. ఓవరాల్‌గా 7వికెట్లుపడగొట్టి ఇంగ్లండ్‌విజయంలో కీలకపాత్ర పోషించాడు.

## మహారాజా ట్రోఫీ ఛాంపియన్‌గా మైసూర్



**న్యూఢిల్లీ:** మహారాజా ట్రోఫీ - 2024లో మైసూర్ వారియర్స్ ఛాంపియన్‌గా అవతరించింది. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ టోర్నీలో భాగంగా బెంగుళూరు బ్లాస్టర్స్ జట్టుతో జరిగిన ఫైనల్ పోరులో 45 పరుగులతేడాతో మైసూర్ వారియర్స్ గెలు పొంది ట్రోఫీని ముద్దాడింది. బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఈ టైటిల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బెంగుళూరు బ్లాస్టర్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో ఓపెనర్ కార్తీక్ 71 పరుగులు, కెప్టెన్ కరుణ్ నాయర్ 66 పరుగులు చేసి అర్థ శతకాలతో మెరవగా, మిడిలార్డర్ బ్యాటర్ మనోజ్ భండాగే 13 బంతుల్లోనే 44 పరుగులతో దుమ్ము లేపాడు. అతడి ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 2 ఫోర్లు ఉండగా, స్ట్రైక్ రేటు 338.46 కావడం గమనార్హం. కాగా ఈ టీ20 టోర్నీ ఆద్యాంతం బ్యాటింగ్‌తో అదరగొట్టిన మైసూర్ జట్టు కెప్టెన్ కరుణ్ నాయర్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. 12 మ్యాచ్‌లలో కలిపి 560 పరుగులు సాధించి సూపర్ ఫామ్ కొనసాగించాడు.

## రోహిత్ వద్దు..ధోనీ ముద్దు

### షాక్ ఇచ్చిన హెడ్ కోచ్ గంభీర్

**న్యూఢిల్లీ:** భారత్ క్రికెట్ టీమ్ కెప్టెన్ రోహిత్ శర్మకు టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎవరూ ఊహించని షాక్ ఇచ్చాడు. ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత్ జట్టు బరిలోకి దిగనుంది. అందుకు ఆటగాళ్లు సిద్దమవుతున్నారు. ఇదిలా ఉంటే గౌతమ్ గంభీర్ తన ఆల్ టైమ్ ఇండియా బెస్ట్ వన్డే ప్లేయింగ్ 11ను సెలక్ట్ చేశాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను తమ జట్టులో చేర్చుకోకుండా దూరం పెట్టాడు. గంభీర్ తన టీమ్‌లో వీరేంద్ర సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా చేర్చుకున్నాడు. ద్రవిడ్‌ను మూడో స్థానంలో, నాలుగో స్థానంలో సచిన్‌ను, విరాట్ కోహ్లీకి 5వ ర్యాంక్ ఇచ్చాడు.

## మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో భారత్ ప్లేయర్లు

### టీమిండియా కెప్టెన్‌కు అవమానం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా వేదికగా జరగబోయే ప్రతి ష్టాత్మక మహిళల బిగ్ బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్)- 2024లో 6గురు భారత్ మహిళా క్రికెటర్లు ఆడనున్నారు. అయితే భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు మాత్రం అవమానం జరిగింది. బిగ్ బాష్ లీగ్‌లో ఘనమైన ట్రాక్ రికార్డు కలిగిన హర్మన్‌పై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపకపోవడం గమనార్హం. మహిళల బిగ్ బాష్ లీగ్ నిమిత్తం నిన్న ఆటగాళ్ల వేలం జరిగింది. ఈ మహిళల బిగ్ బాష్ లీగ్ డ్రాఫ్ట్‌లో మొత్తం 19 మంది భారత్ మహిళా ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో కేవలం టీమిండియాలోని 6గురు మాత్రమే వివిధ ఫ్రాంచైజీల చేత ఎంపిక చేసుకోబడ్డారు. ఆరుగురు మహిళా క్రికెటర్లను కొనుగోలు చేసిన వివిధ ఫ్రాంచైజీలు టీమ్ కెప్టెన్ హర్మన్‌ను తీసుకునేందుకు ఇష్టపడక పోవడం అభిమానుల్లో చర్చనీయాంశమైంది. టీమిండియాలోని వైస్ కెప్టెన్ స్మృతి మంధానను అడిలైట్ స్ట్రైకర్స్ ఫ్రాంచైజీ ముందస్తుగా (ప్రీ సైన్డ్) సొంతం చేసుకోగా, దయాలన్ హేమలత పెర్త్ ఫ్రాంచైజీ, యస్తికా భాటియా, దీప్తి శర్మలను మెల్ బోర్న్ స్టార్స్ ఫ్రాంచైజీ, ఆల్ రౌండర్ శిఖా పాండే, స్టార్ బ్యాటర్ జెమీయా రోడ్రిగ్స్‌లు బ్రిస్బేన్ హీట్ ఫ్రాంచైజీ ఈ డ్రాఫ్ట్ వేలంలో కొనుగోలు చేశాయి. కానీ హర్మన్‌ను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఏవీ ముందుకు రాలేదు. హర్మన్ బిగ్ బాష్ లీగ్‌లో 62 మ్యాచ్‌లు ఆడి 117.16 స్ట్రయిక్ రేట్‌తో 1,440 పరుగులు చేసిన ట్రాక్ రికార్డు ఉంది. 35 ఏళ్ల హర్మన్ మెల్‌బోర్న్ రెనెగేడ్స్, సిడ్నీ థండర్ తరపున 5 సీజన్ల పాటు బిగ్ బాష్ లీగ్‌లో పాల్గొంది.

## ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జిఎస్‌టి కుదించాలి: గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జిఎస్‌టి తగ్గించాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. ఈ తరహా వాహనాలపై జిఎస్‌టిని 12శాతానికి పరిమితం చేయాలన్నారు. జిఎస్‌టి తగ్గించడంలో రాష్ట్రాల ఆర్థిక మంత్రుల పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. బయో ఎనర్జీ అండ్ టెక్ ఎక్స్‌పోలో ఆయన మాట్లాడారు. శిలాజ ఇంధనాల వినియోగం తగ్గించి బయో ఫ్యూయల్ వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకటి కంటే ఎక్కువ ఇంధన రకాలతో నడిస్తే వాటిని ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు అంటారు. సాధారణంగా పెట్రోల్ ప్లస్ ఇథనాల్, మిథనాల్ వంటి ఇంధనాలతో వీటిని నడపొచ్చు. అయితే ఈ తరహా వాహనాలపై జిఎస్‌టి తగ్గించాలంటే రాష్ట్రాల ఆర్థికమంత్రుల సాయం ముఖ్యమన్నారు. ఇదే విషయమై గతంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కోరినట్లు చెప్పారు. ఇటీవల మహారాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ తోనూ ఇదే విషయమై మాట్లాడానని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో నిర్వహించే జిఎస్‌టి కౌన్సిల్ సమా వేశంలో ఈ అంశం గురించి లేవనెత్తాలని సూచించినట్లు చెప్పారు. యేటా మన దేశం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోందని గడ్కరీ అన్నారు. ఈ ఇంధన వాడకం అనేది పర్యావరణంపైనే కాకుండా ప్రభుత్వ ఖజానాపైనా భారం పడుతోందన్నారు. అందుకే శిలాజఇంధనాల వాడకాన్ని తగ్గించి బయో ఫ్యూయల్ ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల అటు వ్యవసాయ రంగానికీ మేలు చేకూర్చినట్లవుతుందన్నారు.




## 35% పెరిగిన టయోటా కిర్లోస్కర్ అమ్మకాలు

**ముంబై, సెప్టెంబర్ 2:** పండుగల సీజన్ సమీపిస్తున్న వేళ ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ టయోటా కిర్లోస్కర్ అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా కంపెనీ విడుదల చేసిన డేటా ప్రకారం, ఆగస్టు నెలలో మొత్తం విక్రయాలు 35శాతం వృద్ధిని నమోదు చేసి 30,879 యూనిట్లకు చేరుకున్నాయి. గత యేడాది ఇదే నెలలో దేశీయ, ఎగుమతుల్లో మొత్తం అమ్మకాలు 22,910 యూనిట్లు కాగా, ఈ సారి మరింత పెరగడం విశేషం. టయోటా కిర్లోస్కర్ ఉన్నతాధికారి శబరి మనోహర్, ఒక ప్రకటనలో మాట్లాడుతూ, పండుగల సీజన్‌ను సమీపిస్తున్నందున, మా ఉత్పత్తులకు డిమాండ్ ఉల్లాసంగా ఉంది. అన్ని డీలర్‌షిప్‌లలో వినియోగదారుల నుంచి మంచి డిమాండ్ లభిస్తుందని అన్నారు. ఎస్‌యువిలు, ఎంపివిలు కంపెనీ విక్రయాలు పెరగడానికి గణనీయంగా దోహదపడుతున్నాయి. ఈ సెగ్మెంట్ వాహనాలకు మార్కెట్లో పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది ప్రతిబింబిస్తుంది. ఈ ధోరణి పట్టణకేంద్రాలకు మాత్రమే పరిమితం కాకుండా టైర్-2, టైర్-3 మార్కెట్‌లకు కూడా విస్తరించిందని ఆయన తెలిపారు. కంపెనీ వినియోగదారుల నుంచి వస్తున్న డిమాంబ్ మేరకు ఆగస్టులో ఇన్నోవా హైక్రాస్ జెడ్‌ఎక్స్ అండ్ జెడ్‌ఎక్స్‌మోడళ్ల బుకింగ్‌లను తిరిగి అందుబాటులోకి తెచ్చింది.






## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి బలహీన సంకేతాలు కొనసాగినా, ఫైనాన్షియల్, ఐటి స్టాక్స్ మద్దతుతో సూచీలు వరుసగా 13వ రోజూ సూచీలు పరుగులు పెట్టాయి. ఈ క్రమంలోనే మరోసారి సరికొత్త రికార్డు గరిష్టాల వద్ద ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 82,725.28 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,725.28 పాయింట్ల వద్ద జీవన కాల గరిష్టాల వద్దకు చేరిన సూచీ, చివరికి 194.07 పాయింట్ల లాభంతో 82,559.84 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 42.80 పాయింట్ల లాభంతో 25,278.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.92గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీఎయిర్ టెల్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ 76 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ 2532 డాలర్ల వద్ద కొనసాగింది.

## సెబి చీఫ్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** సెబి చీఫ్ మాధబి పురీ బుచ్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. సెబి చైర్‌పర్సన్‌గా ఉంటూ, ఆమె ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం తీసుకుంటున్నారంటూ ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ నేత పవన్ ఖేడా సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఇది పరస్పర విరుద్ధ ప్రయోజ నాల కిందకే వస్తుందంటూ వ్యాఖ్యానించారు. ఇది ప్రజా సేవల్లో నైతికత, జవాబు దారీతనాన్ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఒక కంపెనీలో పనిచేస్తూ ఒకచోట మాత్రమే వేతనం తీసుకోవాల్సి ఉంటుందని పవన్ అన్నారు. అలాంటిది సెబి చీఫ్ విషయంలో అలా జరగడం లేదన్నారు. సెబి పూర్తికాల సభ్యురాలిగా ఉన్న మాధబి ఐసిఐసిఐ బ్యాంకు, ప్రుడెన్షియల్ నుంచి వేతనం అందుకుంటున్నారని ఆరోపించారు. 2017-2024 మధ్య ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లు కూడా అందుకున్నారని పేర్కొన్నారు. ఒక అత్యున్నత నియంత్రణ సంస్థను నడిపిస్తున్న వ్యక్తులు ఇలా వేతనం అందుకోవడం సెబి నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.




2017 నుంచి సెబి సభ్యురాలిగా ఉన్న బుచ్, 2022లో చైర్‌పర్సన్ అయ్యారని పవన్ వెల్లడించారు. గత యేడేళ్ల కాలంలో ఆమె సుమారు రూ.16 కోట్లకుపైగా వేతనం అందుకున్నారని ఆరోపించారు. సెబి చీఫ్‌గా ఉంటూ ఐసిఐసిఐ నుంచి వేతనం ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై బయట వ్యక్తుల ప్రభావం పడకుండా పాదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు. వేతనం అందుతుండడం వల్లే ఐసిఐసిఐ బ్యాంకుపై పలు విచారణలు నిలిచిపోయాయని ఆరోపించారు. సెబి చీఫ్ నియామకంలో కీలకమైన కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీలో కీలక వ్యక్తులైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ సాను పవన్ ఖేడా తప్పుబట్టారు.

## ఎంఅండ్ఎం టోకు విక్రయాలు భేష్

**ముంబై, సెప్టెంబర్ 2:** మహీంద్రా అండ్ మహీంద్రా ఈ ఆగస్టులో మొత్తం తన టోకు అమ్మకాలు 9శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసి 76,755 యూనిట్లకు చేరుకున్నాయి. దేశీయ ప్రయాణికుల వాహన అమ్మకాలు 16శాతం పెరిగి 43,277 యూనిట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే సమయంలో ఈ అమ్మకాలు 37,270 మాత్రమే. కంపెనీ మొత్తం ఎగుమతులు గత నెలలో 26శాతం పెరిగి 3,060కు చేరాయి. గతేడాది ఆగస్టులో ఎగుమతులు 2,423. క్రితం యేడాది ఆగస్టులో ట్రాక్టర్‌విక్రయాలు, 21,676గా ఉంటే, ఈ యేడాది ఆగస్టు ఒకశాతం పెరిగి 21,917కు చేరాయని ఎంఅండ్ఎం తెలిపింది. ఈయేడాది రుతుపవనాలు ఆశాజనకంగాఉండడంతో ట్రాక్టర్ అమ్మకాల్లో వృద్ధి అవకాశాలు మరింత పెరుగుతాయని మహీంద్రాఅండ్‌మహీంద్రా ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్, హేమంత్ సిక్కా తెలిపారు.




## వాణిజ్యం

### గాలా ప్రెసిషన్ ఐపిఒ షురూ..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ ఐపిఒకు అనూహ్య స్పందన లభించింది. సోమవారం ప్రారంభమైన నిమిషాల్లోనే షేర్లన్నీ పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యాయి. 22.24 లక్షల షేర్లు పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉండగా, 47.77 లక్షల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. రిటైల్ సెగ్మెంట్‌లో 3.15 రెట్లు, సంస్థాగేతర ఇన్వెస్టర్ల విభాగంలో 2.54 రెట్ల షేర్లకు దరఖాస్తులు లభించాయి. సెప్టెంబర్ 4 వరకు సబ్‌స్క్రిప్షన్ కొనసాగుతోంది. గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ తమ ఐపిఒ ధరకు రూ.503-529గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,812తో కనీసం 28 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. గరిష్ట ధర వద్ద మొత్తం రూ.168




కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ఐపిఒలో రూ.135.34 కోట్లు విలువ చేసే 25.58 లక్షల కొత్త షేర్లతో పాటు రూ.32.58 కోట్లు విలువ చేసే షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను తమిళ నాడులో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుపు, కొత్త పరికరాల కొనుగోలు, రుణ చెల్లింపులు వంటి వాటికి వినియోగిస్తామని కంపెనీ తెలిపింది. మరికొన్ని నిధులను కార్పొరేట్ అవసరాలకు కూడా వాడతామని చెప్పింది. గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ డిస్క్ అండ్ స్ట్రిప్ స్ప్రింగ్స్, కాయిల్ అండ్ స్పైరల్ స్ప్రింగ్స్, స్పెషల్ ఫాస్టెనింగ్ సొల్యూషన్ వంటి టెక్నికల్ స్ప్రింగులకు సంబంధించిన ప్రెసిషన్ పరికరాలను తయారు చేస్తుంటుంది. కంపెనీ తమ ఉత్పత్తులను ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు, టైర్-1, ఛానెల్ పార్ట్‌నర్లకు అందచేస్తుంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.